


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 277 పేజీలు : 8+16 వెల : 6.50




భారత్ ఘనవిజయం

243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన ఇండియా

ఆటలో






## 15 తర్వాత రాహుల్, ప్రియాంక ప్రచారం

### సోనియా కూడా వచ్చే అవకాశం

**హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నవంబర్ 10 నుంచి హెలికాప్టర్‌లో ప్రయాణిస్తూ సుడిగాలి ఎన్నికల ప్రచారం చేయబోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి వారి ఎన్నికల ప్రచారకులకు ఇప్పటికే హెలికాప్టర్ సౌకర్య ≫2

## జనసేనతో పొత్తు ఖరారు

### ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్



**హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ హామీలకు మోసపోవద్దని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కర్ణాటకలో సంక్షేమ పథకాలు అమలులో ఆంక్షలు పెడుతున్నారు. కర్ణాటకలో బిజెపి ప్రభుత్వ వస్తేనే మేలు అని ప్రజలు అభిప్రాయానికి వస్తున్నారన్నారు. ఉచిత హామీలతో మోసపోయామని కర్ణాటక ప్రజలు ≫2

## కాంగ్రెస్‌కు టిపిఎస్ మద్దతు

**హైదరాబాద్,నవంబరు 05, ప్రభాతవార్త:** ఈ నెలలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించేందుకు మరో పార్టీ సిద్ధమైంది. ఇప్పటికే ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలోని తెలంగాణ జనసమితి (టీజేఎస్), వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా 1969 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మొదటిసారిగా ఉద్యమించిన తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) కూడా మద్దతు ప్రకటించేందుకు సిద్ధమైంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్‌రావు ఠాక్రేతో టీపీఎస్ అధ్యక్షురాలు నీరాకిషోర్‌తో జరిపిన చర్చలు సఫలమైనట్లు సమాచారం. భేషరతుగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేందుకు నీరాకిషోర్ అంగికరించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెప్పాయి.

## రాజీనామా బాటలో యువమోర్చా నేతలు?

**హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:** బిజెపికి మరో బిగ్ షాక్ తగలనుంది. జనసేనతో పొత్తు కారణంగా తాను తీవ్రంగా నష్టపోతున్నామని భావిస్తూ యువమోర్చ నేతలు రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. యువమోర్చా రాష్ట్ర కమిటీలు, జిల్లా కమిటీలు సభ్యులు ఏ క్షణంలోనైనా రాజీనామా నిర్ణయాన్ని తీసుకుంటామని నేతలు ఇప్పటికే రాష్ట్రనాయకత్వానికి హెచ్చరించినట్లు సమాచారం. జనసేనతో పొత్తు కారణంగా యువనాయకత్వాన్ని పట్టించుకోవడం లేదని, కనీసం తమకు 10 సీట్లు కేటాయించాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న తమను పట్టించుకోవడం లేదన్నారు. యువమోర్చాకు బిజెపి నాయకత్వం ఒక్క టికెట్ కూడా కేటాయించాలేదన్నారు. దీంతో యువమోర్చానేతలు తీవ్ర అసంతృప్తితో రాష్ట్ర నాయకత్వంపై మండిపడుతున్నారు. జనసేనతో పొత్తు కారణంగా తమకు ఏమాత్రం ఆసక్తి ≫2



సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

# సింగరేణి ఎప్పటికీ తెలంగాణ సొత్తు

## కాంగ్రెస్ వల్లే కేంద్రానికి వాటా

### ఆ పార్టీ వల్లే అప్పులపాలైంది..

### పార్టీల నడవడిక గమనించి ఓటు వేయాలి

### కొత్తగూడెం, ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్



ఖమ్మంలో ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనసందోహం

**ప్రభాతవార్త, ఖమ్మం / కొత్తగూడెం:** ఎక్కడివారక్కడ పాలించుకుంటేనే ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం దొరుకుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. రాబోయే కాలమంతా ప్రాంతీయ పార్టీల యుగమే రాబోతోందని జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం కేంద్రాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నో అవమానాలు, కేసులు, పోలీసు కాల్పులతో తెలంగాణను అడ్డుకోజూసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏనాడైనా తెలంగాణ జెండా ఎత్తాయా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయం, ప్రజలు పడుతున్న గోస, కష్టాలు, ఆంధ్రాపాలకుల దౌర్జన్యాలను చూసి ప్రజల కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఢిల్లీలో స్విచ్ వేస్తేనే ఇక్కడ బల్బ్ వెలిగే ఢిల్లీ గులాం పార్టీలకు కాలం చెల్లిందని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిణితి దశకు చేరకపోవడం బాధాకరమని అన్నారు. ఓటు వేసే ముందు అభ్యర్థుల గుణగణాలతో పాటు అభ్యర్థి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలను కూడా చూడాలని పిలుపునిచ్చారు. ఓటే వజ్రాయుధం అని ప్రజలు ఆలోచించి ప్రభుత్వాలను ఎన్నుకోవాలని కోరారు. ఎవరు అధికారంలోకి వస్తే తమకు మరింత మేలులు జరుగుతాయో మరోసారి ఆలోచించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని, అన్నింటిని ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. నిరుపేద కుటుంబాల్లో ఆనందం నింపేందుకు కల్యాణలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టామని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకుఈ పథకాన్ని చేపట్టలేదని, మనం ప్రారంభించిన తర్వాతనే ఇతర రాష్ట్రాలు మన పథకాలనుకాపీ కొట్టి వారి వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ వస్తే నీళ్లుండవు, కరెంట్ ఉండవు, ఉద్యోగాలు ఉండవు, ప్రజలు ఆకలితో చచ్చుదే అని చెప్పిన వారి మాటలను తిప్పికొట్టేలా బంగారు తెలంగాణ వైపు ఒడిఒడిగా అడుగులు వేస్తున్నామని అన్నారు. 130 సంవత్సరాల చరిత్ర ఉన్న సింగరేణి ఆస్తి కాంగ్రెస్ హయాంలో ≫2

## బిజెపి తుది జాబితా నేడు ఖరారు?

### జనసేనకు 8 సీట్లు, ఇంకా స్పష్టత లేని శేరిలింగంపల్లి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్5:** తెలంగాణలో బిజెపి,జనసేన మధ్య పొత్తు కుదిరిన నేపథ్యంలో జనసేనకు కేటాయించే సీట్లపై స్పష్టత వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన 8 స్థానాల్లో పోటీ చేయనుంది. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నివాసంలో బిజెపి రాష్ట్ర నేతలు తాజాగా జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెంచ, మధిర, వైరా,నాగర్‌కర్నూల్, కోడాద, కూకట్‌పల్లి స్థానాలు కేటాయించినట్లు సమాచారం. శేరిలింగంపల్లి స్థానంపై ఇంకా పీటముడి వీడలేదు. శేరిలింగంపల్లి కోసం జనసేన పట్టుబడుతోంది. బిజెపిలోనూ శేరిలింగంపల్లి స్థానంపై తీవ్ర పోటీ నెలకొంది. ప్రధాని మోడీ పర్యటన తర్వాత శేరిలింగంపల్లి సీట్లుపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, బిజెపి సోమవారంమొదట జనసేన 11 చోట్ల పోటీ చేయాలని ≫2

# కాంగ్రెస్‌ది అధికారదాహం



### ఆ పార్టీ వస్తే మళ్లీ కరెంటు కష్టాలే

### తొమ్మిదిన్నరేళ్లలో సాధించిన ప్రగతే బిఆర్ఎస్ గెలుపునకు సోపానం

### ఆమనగల్లు ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కెటిఆర్ ధీమా

**ఆమనగల్లు, నవంబర్ 5, ప్రభాతవార్త:** కళ్ళబొల్లి మాటలుచెప్పి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసేందుకు మరోసారి ప్రయత్నిస్తుందని రాష్ట్ర ఐటీశాఖమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 55ఏళ్ళ కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలుగు రాష్ట్రం సాధించిందేమీ లేదని, మరోసారి ఒక్క అవకాశం అంటూ మోసానికి కుటిల యత్నం చేస్తుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఢిల్లీ దొరల చేతులలోకి పాలన పోయి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆగమాగమవుతుందని పేర్కొన్నారు, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ మద్దతుగా ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. సభకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సుస్థిర, ప్రజారంజక పాలన అందిస్తున్నారని, భారతదేశంలో కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి ఏరాష్ట్రంలో లేరని మంత్రి కేటీఆర్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు సాగు, త్రాగు నీరు దొరక్క అనేక అవస్థలు పడేవారని, కనీసం 5గంటల కరంటు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వాలు నాడు ఉండేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల అసమర్ధతో ఆనాడు వ్యవసాయ రంగం పూర్తిగా నిరాధరణకు గురైందని, ఎప్పుడు కరంటు ఉంటుందో, ఎప్పుడు పోతుందో ఎవ్వరికీ అర్థం కాకుండా ఉండేదని విమర్శించారు. 5దశాబ్దాలు పాలించినా కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలు సాధించని ప్రగతిని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో సాధించిందన్నారు. ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రక్క రాష్ట్రాల నుండి నేతలను, డబ్బుల సంచులను తెచ్చుకుంటున్నారని ఘాటుగా ఆరోపించారు. కళ్ళబొల్లి మాటలు చెప్పే పార్టీలను ప్రజలు విశ్వసించకూడదని మంత్రి కేటీఆర్ ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దొరల పాలనగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సవాలును స్వీకరిస్తున్నామని, ఇక్కడ ఉన్నది దొరల పాలన కాదని, ప్రజల పాలన అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఢిల్లీ దొరలకు, 4కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగే ఎన్నిక అని కేటీఆర్ అన్నారు. రాహుల్‌గాంధీ ముతాత జవహర్‌లాల్ నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చేందుకు అడ్డుపడి ఎంతోమంది తెలంగాణ బిడ్డల చావులకు కారణమైందన్నారు. అధికార దాహం కోసం కాంగ్రెస్‌పార్టీ కొత్త కొత్త రూపాలలో వచ్చి మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని, ప్రజలే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పుష్కలంగా సాగు, త్రాగునీరందించి ప్రజల నీటి కష్టాలను తీర్చిండన్నారు. రైతుపెట్టుబడి, రైతుభీమా వంటిపథకాలతో నేడు రైతులు ఎంతో మనోధైర్యంతో ≫2

14 మంది అభ్యర్థులను ప్రకటించిన సిపిఎం 7లో

రూ. 490 కోట్లు దాటిన జప్తు సొమ్ము 2లో

## మేడిగడ్డ ప్రాజక్టు డిజైన్ సరైనదే..

### 'ఉత్తరాఖండ్ తపోవన్' తరహాలో నిర్మాణం

### మూడు బ్యారేజీలకు రక్షణ చర్యలు చేపడుతున్నాం

### ఎన్‌డిఎస్ఎ నివేదిక లోపభూయిష్ఠం

### పునాదులు పరిశీలించకుండా నిర్ధారణ తగదు

### ఎన్‌డిఎస్ఎకు నీటిపారుదల ప్రధానకార్యదర్శి రజత్‌కుమార్ లేఖ



**హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:** మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి నిర్మాణంలో ఉత్తరఖండ్ తపోవన్ ప్రాజెక్టుకు నిర్మాణంలో ఉపయోగించిన సెకంట్ పైలింగ్ విధానం ఆచరించామని ఇది సిడబ్ల్యుసి అభివృద్ధి చేసిన విధానమని బ్యారేజి నిర్మాణంలో ప్రణాళిక, డిజైన్, నిర్వహణ వంటి లోపాలు ఏవీ కూడా లేవని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక తొందరపాటుతో రూపొందించబడిందని నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ స్పష్టీకరణ చేశారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజికి రుతుపవనాలకు ముందు, తరువాత కూడా చేపట్టాల్సిన రక్షణ చర్యలు చేపడుతూనే వున్నామని ఆయన వివరిస్తూ ఎన్‌డిఎస్ఏకు లేఖను పంపారు.. నేషనల్ డ్యామ్ సేఫ్టీ పరిధిలో దేశంలోని ఐదువేలకు పైగా ప్రాజెక్టులు వున్నాయని ఐతే ఈ మూడు ప్రాజెక్టులను 2023జూన్ 12న మాత్రమే ఎన్‌డిఎస్ఏ పరిధిలోకి చేర్చడం వల్ల ఎన్‌డిఎస్ఏ సిడబ్ల్యుసి గైడ్‌లైన్స్ ప్రకారం అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేస్తూనే ఉందని అంతేకాదు తెలంగాణ రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అథారిటి అదనంగా పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకొందని దీనిని 2023 ఏప్రిల్ 1న ఎన్‌డిఎస్ఏ కూడా అప్రిసియేట్ చేసిందని ఆయన తెలిపారు.సాంకేతిక పరంగా కూడా అప్రాన్ మెథడ్‌ను చేయడం బ్యారేజి నిర్మాణంలో ఏలాంటి అలసత్వం చేపట్టలేదని ఆయన వివరించారు. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుపై ఎన్డీఎస్ఏ రూపొందించిన నివేదిక వాస్తవాలకు భిన్నంగా వుందని తెలిపారు. ఏడవ బ్లాక్‌లో వచ్చిన కుంగుబాటును పరిశీలించేందుకు నిర్మాణ ఏజెన్సీ కాపర్ డ్యామ్ కడుతుందని నీటి మళ్ళింపు తర్వాత అక్కడ ఏం జరిగిందనే విషయం బహిర్గతం అవుతుందని అన్నారు. ఎన్‌డిఎస్ఏ తనిఖీ వచ్చినపుడు అన్ని రికార్డులు చూపాము కానీ 27అక్టోబర్‌న సాయంత్రం మీరు లేఖ రాయడంతో సెలవు రోజులు కావడం వల్ల మీకు సకాలంలో మూడు దస్తావేజులు మినహా అన్ని అందిచామని కేవలం మూడు డాక్యుమెంట్లు నవంబర్ 1న అందిచామని తెలిపారు.డిజైన్ లోపం వల్ల, ఆపరేషన్ మేయింటెనెన్స్ లోపాలతో మేడిగడ్డ కుంగలేదని సినియర్ ఇంజరీర్లతోసమీక్షించి ≫2

# పార్టీల్లో తిరుగు 'పాట్లు'

### బిఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపిలో తలనొప్పిగా మారిన అసంతృప్తులు

### నాయకుల అలకలు.. కొనసాగుతున్న బుజ్జగింపులు

### గెలిస్తే ప్రభుత్వంలోనూ పదవులు ఇస్తామంటూ 'ఎర'



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్5:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన రాజకీయ పార్టీలు అసమ్మతి సెగను ఎదుర్కొంటున్నాయి. ఎన్నికల్లోనూ అధికార బిఆర్ఎస్ సహా విపక్ష పార్టీలైన కాంగ్రెస్,బిజెపికి తిరుగుబాటుదారుల బెడద పొంచి ఉంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు దక్కిన పార్టీల అభ్యర్థులు ఉత్సాహంగా నామినేషన్లు వేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. మరోవైపు టిక్కెట్ ఆశలు గల్లంతైన ఆశావాహుల్లో అసమ్మతి వ్యక్తమవుతోంది. ఎన్నికల్లో వారి పాత్ర కీలకం కానున్న తరుణంలో ఆయా నేతలను వదులుకోరాదని, విజయానికి వారి సాయం తీసుకోవాలని పార్టీల అధిష్టానాలు భావిస్తున్నాయి. వారికి నచ్చజెప్పి టికెట్ ఇచ్చిన అభ్యర్థులతో కలిసి పనిచేయించేలా ఒప్పిస్తున్నాయి. గతంలో లాగా... సస్పెన్షన్లు,తొలగింపుల వంటి కఠిన చర్యలు తీసుకోకుండా హితబోధతో... రేపు గెలిస్తే నామినేటెడ్ పదవులతో పాటు ప్రభుత్వంలోనూ ప్రాధాన్యం కల్పిస్తామంటూ శాంతింపజేసేందుకు యత్నిస్తున్నాయి. అనివార్య పరిస్థితుల కారణంగానే మీకు టికెట్ ఇవ్వలేకపోయామని, బాధపడొద్దు... పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయండి. మనమే అధికారంలోకి వస్తాం అంటూ అసంతృప్తులను బుజ్జగిస్తున్నారు. బిఆర్ఎస్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు ఇస్తారనే ప్రచారం ముందు నుంచీ జరిగినా... కొందరినైనా మారుస్తారని ఆ పార్టీ నేతలు ఎంతగానో ఆశించారు. అలాంటి వారికి చుక్కెదురైంది. పలుచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తిరుగుబాటు చేశారు. వారంతా సీనియర్లు,ముఖ్యనేతలు కావడం వల్ల అధిష్ఠానం వారిని దూరం చేసుకోవద్దనే తపనతో బుజ్జగింపులు మొదలు పెట్టింది. షెడ్యూల్ రావడానికి ముందే కొందరికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల పదవులిచ్చింది. ఆ తర్వాత మరికొందరికి హామీలు ఇస్తోంది. బిఆర్ఎస్‌లో అసమ్మతితో పార్టీ నేతలను కాపాడుకోవడం గులాబీ అధిష్ఠానానికి పెద్ద సవాలుగా మారింది. ఎవరు ఎప్పుడు పార్టీని వీడుతారోననే అయోమయం నేతలను వెంటాడుతోంది. ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో లోకల్ లీడర్లు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. మొన్నటి వరకు మంత్రులు,అధికార పార్టీ ఎమ్మెల్యేలకు సన్నిహితంగా ఉన్నవారు సైతం హస్తం పార్టీ కండువా కప్పుకుంటున్నారు. దీనిని కట్టడి చేసేందుకు బిఆర్ఎస్ అధిష్ఠానం వ్యూహాలు రచిస్తోంది. ఆయా నేతలను బుజ్జగించే పనిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్,మంత్రి హరీశ్‌రావు రంగంలోకి దిగి భుజానికెత్తుకున్నారు. ఇప్పటికే జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డికి ఆర్టీసి చైర్మన్ పదవి ఇచ్చి అక్కడి నుంచి పోటీ చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డితో సయోధ్య కుదిర్చారు. ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడిగా నియమించి అక్కడ ≫2

## మంత్రి సబిత గన్‌మన్ ఆత్మహత్య

### ఆర్థిక సమస్యలే కారణం!



**హైదరాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:** మంత్రి సబితా ఇంద్రారెడ్డి గన్‌మన్ ఎఆర్ ఎస్సై (ఎస్కార్ట్ ఇంచార్జ్) ఫజల్ అలీ బలవన్మరణానికి పాల్పడ్డారు. తుపాకీతో కాల్చుకుని ప్రాణాలు తీసు కున్నాడు. తుపాకీతో పాయింట్‌బ్లాంక్‌లో కాల్చుకుని ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీనగర్‌కాలనీలోని మణికంఠ హోటల్‌లో ఫజల్ సూసైడ్ చేసుకున్నారు. కుమార్తెతో మాట్లాడిన తర్వాత ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయం తెలియగానే సంఘటన స్థలానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేరుకున్నారు.ఈ సంఘటనతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర బావోద్వేగానికి గురయ్యారు. ఈ సంఘటనకు ≫2



ఛత్తీస్‌గఢ్‌లోని డొంగ్రాఘర్‌లో ఆచార్య విద్యాసాగర్ జి మహరాజ్ ఆశీర్వాదం తీసుకుంటున్న ప్రధాని మోడీ

# బిజెపి తుది జాబితా నేడు ఖరారు?

≫ నిర్ణయించినా తాజా వర్గల్లో 8 స్థానాలకు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో రెండు పార్టీల అభ్యర్థుల విజయానికి సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. 119 అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే 88 చోట్ల అభ్యర్థులను బీజెపి ప్రకటించింది. మిగిలిన 31 స్థానాలకుగాను 8 చోట్ల జనసేన బరిలోకి దిగనుంది. మిగిలిన 23 స్థానాల జాబితాను సోమవారంనాడు ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఆదివారంనాడు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్,మాజీ కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్, బీజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ టిక్కెట్లపై కసరత్తు చేశారు. 23 మంది పేర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఒకసారి అధిష్టానం దృష్టికి తీసుకొచ్చి సోమవారంనాడు ప్రకటించే అవకాశం ఉంది. లేదా మంగళవారంనాడు ప్రకటించవచ్చునని తెలుస్తోంది. ప్రధాని మోదీ ఈనెల 7న ఎల్‌బి స్టేడియంలో పాల్గొనే బీసీ ఆత్మగౌరవ సభకు పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. ప్రధాని సభలో పాల్గొనాలని పవన్ కళ్యాణ్‌ను కోరగా... అందుకు ఆయన అంగీకరించారు.

**మేనిఫెస్టో రూపకల్పనకు తుది కసరత్తు**

మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఉన్న వివేక్ ఉన్నపళంగా పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వెళ్లిపోవడంతో బీజెపికి ఇబ్బందిగా మారింది. కొత్తగా మేనిఫెస్టో కమిటీని నియామకం చేసి త్వరలో రూపొందించనున్నారు. బీజెపి మేనిఫెస్టోలో పొందుపరిచే అంశాలు దాదాపు వివేక్‌కు తెలుసు. ఇప్పుడీ అంశం కాంగ్రెస్‌కు ప్లస్‌గా మారింది. మొత్తంగా మేనిఫెస్టో రూపకల్పనకు తుది కసరత్తు చేయనున్నారు.

# మేడిగడ్డ ప్రాజక్టు డిజైన్ సరైనదే..

≫ లేఖ రాసినారు. మేడిగడ్డ నీటి ప్రవాహ వేగంకు అనుగుణంగా డిజైన్ చేయాలని సరళీకృతజాయింట్ సెకాంట్‌పైల్స్ తో ఎగువ దిగువ ప్రవాహపడ్డ వేశామని తెలిపారు. ఆకోసిని గైడ్‌వాల్‌తోపాటు పిసిసి గైడ్ వాల్ వేసి అత్యంత భద్రతతో ఈ నిర్మాణాలు చేపట్టామని ఆయన వివరించినారు. ఆప్రాన్ డిజైన్లలో ఎన్డిఎస్ఏ బృందం కొన్ని లోపాలను తెలిపిందని నిపుణుల కమిటీతో అధ్యయనం చేస్తామని వివరించారు. తనిఖీ చేయకుండా ఆరోపణలు చేయడం తగదని ఆయన తెలిపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కారణంగా వర్కిషాపింగ్ ఇనిక్‌మ్ తెలంగాణలో 3.17 లక్షల రూపాయలకు పెరిగిందని గతంలో 1.22 ఆదాయం ఉండేదని తెలిపారు. పర్యావరణంగాను ఆర్థికాభివృద్ది పరంగా 300శాతం మెరుగైన ఫలితాలు అందినాయని ఆయన సమాధానం ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంకు కట్టుబడది వున్నామని ఐతే అధికారులు ఇచ్చిన డిజైన్ ప్రకారంనిర్మాణంచేశామని వివరించారు. ఐదేళ్ల పాటు బ్యారేజి వరదలను తట్టుకొని నిలబడింది ఎల్ అండ్ టి తెలిపింది. ఏడవ బ్లాక్‌లో 21 కుంగిన పిల్లరుకు పగళ్ళు వచ్చాయని పేర్కొంది.బ్యారేజి కుంగుబాటుపై కాపర్ డ్యామ్ కట్టి నీటిని అడ్డుకొని సంఘటన ప్రాంతంలో లోతుగా అధ్యయనం చేశాకనే దీనికి కారణాలు తెలుస్తాయని ఎల్ అండ్ టి వివరించారు.

# కెసిఆర్ వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

**కొత్తగూడెం, నవంబర్ 5 - ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం చేరుకున్న సీఎం కేసీఆర్ ప్రయాణించే ప్రగతిపథం వాహనాన్ని ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనం మొత్తాన్ని పరిశీలన చేశారు. ఎన్నికల పరిశీలన అధికారి రాకేష్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.

# పొత్తు ఖరారు

≫ భావిస్తున్నారు. కర్ణాటకలో నాణ్యమైన కరెంటు రెండు గంటల కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. నాడు కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం 12 గంటల విద్యుత్ ఇచ్చామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కరెంటు చార్జీలు పెంచారన్నారు. వెయ్యిరూపాయలు వచ్చే కరెంటు బిల్లు, ఇప్పుడు మూడు వేలు వస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ మాట మార్చిందన్నారు. కర్నాటకలో 65 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడంలేదన్నారు. తెలంగాణ ప్రజలు మోసపోవద్దన్నారు. నవంబరు 7న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. జనసేన, ఎన్‌డిఏ భాగస్వామ్య, జనసేనతో పొత్తు ఖరారు అయిందన్నారు. రెండు రాష్ట్రాల్లో జనసేనతో కలిసి పోతామన్నారు.

## రాహుల్, ప్రియాంక ప్రచారం

≫ కల్పించింది. ప్రచారంలో వెనుకబడకుండా వేగం పెంచడానికి కాంగ్రెస్ కూడా హెలికాప్టర్ వాడకంకు నిర్ణయించింది. ఈనెల 6న కొడంగల్, 9న కామారెడ్డిలో నామినేషన్ పత్రాలు దాఖలు చేసినతరువాత 10 నుంచి టిపిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెలికాప్టర్ లో ప్రచారం ప్రారంభిస్తారు. దీపావళి పండుగ తర్వాత ప్రచారం మొదలవుతుంది. ఈనెల 15 తరువాత ప్రముఖులు వచ్చి కాంగ్రెస్ తరుపున ప్రచారం చేయనున్నారు. సోనియాగాంధీ,మల్లికార్జునఖర్గే, రాహుల్,ప్రియాంక, కర్నాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ ప్రచారంకు రానున్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ కేంద్రంగా జరిగిన కాంగ్రెస్ సిడబ్ల్యుసి సమావేశాలతో వేగం పెంచింది. రామప్ప దేవాలయంలో రాహుల్ ప్రియాంక గాంధీ బస్సుయాత్ర రెండు దశలో పూర్తిచేశారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 356279
2nd Prize Rs.7000/- 92372
3rd Prize Rs.3500/-
08994 50865 63499 64575 65023
71927 83093 86367 88134 93551
4th Prize Rs.200/-
0392 2053 2404 4166 4938 5416 6631
6668 7675 8036
5th Prize Rs.100/-
0664 1746 1968 2296 4201 5128 5472
7091 8499 8859
6th Prize Rs.50/-
0134 1365 3134 4004 5531 7479 8923
0140 1450 3168 4124 5724 7512 9272
0148 1516 3210 4529 6317 7623 9306
0334 1639 3229 4587 6586 7653 9468
0372 1781 3245 4780 6809 7780 9776
0403 1865 3298 4820 6879 7831 9780
0404 1887 3344 4894 6941 8376 9835
0530 2130 3511 4900 6963 8387 9933
0643 2252 3598 4957 7012 8418 9941
0690 2545 3629 5008 7113 8487 9943
0795 2631 3801 5109 7142 8578
0855 2635 3850 5312 7253 8688
0909 2897 3854 5358 7303 8752
1052 2934 3939 5363 7450 8769
1078 3049 3987 5389 7460 8921

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 429781
2nd Prize Rs.7000/- 01289
3rd Prize Rs.3500/-
02088 04604 19410 40284 44518
46470 52386 61263 63598 80065
4th Prize Rs.200/-
3137 3374 3968 4126 4139 4502 4741
5711 6436 8863
5th Prize Rs.100/-
0071 1351 1598 1714 4570 6162 6511
8250 8933 9453
6th Prize Rs.50/-
0004 1506 3358 4621 5734 6797 9169
0048 1570 3392 4678 5912 7029 9314
0131 1595 3486 4695 5936 7211 9400
0164 1729 3652 4708 5988 7348 9435
0192 1904 3767 4759 6005 7442 9576
0207 1915 3813 4763 6040 7641 9577
0258 2341 3872 4773 6051 7693 9609
0287 2392 3876 4816 6084 7904 9664
0628 2654 4006 4918 6133 8047 9854
0641 2817 4061 4993 6273 8145 9908
0779 2819 4084 5156 6632 8396
0929 2844 4228 5164 6650 8397
0931 3029 4385 5262 6656 8578
1148 3163 4418 5294 6721 8740
1267 3270 4469 5620 6754 8741

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 721490
2nd Prize Rs.7000/- 79063
3rd Prize Rs.3500/-
04027 13396 22596 37663 73697
76108 76277 81454 92291 98223
4th Prize Rs.200/-
0554 1920 3968 4200 4721 5850 7044
7665 9280 9904
5th Prize Rs.100/-
2840 2916 3095 3892 4077 7217 7620
7834 7897 8935
6th Prize Rs.50/-
0059 0902 2958 4291 5791 7399 9075
0142 1002 3018 4435 5885 7416 9093
0207 1504 3042 4530 5944 7707 9298
0240 1552 3143 4810 6113 7946 9427
0284 1555 3286 4862 6159 8063 9488
0307 1572 3324 4882 6180 8135 9565
0422 1733 3459 4917 6424 8144 9759
0634 2351 3498 5166 6859 8509 9882
0637 2391 3657 5178 6931 8759 9928
0695 2511 3728 5189 6961 8814 9947
0708 2556 3974 5317 6979 8885
0788 2624 4110 5399 7026 8920
0866 2709 4179 5521 7076 8939
0868 2850 4232 5577 7221 9011
0871 2906 4275 5642 7243 9069

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 522365
2nd Prize Rs.7000/- 70051
3rd Prize Rs.3500/-
02057 06468 24955 36053 45800
49786 64494 70582 71643 78804
4th Prize Rs.200/-
0538 0553 0746 1698 2113 2707 5493
5783 8405 8889
5th Prize Rs.100/-
1082 1419 1731 2435 2910 4597 4713
6465 8326 8443
6th Prize Rs.50/-
0044 1266 2837 4596 6050 7311 8807
0109 1604 2897 4618 6107 7400 8885
0210 1617 3442 4733 6136 7546 8976
0221 2034 3485 4905 6174 7561 9003
0266 2065 3486 4968 6184 7662 9035
0267 2183 3650 4997 6391 7670 9041
0294 2228 3677 5025 6539 7771 9075
0314 2535 3685 5111 6794 8003 9169
0507 2556 3777 5240 6821 8021 9594
0804 2559 3951 5297 6830 8103 9649
0950 2666 4076 5430 6885 8207
0953 2724 4098 5448 6948 8264
1075 2731 4329 5632 6998 8387
1098 2732 4377 5672 7183 8507
1142 2777 4378 5709 7209 8690

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 153124
2nd Prize Rs.7000/- 71931
3rd Prize Rs.3500/-
06316 06970 21434 30485 42715
61642 76096 81339 96420 99120
4th Prize Rs.200/-
0585 0894 2352 2871 2885 3241 3684
5121 6673 8547
5th Prize Rs.100/-
2813 3782 3845 5462 5758 7064 7969
8170 8818 9809
6th Prize Rs.50/-
0161 1308 2737 4021 5569 7112 8894
0176 1445 2741 4028 5653 7177 9012
0185 1551 2940 4032 5696 7199 9047
0228 1559 3048 4141 5785 7339 9152
0232 1897 3376 4143 5795 7401 9294
0373 2086 3380 4291 5871 7488 9564
0590 2190 3546 4560 6118 7598 9704
0654 2271 3631 4608 6306 7607 9710
0792 2469 3633 4657 6475 7768 9790
0808 2474 3682 4833 6644 7819 9831
1063 2494 3706 4858 6691 7941
1170 2503 3737 4859 6760 8057
1236 2517 3846 4975 6871 8377
1267 2540 3947 5234 6915 8419
1288 2645 3992 5306 6918 8526

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 697676
2nd Prize Rs.7000/- 60482
3rd Prize Rs.3500/-
00126 01929 09349 21930 61164
67505 74069 83814 89178 94205
4th Prize Rs.200/-
0544 0852 2441 3674 4177 4870 6263
6776 8155 8585
5th Prize Rs.100/-
3255 3859 4361 4607 4832 5257 7962
8518 8791 8907
6th Prize Rs.50/-
0196 1919 3577 5239 6576 7706 9125
0254 1996 3748 5251 6585 7735 9194
0269 2301 3882 5320 6609 7782 9478
0284 2383 3899 5338 6677 7792 9515
0327 2470 3902 5429 6802 7935 9619
0435 2627 3936 5499 6918 8056 9643
0511 2772 4043 5544 7019 8280 9665
0572 2900 4078 5578 7077 8404 9866
0645 3009 4121 5732 7105 8453 9964
0720 3018 4197 6025 7148 8592 9992
0771 3033 4446 6072 7156 8765
1022 3170 4504 6105 7170 8846
1151 3193 4566 6202 7227 8998
1288 3429 4687 6226 7261 9007
1782 3462 4695 6414 7692 9076

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 232437
2nd Prize Rs.7000/- 28734
3rd Prize Rs.3500/-
05772 08728 27780 41316 48902
52506 52714 57587 62619 92215
4th Prize Rs.200/-
1035 1780 2147 3806 4712 5857 6028
8006 8826 9665
5th Prize Rs.100/-
2040 2450 3294 3759 4345 5044 5828
6982 8335 8529
6th Prize Rs.50/-
0023 1346 2909 4045 5257 6716 8561
0128 1360 2953 4074 5331 6995 8827
0382 1537 3045 4226 5434 7064 8840
0406 1541 3074 4318 5525 7074 8852
0474 1562 3099 4443 5528 7240 8948
0514 1651 3110 4519 5735 7337 9007
0552 1788 3123 4534 5741 7484 9160
0758 1854 3422 4659 5864 7703 9447
0820 1908 3486 4687 5950 7774 9544
0843 1959 3517 4786 5998 7881 9572
0915 1963 3630 4789 6159 8001
0978 2095 3748 4901 6236 8066
1051 2123 3921 4954 6535 8287
1210 2588 3940 4972 6539 8428
1323 2649 4021 5025 6566 8478

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 386556
2nd Prize Rs.7000/- 14956
3rd Prize Rs.3500/-
17597 23136 49893 51458 59628
69319 75682 84039 93235 98439
4th Prize Rs.200/-
0016 0114 0535 0789 1189 2127 4116
4501 5836 7415
5th Prize Rs.100/-
0799 2011 2946 3900 5434 6447 6826
6899 9308 9403
6th Prize Rs.50/-
0128 1596 3389 5435 6639 8171 9247
0412 1683 3472 5499 6667 8176 9260
0500 1866 3742 5527 6891 8190 9289
0543 1944 3901 5570 6896 8216 9318
0573 2020 4045 5599 6926 8231 9486
0672 2101 4337 5624 6967 8324 9511
0743 2412 4588 5656 6995 8629 9588
0825 2517 4592 5708 7158 8663 9606
0917 2577 4603 5781 7299 8783 9692
0972 2853 4830 6060 7456 8859 9925
1291 2996 4844 6113 7570 8924
1329 3144 5377 6259 7715 8942
1342 3199 5396 6344 7735 8958
1506 3328 5402 6509 8100 9131
1587 3344 5406 6524 8106 9181

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 128209
2nd Prize Rs.7000/- 56963
3rd Prize Rs.3500/-
05271 17988 20344 23099 46081
69855 70608 77551 77905 99591
4th Prize Rs.200/-
2876 3763 4327 5629 5915 7368 7512
7892 8150 9618
5th Prize Rs.100/-
0765 0975 1720 2342 4474 6624 7064
7682 8461 9508
6th Prize Rs.50/-
0059 1897 3358 4510 6030 7465 8767
0334 1952 3426 4808 6038 7647 8902
0361 2018 3429 4872 6044 7720 8913
0510 2034 3442 4964 6074 7806 9139
0549 2052 3450 5059 6340 7819 9299
0582 2095 3456 5130 6508 8031 9303
0591 2273 3760 5408 6614 8129 9432
0901 2300 3917 5421 6751 8142 9475
1188 2338 4057 5562 6797 8148 9875
1305 2547 4111 5602 6819 8253 9888
1319 2813 4154 5699 6892 8505
1321 2854 4382 5852 6962 8516
1397 2887 4460 5896 7000 8563
1715 2943 4466 5910 7086 8659
1793 3022 4509 5936 7156 8662

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 837245
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
13552 22558 22858 34398 37344
45735 57981 61553 65840 75825
4th Prize Rs.200/-
2672 4937 5027 5440 5564 6263 7350
8065 8706 9510
5th Prize Rs.100/-
1634 1911 3448 4307 5753 6074 6207
6864 7771 9069
6th Prize Rs.50/-
0147 1436 2702 4088 5323 7234 8793
0151 1566 2817 4093 5348 7444 9028
0262 1815 3013 4179 5378 7590 9187
0278 1824 3052 4209 5588 7650 9324
0279 1867 3054 4277 5614 7673 9433
0386 1950 3142 4772 5938 7828 9566
0492 1996 3173 4820 6192 7913 9574
0578 2021 3406 4843 6453 8068 9616
0586 2309 3409 5076 6473 8185 9838
0625 2326 3464 5108 6495 8268 9953
0881 2345 3549 5129 6585 8363
1020 2346 3585 5130 6608 8465
1161 2458 3785 5183 6697 8506
1375 2506 3843 5264 6874 8664
1391 2663 3855 5268 7043 8769

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 276138
2nd Prize Rs.7000/- 98865
3rd Prize Rs.3500/-
19509 21252 21597 32391 32771
54496 65341 76631 87373 87746
4th Prize Rs.200/-
0364 0524 1346 1512 2134 3028 4438
8038 9518 9856
5th Prize Rs.100/-
4257 4850 4962 5351 6135 6746 7741
8468 8580 8631
6th Prize Rs.50/-
0160 2989 3998 4975 5844 7207 8589
0370 3063 4138 4981 6012 7422 8811
0377 3075 4201 4992 6032 7430 8909
0916 3183 4274 5029 6046 7566 8966
0918 3275 4342 5034 6048 7617 9114
1087 3356 4384 5060 6145 7722 9207
1430 3361 4394 5150 6248 7756 9231
1590 3516 4494 5181 6346 7775 9357
1798 3534 4497 5294 6384 7896 9364
2216 3558 4538 5505 6422 7918 9715
2248 3601 4616 5512 6477 7922
2348 3652 4662 5586 6513 8101
2526 3807 4705 5604 6737 8294
2883 3853 4717 5759 7064 8386
2924 3897 4753 5813 7187 8512

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 831304
2nd Prize Rs.7000/- 75745
3rd Prize Rs.3500/-
18417 29385 31675 42781 53524
64140 64716 75498 86525 97659
4th Prize Rs.200/-
0642 2308 2652 4130 4862 5590 6127
7056 7539 9105
5th Prize Rs.100/-
1254 1458 3755 3909 5490 5758 6443
6500 6947 7561
6th Prize Rs.50/-
0145 1191 2422 3723 4978 6951 8856
0154 1335 2490 3775 5155 7003 9031
0189 1418 2604 3783 5424 7103 9072
0191 1585 2610 3898 5425 7581 9074
0218 1598 2616 3906 5593 7585 9090
0405 1664 2820 3925 5759 7652 9383
0431 1667 2994 3952 5768 7674 9697
0530 1700 3043 3963 5845 7705 9759
0569 1822 3171 4100 5847 7727 9797
0599 1867 3184 4235 5872 8002 9888
0653 2050 3407 4623 5981 8243
0816 2057 3411 4646 6079 8285
0892 2312 3456 4778 6286 8480
0953 2318 3495 4886 6420 8528
1061 2341 3661 4928 6485 8725

# కాంగ్రెస్‌ది అధికారదాహం

≫ వ్యవసాయాన్ని చేస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే రైతుల నుండి వరి కొనుగోలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి బాటలో తీసుకుపోతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇతర రాష్ట్రాల నుండి నేతలను తెచ్చుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతికి నిదర్శనంగా నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బరాబర్ 100సీట్లు గెలుస్తుందని మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్‌ను గెలిపించుకోవాలని ఆయన కోరిన విధంగానే నియోజకవర్గంలోని రఘుపతిపేట, గట్టిప్పలపల్లి, వెల్జాల్ గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని, అలాగే ఆమనగల్లుకు ఆర్డీఓ కార్యాలయాలు ఇస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగిరథ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్త,జడ్పీటీసీ అనురాధపత్యానాయక్ తదితరులు ఉన్నారు.

# రాజీనామా బాటలో యువమోర్చా నేతలు?

≫ లేదని, తమను పట్టించుకోకుండా జనసేనకే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ నేతలు ఆందోళనల వ్యక్తం చేస్తున్నారు. తమకు సీట్లు కేటాయించాలంటూ బిజెవైఎం నేతలు కార్యాలయంలో ఆందోళనకు దిగారు. తమకు పదవులు ఎందుకు అనిప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో బలంలేని జనసేతో పొత్తు ఎందుకు పెట్టుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. జనసేకు కేటాయించిన సీట్లు తమకు ఇస్తే రాబోయే రోజుల్లో పార్టీకి నాయకత్వం పెరుగుతుందని అన్నారు. చివరి లిస్టులో అయినా తమకు సీట్లు కేటాయించాలని, లేకపోతే తాము మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని బిజెపి రాష్ట్ర, జిల్లా కమిటీలు అధిష్టానానికి స్పష్టం చేశాయి.

# సింగరేణి ఎప్పటికీతెలంగాణ సొత్తు

≫ అప్పులు చేసి చెల్లించడంలో వైఫల్యం చెందిందని, సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సింగరేణి సంస్తను నిలువునా నట్టేటా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే కేంద్రానికి 49 శాతం వాటా దక్కిందని, లేకపోతే అసలు కేంద్రానికి ఎందుకు వాటా ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాకనే సింగరేణి పురోభివృద్ది చెందిందని, రూ.2100 కోట్ల లాబాల బాటలో సింగరేణి పయనిస్తోందని అన్నారు. కాంగ్రెస్ డిపెండెంట్ ఉద్యోగాలను పోగొట్టి కార్మికులకు తీరని అన్యాయం చేస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కారుణ్య నియామకాల పేరుతో తండ్రీ కొడుకుల ఉద్యోగాలను పునరుద్దరించి మరలా వారసులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. కొత్తగూడెం నీళ్ల కొరత ఉండేదని, కానీ ఇప్పుడు పుష్కలంగా నీటిని అందిస్తున్నామని, మారుమూల గిరిజన గ్రామాలు, తండాలు, గూడెల్లో మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. చేతిపంపులు, వీధి కుళాయిల వద్ద బిందెలు పట్టుకొని మహిళలు కష్టపడకూడదనే ఉద్దేశంతోనే ఇంటింటికీ నల్లా నీటిని అందిస్తున్నామన్నారు. కొత్తగూడెంలో జీవోనంబర్ 76 ద్వారా ఆస్తుల క్రమబద్ధీకరణ పట్టాలు అందించామని, పోడు పట్టాదారులకు రైతుబంధుతో పాటు రైతుబీమా సౌకర్యాన్ని కూడా కల్పించామని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పోడు దారులందరికీ న్యాయం చేశామని అన్నారు. రైతులకు రైతుబంధు, దళితులకు దళితబందు పథకాలు చారిత్రాత్మకంగా అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ పార్టీలను నమ్మవద్దని, తెలంగాణ ప్రజల కోసమే పుట్టిన బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# రూ. 490 కోట్లు దాటిన జప్తు సొమ్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్5:** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.490 కోట్ల 60లక్షల 33వేల 789 విలువైన నగదు,మద్యం,ఆభరణాలు,ఇతర కానుకలు స్వాధీనం చేసుకున్నట్లు రాష్ట్ర ఎన్కిల కమిషన్ తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. గడిచిన 24 గంటలో స్వాధీనాల మొత్తం 10.35 కోట్లకు పైగా ఉంది. శనివారం ఉదయం నుంచి 2.53 కోట్ల నగదు పట్టుబడగా...అక్టోబర్ 9 నుంచి ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు 173.32 కోట్లుగా ఉంది. గడిచిన 24 గంటల్లో అక్రమ సరఫరాల ద్వారా పట్టుబడిన మద్యం రూ. 4.32 కోట్లకు పైగా ఉంది. అక్టోబర్ 9 నుంచి ఇప్పటి వరకు పట్టుబడిన మద్యం విలువ రూ.60.09 కోట్లు,గడిచిన 24 గంటల్లో స్వాదీనం చేసుకున్న బంగార,వెండి ఆభరణాల విలువ రూ.75 లక్షలుగా ఉంది. అక్టోబర్ 9 నుంచి ఇప్పటి వరకు రూ.176.05 కోట్ల విలువైన 282 కిలోల బంగారం, 1167 కిలోల వెండి, 19,269 క్యారెట్ల వజ్రాలు,5.35 క్యారెట్ల ప్లాటినం స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటితో పాటు రూ.52.51 కోట్ల విలువైన బియ్యం,కుక్కర్లు,చీరలు,గడియారాలు,ఫ్యాన్లు,4వీలర్స్ ఇతర కానుకలు పట్టుబడ్డాయి.



మహారాష్ట్ర పంచాయతి ఎన్నికల్లో ఆదివారం కరాడ్‌లోని తెంభు గ్రామంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

# పార్టీల్లో తిరుగు 'పాట్లు'

≫ అసమ్మతిని చల్లార్చారు. ప్రస్తుతం కడియం శ్రీహరికి రాజయ్య మద్దతుగా నిలుస్తున్నారు. తాండూరు నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి టికెట్ ఖరారు కాగానే... ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి సంతృప్తి పరిచారు. నియోజకవర్గాల్లో పార్టీకి దూరమయ్యే అవకాశం ఉన్న నేతలను బుజ్జగించేందుకు బిఆర్ఎస్ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లోనూ అసమ్మతి బెడద తీవ్ర స్థాయికి చేరింది. టిక్కెట్ల కోసం పెద్ద సంఖ్యలో పోటీ పడగా... చాలా మందికి నిరాశే ఎదురైంది. తీవ్ర అసమ్మతి వ్యక్తమైన పరిస్థితిని గమనించిన అధిష్ఠానం వారితో ప్రత్యేకంగా మాట్లాడింది. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,దాదాపు వేయికి పైగా పదవులుంటాయని,వాటన్నింటిని టికెట్ రాని నేతలకే ఇస్తామని నమ్మకంగా చెబుతోంది. కాంగ్రెస్ రెండు విడుతల్లో వంద మంది అభ్యర్థులను ఖరారు చేసింది. ఇందులో దాదాపు 30 మంది ఒక్క పార్టీల నుంచి వచ్చిన వారే ఉండటంతో ఆయా స్థానాల్లో టికెట్‌పై ఆశ పెట్టుకున్నవారు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. కొంత మంది ఇప్పటికే పార్టీ మారారు. మరికొందరు అనుచరులతో సమావేశాలు పెడుతూ భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు చేస్తున్నారు. అసమ్మతి కాంగ్రెస్ నేతలను బుజ్జగించే పనిని పీసీసీ చీఫ్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, జానారెడ్డి నలుగురు సభ్యుల సమన్వయ కమిటీ, కర్ణాటక మంత్రి బోసురాజు తదితరులు అసంతృప్త నేతలతో సమావేశమై సముదాయిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా అసంతృప్తులతో మాట్లాడి భవిష్యత్తులో తగు ప్రాధాన్యమిస్తున్నారని భరోసా ఇస్తున్నారు. ఎల్బీనగర్ నుంచి మల్‌రెడ్డి రామిరెడ్డి, హుస్నాబాద్ నుంచి ప్రవీణ్‌రెడ్డి, పరకాల నుంచి ఇనుగుల వెంకట్రామిరెడ్డి, వర్ధన్నపేట నుంచి శ్రీనివాస్, మిర్యాలగూడ నుంచి శంకర్ నాయక్,మక్తల్ నుంచి ప్రశాంత్‌రెడ్డిలతో మాట్లాడి పార్టీ అభ్యర్థులతో కలిసి పని చేసే వారి విజయానికి సహకరించాలని సూచించారు. ఎంత చేసినా ఇప్పటికీ పార్టీలో గుర్తింపు లేదని పిసిసి మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, నాగర్‌కర్నూల్ అభ్యర్థిత్వం దక్కలేదనే అసంతృప్తితో నాగం జనార్దన్‌రెడ్డి,టిక్కెట్లు ఇవ్వలేదనే అసంతృప్తితో మెదక్ డిసిసి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మల్కాజగిరి డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, మైనారిటీ సెల్ నాయకుడు సోహైల్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్దన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్,రాగిడి లక్ష్మారెడ్డి,సోమశేఖర్‌రెడ్డి తదితరులు పార్టీని వీడారు.

బిజెపి సైతం అసంతృప్తులను మచ్చిక చేసుకునేందుకు పదవుల పంథానే అనుసరిస్తోంది. టికెట్ రాని వారికి కేంద్ర,రాష్ట్రాల స్థాయిలో పదవులిస్తామంటోంది. కేంద్ర ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో పదవులున్నట్లు గుర్తు చేస్తోంది. బిఆర్ఎస్,కాంగ్రెస్‌లో టికెట్ దక్కని నాయకులు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారు. కమలం పార్టీ సైతం చాలా నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థుల కోసం అన్వేసిస్తోంది. అందుకే అభ్యర్థులను ఖరారు చేసేందుకు వేచి చూసే ధోరణిలో ఉంది, ఇప్పటికే వరంగల్‌లో టికెట్ ఆశించిన సీనియర్ నేత రాకేశ్‌రెడ్డి జాబితాలో పేరు లేకపోవడం చూసి తట్టుకోలేక కాషాయం పార్టీ వీడారు. కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి చేరారు. ముథోల్ బిజెపి టికెట్ ఆశించిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి టికెట్ రాకపోవడాన్ని నిరసిస్తూ... కమలం పార్టీ వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గ బిజెపి టికెట్ ఆశించి భంపగడ్డ జెడ్పిటీసీ సభ్యురాలు భూక్యా జానుబాయి బిఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు సిద్దమయ్యారు. మెదక్ జిల్లా నర్సాపూర్ బిజెపి ఎమ్మెల్యే టిక్కెట్ మురళి యాదవ్‌కు అధిష్ఠానం కేటాయించింది. దీంతో నియోజకవర్గ బిజెపి నాయకులు భగ్గుమంటున్నారు. స్వచ్ఛమైన నాయకులు,కార్యకర్తలు ఎవరూ మురళి యాదవ్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్దంగా లేరని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు బలమైన నేతలు చివరి నిమిషంలో చేజారకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. ఫిరాయింపులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రధాన పార్టీలు బుజ్జగింపులు నిర్వహిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 06-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
నవమి తె.5.51, ఆశ్లేష మ.1.22,
వ.రా.2.53-4.41
దు.మ.12.13-12.59
2) మ.2.31-3.16
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంగీత, సాహిత్యాలు మీ మనసును ఆకర్షిస్తాయి. నూతన వస్తువులు, ఆభరణాల కొనుగోలు.

**వృషభం :** సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు.

**మిథునం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉన్నాయి. స్త్రీల సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** వ్యాపారాలలో ప్రచార మాధ్యమాలకు అధిక ప్రాముఖ్యతను ఇస్తారు.

**సింహం :** మొండిధైర్యంతో మీ పనిని మీరు చేసుకుపోతారు. ఆత్మాభిమానానికే ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** శుభ కార్యాల విషయంలో మీ మాటనే అందరూ గౌరవిస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలలో తొందరపాటు నిర్ణయాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం :** లేట్ నైట్ పార్టీలలో అపశృతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించండి.

**ధనుస్సు :** గడిచిపోయిన కాలాన్ని పట్టించు కోకుండా భవిష్యత్తుకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**మకరం :** ఈ రోజు ఉదయం కన్నా సాయంత్రం అనుకూలంగా ఉంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం :** ఈ రోజు ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకొని పనులు పూర్తి చేయగలుగుతారు.

**మీనం :** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. సభలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# మంత్రి సబిత గన్‌మన్ ఆత్మహత్య

≫ సంబంధించిన వివరాలను మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వెస్ట్‌జోన్ డిసిపి జోయల్ డేవిస్ పరిశీలించారు. లోన్ రికవరీ వేధింపులతో ఫజల్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఫజల్ అలీ ఆత్మహత్యకు పాల్పడినట్లు జోయల్ డేవిస్ తెలిపారు. కూతురితో మాట్లాడిన తర్వాత పిస్టోల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఆర్థిక సమస్యలతోనే సూసైడ్ చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు.ఎస్కార్ట్ డ్యూటీలో ఉన్న ఫాజిల్ ఉదయం రిలీవింగ్ ఇచ్చి హోటల్‌కు వెళ్లాడని తెలిపారు. కూతురిని కూడా హోటల్‌కు తీసుకొచ్చాడని..వ్యక్తిగత విషయాలపై ఆమెతో చర్చించారని చెప్పారు. ఫజల్ అలీ బలవన్మరణానికి ఆర్థిక ఇబ్బందులే కారణమని ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. ఫజల్ అలీ బలవన్మరణానికి కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.కాగా,శ్రీనగర్ కాలనీలో గన్‌మెన్ ఫజల్ నివాసం ఉంటున్నాడు. కుటుంబ అవసరాల నిమిత్తం ఫజల్ లోన్ యాప్‌లో కొంత నగదు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే నగదు కోసం లోన్ యాప్ నిర్వాహకులు తరచూగా ఫోన్ చేస్తూ వేధిస్తున్నారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురయిన ఫజల్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఘటనపై ఫజల్ అలీ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గన్‌మెన్ ఫజల్ అలీ ఆత్మహత్యపై ఆయన కుమార్తె సంప్రిన్ స్పందించారు. బ్యాంకు అధికారుల వేధింపుల వల్లే తన తండ్రి చనిపోయారని ఆమె ఆరోపించారు."ఉదయం విధుల్లోకి వెళ్తున్నప్పుడు నన్ను కూడా రమ్మని నాన్న చెప్పారు. ఆయనతో వెళ్తే ఆర్థిక ఇబ్బందులపై కొన్ని విషయాలు చెప్పారు. ఆ తర్వాత ఇప్పుడే వస్తా అని చెప్పి పక్కకు వెళ్లి తుపాకీతో కాల్చుకున్నారు. బ్యాంకు అధికారుల వేధింపుల వల్లే మా నాన్న ఆత్మహత్య చేసుకున్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం చెల్లించాం. వడ్డీరేట్లు పెంచి డబ్బులు చెల్లించాలని నాన్నపై ఒత్తిడి చేశారు. తరచుగా లోన్ రికవరీ వాళ్ల ఫోన్లు చేసి వేధిస్తున్నారని ఆయన మాకు చెప్పారు. మా నాన్న చనిపోవడానికి కారణమైన బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి" అని సంప్రిన్ డిమాండ్ చేశారు.



ఆదివారం కరీంనగర్‌లో మాట్లాడుతున్న ఎంపి బండి సంజయ్‌కుమార్

# బిసిలందరూ మోడీ సభకు తరలిరండి

- బిసిలను అవమానించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి : ఎంపి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కుటుంబ ఆస్తులు జప్తు చేస్తామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కమీషన్ల పేరుతో దోచుకున్న సొమ్మునంతా వసూలు చేస్తామన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిన విషయంపై వాస్తవ నివేదిక ఇచ్చిన కేంద్ర బ్రందంపై కేటీఆర్ అవాకులు పేలుతున్న విమర్శించారు. రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కానీయొద్దని ముస్లిం పెద్దలంతా కలిసి రాహుల్ గాంధీని కలిశారని, అందుకు ఆయన సైతం అంగీకరించినట్లు తనకు సమాచారం ఉందన్నారు. ఎల్లుండి జరిగే ప్రధాని మోడీ సభకు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

సోమవారం 11 గంటలకు కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపిన బండి సంజయ్ ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈనెల 7న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే బీసీల ఆత్మగౌరవ సభకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు పెద్ద ఎత్తున తరలివావాలని, ముఖ్యంగా బలహీనవర్గాల ప్రజలంతా భారీ ఎత్తున హాజరు కావాలని కోరారు.

అన్ని కుల సంఘాలు స్వచ్ఛందంగా తరలిరావాలని వేడుకుంటున్న అని అన్నారు. బీసీలు వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు పలకాలని కోరారు.

బీసీని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటిస్తే కూడా మద్దతు తెలపకుండా విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని, ఆ రెండు పార్టీలను బంగాళాఖాతంలో కలిపేయాలని బీసీలను కోరారు. కరీంనగర్‌లో ఏ సర్వే చూసినా బండి సంజయ్ గెలవడం ఖాయమని చెబుతున్నాయని, గంగుల కమలాకర్ ఓడిపోవడం ఖాయమన తెలిందని, అందుకే కేసీఆర్ ఆయనకు బి.ఫాం ఇవ్వకుండా చాలా రోజులు జాప్యం చేశారని, అన్ని వర్గాల ప్రజల కోసం, ప్రభుత్వ అవినీతిపై బండి సంజయ్ రాజీలేని పోరాటం చేస్తున్నారని కరీంనగర్ ప్రజలు అనుకుంటున్నారని, ప్రశ్నించే గొంతుకు మద్దతిచ్చి గెలిపించాలనుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని అన్నారు. ఓట్ల కోసం కరీంనగర్ ఆత్మగౌరవాన్ని దారుస్సలాంకు తాకట్టుపెట్టిన బీఆర్ఎస్ కావాలా? కేసీఆర్ దుర్మార్గపు పాలనపై పోరాడుతూ కరీంనగర్ ఆత్మగౌరవాన్ని దేశానికి చాటిచెప్పిన బీజేపీ అభ్యర్థి కావాలా? ఆలోచించి ఓటేయాలని కోరారు.

ప్రజల బతుకులు మారాలని, పేదల రాజ్యం రావాలని కంటి మీద కునుకు లేకుండా పోరాటం చేస్తున్న మీ బిడ్డకు అండగా ఉండాలని కోరారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, కరీంనగర్ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు.

# ఎన్నికల వేళ.. కోవర్టుల గోల

## ప్రత్యర్థుల లోగుట్టు తెలుసుకునేందుకు కొత్త వ్యూహం
## ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మొద్దోనన్న ఆందోళనలో అభ్యర్థులు
## కోవర్టులకు నజరానాగా భారీ నగదు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలలో కోవర్టుల అంశం గందరగోళానికి గురి చేస్తున్నది. గెలుపే వ్యూహంగా ఒక పార్టీ అభ్యర్థి వేసే ఎత్తుగడలను ఎప్పటి కప్పుడు చిత్తు చేసేందుకు ప్రత్యర్థి పార్టీ నేతలు కోవర్టులను సిద్ధం చేసుకుం టున్నారు. ప్రత్యర్థుల వద్ద నమ్మకమైన అనుచరులను చేర్పించి వారి బలా బలాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో నాలుగు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో కోవర్టులు అందించే సమా చారం అభ్యర్థులకు కీలకంగా మారింది. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా ఎప్పుడు ఎవరిని కలుసుకుంటారు? ఏ నాయకునితో సమావేశమ వుతారు ? అతని వల్ల ఎన్ని ఓట్లు పడతాయి ? వంటి కీలక అంశాలపై ఎప్పటికప్పుడు కోవర్టుల ద్వారా సమాచారం సేకరిస్తూ అందుకు అనుగుణంగా వ్యూహాలను సిద్ధం చేసుకుం టున్నారు. వారు అందించే సమాచారానికి తగ్గ ఫలితం ఆర్థికంగా, వస్తు రూపేణా నజరానాగా అందజేస్తున్నారు. దీంతో అన్ని ప్రధాన పార్టీలు కోవర్టులను ప్రత్యర్థి పార్టీలలో సాధ్యమైనంత ఎక్కువ మందిని ప్రవేశపెడుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ప్రత్యర్థి పార్టీలలో తాము చేర్పించిన కోవర్టులు ఇచ్చే సమాచారం సరైందా కాదా అనే సందిగ్ధంలో సైతం అభ్యర్థులు పడుతున్నారు.

ఒక్కోసారి కోవర్గులు ఇచ్చే సమాచారంతో అప్రమత్తంగా ఉండాలో లేక దానిని పాటిస్తే అనర్థానికి దారితీస్తుందో తేల్చుకోలేని తికమక పరిస్థితుల్లో అభ్యర్థులు పడుతున్న సంఘటలను రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుం టున్నాయి. ఇదిలా ఉండగా, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆశజూపుతున్న తాయిలాల కోసమే కోవర్టులు పని చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

పార్టీని పనిగట్టుకుని ఎన్ని ఏళ్లు పని చేసినా ఎలాంటి లాభం ఉండటం లేదనీ, ఒక పార్టీకి కోవర్టుగా ప్రత్యర్థి పార్టీలో ఉంటే భారీ మొత్తంలో నగదు, వస్తువులు అందుతు న్నందునే అన్ని పార్టీల్లో కోవర్టుల సంఖ్య పెరిగినట్లు ప్రచారం జరుగుతోంది.

కోవర్టులు తమకు అప్పగించిన బాధ్యతల మేరకు ఉదయం నుంచి రాత్రి వరకు ఇతర పార్టీల అభ్యర్థుల చుట్టూ తిరుగుతూ వారి సమాచారాన్ని సేకరించి రాత్రికల్లా సొంత పార్టీ గూటికి రహస్యంగా చేరవేస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో కోవర్టులు ఇచ్చే సమాచారమే అభ్యర్థులకు కీలకంగా మారు తుండటంతో వారు ఈ విధానాన్ని ప్రోత్సహిస్తూ రాజకీయంగా తమకు మరింతగా లబ్ది పొందేలా చూసుకుంటున్నారు.

దీంతో ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థుల నుంచి భారీ మొత్తంలోనే నజరానా రూపంలో నగదు అందుతోంది.

దీంతో కోవర్టులుగా మారిన కొందరు రాజకీయ నాయకులు అనతి కాలంలోనే ఆర్థికంగా పుంజుకు న్నట్లు తెలుస్తుంది. అయితే, మరికొన్ని సంద ర్భాల్లో తమ ఎన్నికల వ్యూహం వెంటనే ఇతర పార్టీలకు తెలిసిన సమయంలో విషయం ఏ విధంగా బయటికి పొక్కిందని విశ్లేషించుకుంటున్న అభ్యర్థులు తమ పార్టీలో ఇతర పార్టీలకు చెందిన కోవర్టులు ఉన్నట్లుగా అనుమానం వచ్చిన నేతలను వెంటనే బయటకు పంపి జాగ్రత్త పడుతున్నారు.

# సింహం వంటి కెసిఆర్ .. సింగిల్ గానే వస్తారు

- ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్
- పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌రెడ్డి తదితరులు

**షాద్‌నగర్, నవంబరు 5, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ సింహం లాంటి వారని, ఆయను ఢీకొట్టడానికి ఢిల్లీ, గుజరాత్‌ల నుంచి గుంపులు గుంపులుగా నాయకులు వస్తున్నారని, అలాంటి వారికి తెలంగాణ సత్తా ఏమిటో చూపించాలని ఐటీ, పురపాలిక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు మద్దతుగా ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆదివారం షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో రోడ్ షో నిర్వహించారు. కేటీఆర్ రాకతో షాద్‌నగర్ పట్టణం పూర్తిగా గులాభిమయం అయ్యింది. ఎక్కడ చూసిన బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మంత్రి కేటీఆర్ రాగానే బాణసంచాలు కాల్చుతూ నృత్యాలు చేస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మరో నాయకుడు నవీన్‌రెడ్డి తదితర పార్టీల నాయకులు కేటీఆర్ సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంజన్న చాలా సాత్వికుడు ఇలాంటి నాయకుడికి మీరందు అండగా నిలబడి గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తెలంగాణలో సరియైన నాయకులు లేరు, అందుకే వారు ఢిల్లీ నుంచి గుజరాత్‌ల నుంచి కేసీఆర్‌ను ఓడించడానికి నాయకులను తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మన ప్రజలనే నమ్ముకొని ఉన్నారని, అందుకే 2014, 2018లలో ఒంటరిగానే నిలిచి గెలిచామని ఆయన గతం గుర్తు చేశారు. ఎంత మంది వచ్చి పొరుగు రాష్ట్రాల నాయకులు వచ్చిన తెలంగాణ సత్తా ఎంటో నవంబర్ 30న చూపిస్తామని ఆయన అన్నారు. అసలు తెలంగాణ ప్రాంతమంటే మొదటి నుంచి కాంగ్రెస్‌కు ఇష్టాం లేదని, అందుకే గతంలో 1956లో, 1971లో ఇలా అడుగడుగునా ఇక్కడి ప్రాంత ప్రజలను మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. మీ షాద్‌నగర్ నియోజకవర్గానికి ఎంతో మంచి చేసిన అంజన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందని, అంజన్నపై తప్పుడు ఆరోపణాలు చేసే వారు చేస్తునే ఉంటారని అలాంటి వాటిని అస్సలు నమ్మొద్దు అన్ని ప్రజలకు వివరించారు. ఎవరెన్ని చెప్పిన అంజన్నను గెలిపించుకుంటే షాద్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి మాట ఇస్తే ఆ మాట ఖచ్చితంగా నిలబెట్టుకుంటారని అన్నారు. కరెంటు తీసుకువచ్చింది, సాగు, తాగునీరు తెచ్చింది, భూముల ధరలు పెరిగేలా చేసింది, పేదల్లో ఆత్మస్థైర్యాన్ని నింపింది మన ముఖ్యమంత్రి కేసీఆర్ కాదా అని ఆయన ప్రజను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మన జేబులో ఉన్న వంద రూపాయల కడక్ నోటు లాంటి వారని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు చిల్లరగాళ్లలని ఇలాంటి నాయకులు రాష్ట్రానికి వస్తుంటారు... పోతుంటారు వారి వల్ల మనకు ఒరిగే ఏమీలేదని



రోడ్ షోలో ప్రసంగిస్తున్న ఐటీ శాఖ మంత్రి కెటిఆర్

మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో ప్రతిపక్షాలను తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న 93 లక్షల కుటుంబాలకు భీమా సౌకర్యం ఏర్పాడుతుందని, పాఠశాలలో విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోనంలో సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం అందజేయనున్నామని ఆయన వివరించారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండిన వారికి సౌభాగ్యలక్ష్మీ కింద రూ.3వేలు అందజేస్తామని, నరేంద్ర మోడీ సిలిండర్ రేటు పెంచి పెద ప్రజల తల పై మోపిన భారాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గారే భరించి రూ.4వందలకే సిలిండర్ అందజేయనున్నారని ఆయన వివరించారు.

**ప్రతి తండాలో సేవాలాల్ భవనాల నిర్మాణం చేపడుతాం**

గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతోకృషి చేశారని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గిరిజనుల కోరిక మేరకు మళ్లీ ఎన్నికల్లో గెలిచిన తరువాత ప్రతి తండాలో సేవాలాల్ భవనాల నిర్మాణాలు చేపడుతామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

**గులుగినా.. అలిగినా గుద్దుడు మాత్రం బీఆర్ఎస్‌కే...**

మన ఎమ్మెల్యే అంజన్న షాద్‌నగర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని, అలాంటి అంజన్నను గెలిపించుకుంటే మీ షాద్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. గులుగినా... అలిగినా... మన నాయకులు, కార్యకర్తలు మనమీదే కాదా మనమందరం కలిసి కట్టుగా ఉండాలని ఆయన సూచించారు. అలిగినా... గులుగినా... గుద్దుడు మాత్రం బీఆర్ఎస్‌కే గుద్దాలని మంత్రి ప్రజలకు సూచించారు.



# కాంగ్రెస్‌లోకి ఒయు, కెయు విద్యార్థి సంఘాల నేతల చేరిక

## కండువా కప్పిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రముఖ విశ్వ విద్యాలయాల నుంచి విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ ఆదివారం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయంలోని వివిధ విద్యార్థి సంఘాల నుంచి ప్రాతినిధ్యం వహించే విద్యార్థి నాయకులు ఉస్మానియా నేత కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారిని రేవంత్‌రెడ్డి కండువాతో కప్పి సాదరంగా ఆహ్వానించారు. జూబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంచాల సతీష్, ఎన్ఎఫ్ఐ మాజీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు డా.మాండ్ల రవి, టివైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌రాజ్, టివిఎస్ కాకతీయ యూనివర్సిటీ నాయకులు కూనూరి రంజిత్, టిఎస్‌పి జెఎసి స్టేట్ చైర్మన్ కె.చంద్రశేఖర్ ఇతర విద్యార్థి సంఘాల నేతలు చేరినారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో కొండగల్ ఎమ్మెల్యే అనుచరులు కూడా పల్లెగడ్డ వెంకటయ్య గడ్డంరవి, చందు, నర్సింహులుగౌడ్, మద్దూర్ మండలానికి చెందిన పలువురు కార్యకర్తలు చేరినారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి డి.వెంకటరెడ్డి, సర్పంచ్‌లు ఏ.సుబ్బారెడ్డి, పెద్దపల్లిలో కూడా కాంగ్రెస్‌కు అధికార పార్టీ నుంచి వలస వచ్చారు. ఎంపిటిసి శ్రీనివాస్,సర్పంచ్ వెంకటేశం, ఉపసర్పంచ్ రేవతి లింగమూర్తి, సికందరాబాద్, తుంగతుర్తి నుంచి పలువురు చేరారు.

# టిఎస్ఆర్టీసి ఉద్యోగుల పనితీరుపై సమీక్షకు కొత్త యాప్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల పనితీరు, సంస్థకు వస్తున్న ఆదాయం వంటి వివరాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించేందుకు సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా యాప్‌ను అభివృద్ధి చేసింది. టీఎస్ఆర్టీసీలో పని చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు సహా మిగతా ఉద్యోగులందరి కోసం సంస్థ ఈ యాప్‌ను తీసుకొచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులంతా విధిగా దీనిని తమ సెల్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించింది.

ఉద్యోగులంతా ఈ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా రోజువారీగా ఉద్యోగుల పనితీరు తెలుసుకునేలా ఏర్పాట్లు చేసింది. పనితీరు సంతృప్తికరంగా లేని వారిని ఈ యాప్ ద్వారా గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యం డిపో మేనేజర్లకు స్పష్టం చేసింది. ఈ యాప్‌లో ఉద్యోగులు తమ స్టాఫ్ నంబరును నమోదు చేయగానే వారి ప్రయాణ మార్గం, డ్యూటీ చేసిన కిలోమీటర్లు, ఆదాయ లక్ష్యం, వచ్చిన ఆదాయం ఎంత ? కిలోమీటర్ల వారీగా డీజిల్ వినియోగం తదితర వివరాలు కనిపిస్తాయి. గత ఏడాదికి సంబంధించిన వివరాలు కూడా ఇందులో తెలుసుకునేలా యాప్‌ను అభివృద్ధి చేశారు. అలాగే, రోజు వారీగా కేటాయించే డ్యూటీల వివరాలను డ్రైవర్లు, కండక్టర్లు ముందుగానే తెలుసుకునే వీలు ఈ యాప్ ద్వారా కలుగుతుంది. ప్రస్తుతం ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, ఇతర విభాగాల ఉద్యోగులు కలిసి మొత్తం 42350 మంది ఉన్నారు.

ఈ వివరాలను ప్రతీ రోజు ఆర్టీసీ సమీక్షిస్తోంది. డిపోల వారీగా బస్సులు తిరిగిన దూరం, వచ్చిన ఆదాయాన్ని లెక్కిస్తోంది. ఆర్టీసీ ఐటీ విభాగం ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్ ద్వారా ఉద్యోగుల పనితీరు మెరుగుపడుతుందనీ, సంస్థకు మరింత ఆదాయం రావడానికి దోహదం చేస్తుందని ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుండి ఎలక్టోరల్ బాండ్ల విక్రయం

## కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దేశంలోని ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఈ నెల 6వ తేదీ నుండి 20వ తేదీ వరకూ ఎలక్టోరల్ బాండ్లను విక్రయించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దేశంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 29 శాఖల్లో ఈ ఎలక్టోరల్ బాండ్లను విక్రయించనున్నట్లు తెలిపింది. ఎలక్టోరల్ బాండ్లను విక్రయించే ఎస్‌బీఐ శాఖలున్న నగరాల జాబితాలో బెంగుళూరు, లఖ్‌నపూ, సిమ్లా, డెహ్రాడూన్, కోల్‌కతా, గువాహటి, చెన్నై, పట్నా, ఢిల్లీ, చండీగఢ్, శ్రీనగర్, గాంధీనగర్, భోపాల్, రాయపూర్, ముంబై ఉన్నాయి. ఆసక్తి కలిగిన వారు ఈ బాండ్లను కొనుగోలు చేయడం ద్వారా తమకు నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళాలను అందిస్తుంటారు.

# తెలుగు ఐఎఎస్ రాజశేఖర్‌కు క్లీన్‌చిట్

## తేల్చి చెప్పిన త్రిసభ్య కమిటీ

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఢిల్లీ ప్రభుత్వంలో వేధింపులు, బెదిరింపుల ఆరోపణలు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాకు చెందిన వైవీవీజే రాజశేఖర్‌కు క్లీన్‌చిట్ లభించింది. ఆయనపై చేసిన ఆరోపణలు కల్పితమైనవి, నిరాధారమైనవని త్రిసభ్య కమిటీ తేల్చి చెప్పింది. ఢిల్లీ ప్రభుత్వంలో విజిలెన్స్ విభాగం ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న రాజశేఖర్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వ అవకతవకలు, అక్రమాలను బయటపెట్టారు. వాటిలో ప్రధానమైనవి ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అధికారిక నివాసానికి మరమ్మత్తు పనులు, విలాసవంతమైన ఏర్పాట్లు వంటివి కూడా ఉన్నాయి. కేజ్రీవాల్ సర్కార్‌పై వస్తున్న అక్రమాలు, అవకతవకల ఆరోపణల నేపథ్యంలో రాజశేఖర్‌ను బదిలీ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని ఢిల్లీ లెఫ్టనెంట్ గవర్నర్ అడ్డుకోవడంతో వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. చివరకు సుదీర్ఘ విచారణ అనంతరం ప్రభుత్వ అధికారుల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వానికే అధికారం ఉంటుందని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు వచ్చిన కొద్ది రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి ఉన్నతాధికారుల బదిలీ అధికారాన్ని లెఫ్టనెంట్ గవర్నర్‌కు అప్పగించింది. తదుపరి జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఆ ఆర్డినెన్స్‌కు చట్ట రూపం తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయిన ఐఏఎస్ అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్, ఆయన భార్య, ఢిల్లీ సర్వీసు అధికారి ఏవీ ప్రేమ్‌నాథ్ సహా మరో ముగ్గురు వ్యక్తులు రాజశేఖర్‌పై ఫిర్యాదు చేశారు. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమను బెదిరించారని, వేధింపులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో హై లెవెల్ కమిటీ ఏర్పాటైంది.

ఈ కమిటీలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి అశ్వనికుమార్, విజిలెన్స్ కార్యదర్శి సుధీర్‌కుమార్, సర్వీసెస్ విభాగం కార్యదర్శి అనిల్ కుమార్‌సింగ్ ఉన్నారు. ఈ హై లెవెల్ కమిటీ రాజశేఖర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిగిపింది. సస్పెండ్ అయిన అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్ తనపై వచ్చిన ఆరోపణల నుండి తప్పించుకోవడం కోసం తన అక్రమాలను బయటపెట్టిన అధికారిపై తప్పుడు ఆరోపణలు చేశారని కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఆయనపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు సమర్పించ లేదని కూడా వెల్లడించింది. తప్పు చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టకుండా అడ్డుకోవడం కోసం దురుద్దేశ్యంతో బురద జల్లే ప్రయత్నం చేశారని కమిటీ పేర్కొంది.

# బిఎస్పీ అధికారంలోకి రాగానే యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## సిఎం కెసిఆర్ దోచుకున్న 300 ఎకరాల ఫాంహౌస్ భూములను పేదలకు పంచిపెడతాం
## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బీఎస్పీ అధికారంలోకి రాగానే యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 64వేల కోట్ల రూపాయల మిగులు బాటు ఉన్న తెలంగాణను నేడు సిఎం కెసిఆర్ ఐదు లక్షల 40వేల కోట్ల రూపాయలు తెలంగాణలో పుట్టబోయే ప్రతి బిడ్డ మీద అప్పుల భారం మోపాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అదేవిధంగా ఎర్రబెల్లిలో దోచుకున్న 300 ఎకరాల ఫాం హౌస్ భూమిని పేదల ప్రజలకు పంచి పెడుతానని అన్నారు. ఎర్రవెల్లి నుంచి చర్లపల్లి జైలుకు పంపే దాకా బహుజన్ సమాజ్ పార్టీ నిద్రపోదని, సిఎం కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులపై మండిపడ్డారు. దేశంలో 99శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ బిసిలు రాజకీయాలకు బహుజనులు దూరంగా ఉంచుతున్నారని అన్నారు. కేవలం ఒక్క శాతం ఉన్న అగ్రవర్ణ ప్రజల వద్దే దేశ సంపద ఉన్నదని ఆర్ఎస్‌పి అన్నారు. అంతేగాకుండా కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టలను మెగా కృష్ణా రెడ్డికి వేల కోట్ల రూపాయల కమిషన్‌కు అప్పజెప్పారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ రోజు దాసరి ఉష పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది పని తీరుపై, అలాగే రైతుల పక్షాన న్యాయం కోసం రోడ్డెక్కి ఉద్యమం చేశారని గుర్తు చేశారు. స్పందించకుంటే పెద్దపల్లి నియోజక వర్గంలో ఎంతో మంది తల్లుల కడుపు కోతకు గురయ్యేవారని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ ప్రజల బాగోక దాసరి ఉష అనేక ఉద్యమాలు చేస్తుంటే ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి పోలీసులచే ఐఐటి ఖారగ్‌పూర్‌లో చదుకున్న ఉషపై రెండు అక్రమ కేసులు పెట్టించారని ఆయన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై మండిపడ్డారు. ఇప్పటికైనా పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు ఎమ్మెల్యే అవినీతి పాలనను అంతం చేసి, దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈర్ల కొమురయ్య, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, కౌన్సెలర్ బొంకూరి భాగ్యలక్ష్మి, సన్నీ, రాజమహంత, కృష్ణ, మొలుగూరి శేఖర్ తదితరులున్నారు.

వార్త


గొప్పవారిలోని లోపాలు మూర్ఖులకు ఓదార్పు.

-ఐజాక్ డి్రాయలి

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల్లో నిబంధనల పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా రాజకీయ నేతలతోపాటు ప్రజలకు కూడా తెలుసు. కానీ అవిలేకుండా ఎన్నికల్లో విజయం సాధించ లేమనే వాస్తవం కూడా నేతలకు తెలియంది కాదు. అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో ఈ పార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశాలుంటే అక్కడ నిబంధనలను తుంగలోతొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, మిజోరం శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల్లో ఇప్పటికే పెడుతున్న ఖర్చు ఊహాలకు అందడంలేదు. ఇప్పటివరకు తెలంగాణలో దాదాపు రూ. 350కోట్లకుపైగా విలువకలిగిన మద్యం,చీరలు, బంగారం, డబ్బు పట్టుబడింది. కేవలం పోలీసుల తనిఖీల్లో ఇవి పట్టుబడ్డాయి. పట్టుబడింది సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు. వాస్తవంగా శాసనసభ నియోజకవర్గంలో ఒక్కొక్క అభ్యర్థి నలభైలక్షల రూపాయలకుమించి వెచ్చించడానికి చట్టం అంగీకరించదు.కానీ కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదుల్లో విస్మయం కలిగిస్తున్నది. తెలంగాణలోనే కాదు అటు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోనూ విచ్చలవిడిగా వెచ్చిస్తున్నారనే వార్తలు అందుతున్నాయి.దాదాపు ప్రతి నియోజక వర్గంలో కనిష్టంగా పదికోట్ల రూపాయలకు తక్కువ కాకుండా మొదలై వంద, రెండువందలకోట్లకు చేరుకునే అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరొకపక్క జంకుబొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. బుజ్జగింపుల పర్వంలో కూడా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు చెబుతున్నారు.ఈ పర్వంలోనే ఐదారు కోట్లు ఖర్చుపెట్టిన అభ్యర్థులు ఇప్పటికే ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి.ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలుచేసినా, మరొకపక్క ఆకస్మిక దాడులు నిర్వహించి మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టుచేస్తున్నా ఇవేమీ ఆగడంలేదు.అసలు పోలీసులన్నా, ఈ చట్టాలన్నా ఏ మాత్రం భయభక్తులు లేకుండా పోతున్నాయి. అందుకు చట్టాల్లోని లొసుగులు, కొందరు అవినీతి అధికారుల చేతివాటమే కారణం కావచ్చు.ఇప్పుడే కాదు ఏఎన్నికలు వచ్చినా కోట్లాది రూపాయలు పట్టు బడుతూనే ఉన్నాయి. కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కానీ శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫల మవుతున్నారని చెప్పొచ్చు. కేసులు ఏళ్లకొద్దీ పెండింగులో ఉంటున్నాయి. 2014సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 1649కేసులు నమోదుకాగా అందులో శిక్షపడింది ఐదువందలోపు కేసులకు మాత్రమే. వీటిలో కూడాకొన్ని హైకోర్టుకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవిచారణలో ఎన్నోవందలాది కేసులు నేటికీ పెండింగ్‌లో ఉండగా,మరికొన్ని దర్యాప్తు దశలోనే కొనసాగుతున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇచ్చి ఆశచూపడం భారతీయ శిక్షాస్మృతి ఐపిసిసెక్షన్ 171/బి,171ఇ ప్రకారం ఒకసంవత్సరం జైలుశిక్ష వేయాలి.ఇకవివిధమతాలు,ప్రాంతాలు,కులాలు జాతుల మధ్య వైష్యమాలు రెచ్చగొట్టేలా ప్రచారంచేసినా కరపత్రాలు పంపిణీ చేసినాఐపిసి సెక్షన్ 505ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష,ఎన్నికల్లో విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడికి పాల్పడితే ఐపిసి సెక్షన్ 332, 333,353 ప్రకారంపదేళ్ల జైలుశిక్ష.ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలు స్పష్టంగాఉన్నాయి.వాటిని ఏమాత్రంపాటిస్తున్నారు?సభలు నిర్వహించాలంటే ఇప్పుడు కోట్లల్లో ఖర్చుపెట్టాల్సిందే. రోజువారీ కూలి చెల్లించి బీరు,బిర్యానీ ఇస్తే తప్ప కదలిరావడం లేదు.ఇది అందరికి తెలిసిన రహస్యమే.ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకుచర్యలు తీసుకుంటున్నారో పరిశీలిస్తే ఎలక్షన్ కమిషన్‌సామర్థ్యం చెప్పకనే చెబుతున్నది.అందుకే ఈ డబ్బు,మద్యం పంపిణీ యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఏదోఒక్క తెలంగాణలోనే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదేపరిస్థితి.2014లోకసభ ఎన్నికల్లో అన్నిపార్టీలు కలిసిదాదాపు రూ.35వేలకోట్లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారఅంచనాలే చెబుతున్నాయి. 2019ఎన్నికలు వచ్చే సరికి అదిరూ.50 వేల కోట్లకుపైగా చేరుకున్నదని అంచనా.2024లోజరగబోనున్న ఎన్నికల్లో అదిలక్షకోట్లకుచేరినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల్లో ఇలా ఖర్చుపెట్టడం,తిరిగి సంపాదించుకోవడంలో కూడా నేతలు పోటీపడుతున్నారు.అందుకే కొందరు రాజకీయ నాయకుల ఆస్తులు అంచనాలకుమించి ఊహకందకుండా వందలాది రెట్లుపెరుగుతున్నాయి.ఫలితంగా ఎన్నికల ప్రక్రియ ఒకమిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్య వాదుల ఆందోళన. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణంవంటివి.ఆ ఎన్నికలే రాను రాను ఖరీదైన వ్యాపారంగా మారిపోయాయి.ఓట్లకు వెల కట్టి ఇచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్‌ను దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకుఎన్నికలు నిర్వహించేందుకురాజ్యాంగ నిర్మాతలు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేయగలిగితే కొంతవరకైనా ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుంది. ఇలాగే కొనసాగితే పైసల స్వామ్యంగా మారిపోకతప్పదు.

ఈ లోకానికి కొత్తవాళ్లంగా వస్తాం, అతిథుల్లా ఉంటాం, స్నేహితుల్లా వెళ్లిపోతాం.



రవీంద్రనాథ్ ఠాగూర్

భోగాలు పెరిగితే ×రుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

# ధాన్యం కొనుగోలు సమస్యలు తీరేదెప్పుడు?

**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిం ది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభు త్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయి స్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది.**

కె.శ్రీనివాస్

రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో సుమారుగా 15 లక్షల ఎకరాలలో రైతులు వరిపంట సాగు చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, అమలాపురం, ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా,గుంటూరు తదితర జిల్లాల్లో అత్యధికంగా వరిసాగు అయింది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు మరోవైపు విద్యుత్ కోతలు ఫలితంగా సాగునీరు అందక పొట్టఈనిక దశలో ఉన్న వరిపంట దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సాగునీటి కోసం రాత్రనకా, పగలనకా పంట పొలాల గట్లపై కాపలా ఉండి ఎంతో కష్టపడి రైతులుపంట పండిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి నుండి కిందిస్థాయి అధికారుల వరకు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు జిఎల్టి(గన్నీ బ్యాగులు, లోడింగ్, ట్రాన్స్ పోర్ట్) రూపంలో రూ.250 లబ్ధి చేకూరుస్తున్నామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా స్థాయిలో అధికారులు ప్రకటిస్తున్నారు. అయితే గత అనుభవాల రీత్యాచూసినా ప్రభుత్వం చెప్పేదానికి ఆచరణకు పొంతన ఉండడం లేదు. అనివార్యంగా రైతు రోడ్డెక్కితే కానీ ధాన్యంకొనుగోలు సమస్యలు తీరడం లేదు. ఆరుగాలం కష్టపడి పంట పండించడం కంటే ఆ పంటను అమ్ముకోవడానికి రైతు ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది.పంట పండించడానికే కాదు అమ్ముకోవడానికి కూడా రైతు పెట్టుబడి పెట్టవలసి వస్తోంది. ధాన్యం కొనుగోలు నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి. దళారీ వ్యవస్థ పూర్తిగా రద్దు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కల్లాల నుండే ధాన్యాన్ని సేకరిస్తున్నామని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు.మరి కల్లాల వద్ద రైతులు కన్నీళ్ల ఎందుకు పెట్టుకుంటున్నారు.దీనికి ప్రభుత్వంవైపు నుండి సమాధానంలేదు. కల్లాల నుండి ధాన్యం కొనుగోలు జరగడం లేదు. ఆ విధంగా జరిగితే నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతుల నుండి మిల్లర్లు డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు. రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లనవసరం లేదని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల మంత్రి చెబుతున్నారు. ధాన్యం రైస్ మిల్లుకు చేరిన తర్వాత రైతు భరోసా కేంద్రం అధికారి రైతుకు ఫోన్ చేసి మీ ధాన్యం ఫలానా మిల్లు దగ్గర ఉంది. ఆ మిల్లు యజమానితో మాట్లాడుకోమని చెబుతారు. తేమ శాతం, నూక శాతం ఎక్కువ ఉందని, బరువు తక్కువ ఉందని డబ్బులు చెల్లిస్తే కానీ ధాన్యాన్ని అన్లోడ్ చేయమని మిల్లర్లుచెప్పడంతో అనివార్యంగా రైతులు డబ్బులు కట్టాల్సివస్తోంది. లారీ మిల్లుకు చేరే నాటికి కొంత డీజిల్ ఖర్చు అవుతుంది.ఈ తగ్గిన డీజిల్ మేరకు మిల్లు వద్ద తూకంలో కొంత బరువు తగ్గుతుంది.ఆ పేరుతో కూడా రైతులను మోసగిస్తున్నారు. ఏ రైతైనా ప్రశ్నిస్తే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తరగాల్సిందే. ఒకసారి మిల్లుకు చేరిన ధాన్యం మరలా ఆన్‌లైన్ కావడానికి వారం, పదిరోజులు పడుతుంది. చేసేదిలేక గొడవ పడలేక మిల్లర్లకు రైతులు డబ్బులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రైతుకు మద్దతు ధర చెల్లించామని గొప్పగా చెబుతోంది. రైతు భరోసా కేంద్రం వద్ద తేమశాతం,నూకశాతం నిర్ణయిస్తున్నారు. ఆర్‌బికేలకు కేటాయించిన వేబ్రిడ్జి కాటాల వద్ద తూకం వేసి రైతులకు ట్రక్‌షీట్లు ఇస్తున్నారు. ట్రక్‌షీట్ ఇచ్చిన తర్వాత రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి అప్పగించినట్లే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్‌మిల్లు వద్దకు ధాన్యం చేరిన తర్వాత రైతుకు ఎటువంటి సంబంధంలేదు.మరి ఆచరణలో ప్రభుత్వ అధికారులు ఈ నిబంధన ఎందుకు అమలు చేయడం లేదు. ధాన్యం కల్లాల వద్దే నాణ్యతా ప్రమాణాలు చూసుకోవాలి తప్ప మిల్లుకు చేరిన తర్వాత ఇబ్బందులకు గురిచేయడం తగదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం



లేదు. ఆర్‌బికెల వద్ద ఉన్న తేమశాతం లెక్కింపు మిషన్లు రైస్ మిల్లుల వద్ద ఉన్నమిషన్లు ఒకేరకమైనవికావు.ఈ తేడాలు రాకుండా ఆర్‌బికే నిర్ణయించిన తేమశాతం, నూకశాతం,వేబ్రిడ్జి తూకం ఆధారంగానే మిల్లుల వద్ద ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలి. గన్నీ బ్యాగులు, లోడింగ్, రవాణా పేరుతో రూ.250లు రైతుకు లబ్ధి చేకూరుస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్న దాంట్లో పూర్తి వాస్తవం లేదు. గోనెసంచులు రైస్ మిల్లర్లు రైతు భరోసా కేంద్రాలకు అందిస్తున్నారు. ప్రభుత్వం మాకు ఎటువంటి అద్దె చెల్లించడం లేదని మిల్లర్లు చెబుతున్నారు. రైతులకు ఇస్తున్న గోనె సంచులలో దాదాపు 30 శాతం చినిగిన సంచులు ఇస్తున్నారు. వాటిని మరమ్మతులు కూడా చేయడం లేదు.చినిగిన గోనె సంచులలో పట్టిన ధాన్యం నేలపాలై రైతులు నష్టపోతున్నారు. క్వింటాకు హమాలీ ఛార్జీలు రూ.25 ఇస్తున్నారు. ధాన్యం సొమ్ములతోరైతుల ఖాతాలకు జమ చేస్తామని చెబుతున్నా ఆచరణలో పూర్తిగా రైతులకు చేరడంలేదు. రవాణాకు సంబంధించి క్వింటాకు రూ.50 లోపే ఖర్చవుతుంది. ఏ విధంగా చూసినా క్వింటాకు రూ.100 లోపే జిఎల్టి రూపంలో రైతుకు అందుతోంది.జిఎల్‌టి పేరుతో రూ.150లు ఎవరికి చేరుతున్నాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ధాన్యంకల్లాల వద్దకు చేరిన తర్వాత కొనుగోలు కేంద్రాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేయాల్సివస్తోంది. గోనెసంచులు అందుబాటులో ఉండవు. సంచులు ఇచ్చినా రవాణాకు లారీలు ఏర్పాటు చేయరు. వర్షాలు పడి ధాన్యం తడిచిపోతే నానా ఇబ్బందులు పడాల్సివస్తోంది. సామూహిక కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. సకాలంలో ధాన్యంకొనుగోలు చేయకపోవడంతో ఆ ధాన్యాన్నికాపాడుకోవడానికి రాత్రింబవళ్లు కాపలా కాయాల్సివస్తోంది.సరైనటార్పాలిన్లు రైతుకు అందుబాటులో లేవు. ఎరువుల సంచులతో కుట్టిన బరకాలనే వాడుతున్నారు. రైతు ధాన్యం అమ్మిన 21 రోజులలో నగదు బ్యాంకులలో జమచేస్తామని చెప్తున్నా ఆచరణలో నెల దాటిపోతుంది. ధాన్యం మిల్లుకు చేరి అన్లోడ్ అయిన తర్వాత వెంటనే ఆన్‌లైన్ కావడం లేదు. ఫలితంగా నగదు చెల్లించడం ఆలస్యం అవుతోంది.నవంబర్, డిసెంబర్ నెలలు తుఫాన్ల కాలం కావడంతో కొనుగోలు నిబంధన ప్రకారం ధాన్యం 17శాతం తేమ వచ్చే వరకు ఆరబెట్టడానికి రైతు చాలా ఇబ్బంది పడాల్సివస్తోంది. తేమ శాతం నిబంధనలు సడలించాలి. ధాన్యం అమ్మకాలు సందర్భంగా కౌలు రైతులు మరింతగా నలిగిపోతున్నారు. 80 శాతం ధాన్యం ఉత్పత్తి కౌలు రైతుల కష్టమే.పంట సాగుదారు హక్కుపత్రాలు ఇవ్వకపోవడంలో ఈ-క్రాప్‌లో భూ యజమానుల పేర్లనే నమోదు చేస్తున్నారు. యజమానుల పేరుతో ధాన్యం కొనుగోలు చేసి వారి బ్యాంకు అకౌంట్‌లకే నగదు జమ చేస్తున్నారు. కష్టపడి పంట పండించిన కౌలు రైతు పేరుతోధాన్యం కొనుగోలు చేయకపోవడం అన్యాయం. గతంలో వలె గ్రామ రెవెన్యూ అధికారి ధ్రువపత్రం ఆధారంగా కౌలు రైతులనుండి ధాన్యం కొనుగోలుచేయాలి. ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతులు, రైతు సంఘాలతో ప్రభుత్వం చర్చించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ నాయకులతో నియమించిన వ్యవసాయ సలహామండలి సభ్యులతో మాత్రమే మాట్లాడుతున్నారు. ఫలితంగా వాస్తవ సమస్యలు ప్రభుత్వం, అధికారుల దృష్టికి వెళ్లడం లేదు.ఖరీఫ్‌సాగుకు ఒకఎకరాకు సుమారుగారూ.38,700 వరకు ఖర్చుఅవుతుంది. కౌలు 13నుండి 16బస్తాల వరకు చెల్లిస్తున్నారు. ఖరీఫ్‌లో సరాసరి దిగుబడి 26 నుండి 28 క్వింటాళ్లకు వస్తోంది. కౌలు రైతుకు గడ్డి కూడా మిగలడం లేదు. కౌలుతో కలుపుకుని సరాసరి పెట్టుబడి రూ.63,255లు అవుతోంది. 28 క్వింటాళ్ల దిగుబడి వస్తే రూ.61,124లు ఆదాయం వస్తుంది. ఖరీఫ్‌లో నష్టాలు వచ్చినా రబీలో కాస్త మిగులుతుందని, అప్పులు పుడతాయని, పాడి పశువులకు కాస్త గడ్డి దొరుకుతుందని ఆశతో ప్రత్యామ్నాయ ఉపాధి లేక కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు.నష్టాలపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతుకు ఏమాత్రం సరిపోవు. వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ధాన్యం క్వింటాల్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మద్దతు ధరసాధారణ రకానికి రూ. 2,183 ఎగ్రేడ్‌కు రూ. 2,203గా ఉంది.సిపిఎం నాయకత్వంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.900వరకు బోనస్ ఇస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఒకపైసా కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రబడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధిపథకం పేరుతో రూ. 3వేలకోట్లు కేటాయిస్తోంది. ఈ పథకం ద్వారా ధాన్యానికి ఎంతో కొంత బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తేనే రైతు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది. ●

# మన విదేశాంగ విధాన పయనం ఎటువైపు?

డాక్టర్ కోలాహాలం రామ్‌కిశోర్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను వెంటనే నిలుపుదల చేసి సైన్యాలను యధాస్థానానికి మళ్లించాలని ప్రపంచ దేశాల పౌరులందరూ ముందుకు వచ్చి ప్రపంచ శాంతికై ప్లకార్డులతో, బ్యానర్లతో,నినాదాలతో ర్యాలీలు చేస్తున్నారు. గాజాలో పౌరుల హత్యలు దమనకాండకు తక్షణం ముగింపు పలకాలని అంతర్జాతీయ సమాజం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తుంది. ఇప్పటికే పాలస్తీనాలో మృతుల సంఖ్య 8000పై చిలుకు చేరింది.లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. స్త్రీలు, వృద్ధులు, పసిబిడ్డలు సహాయం కోసం ఆర్తనాధాలు చేస్తున్నారు. నిరాయుధులైన అమాయక ప్రజలపై, ప్రజలనివాస గృహాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై బాంబుదాడులు, మిస్సైళ్లను రాత్రింబవళ్లు ఎడతెరపి లేకుండా ప్రయోగిస్తున్నారు.మానవత్వం, కనికరంలేకుండా ముక్కుపచ్చలారని పసిపిల్లలపై ఈ అమానుష ప్రతీకారదాడులు చేయడం ఏమిటి?యుద్ధానికి కూడా ఒక నీతి,కట్టుబాటు, నియంత్రణలు లేవా? అంతర్జాతీయ యుద్ధ నియమాలు లేవా? యుద్ధ బాధితుల పునరావాసానికి అవకాశం లేదా? రెడ్‌క్రాస్ సహాయం, యూ.యన్.ఓ వైద్యసహకారం ఏమాత్రం చాలడంలేదు. ప్రజలకు తాగడానికి నీరు,దుస్తులు,ఆహారం పిల్లలకు పాలు, మందులు, కరెంట్, ఇంటర్‌నెట్ మొదలైనవి లభ్యంకావడంలేదు. సాధారణ పౌరులకు దాడుల నుండి రక్షణ లభించడం లేదు. కనీస కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగు ప్రదేశంలేదు. సుమారు 23 లక్షల మంది సాధారణ పౌరులు గాజా ఓపెన్ జైలులో నిర్బంధించబడి ఉన్నారు. అసహనంతో యువత 'హమాస్' రూపంలో తలెత్తింది.ఇదివరలో చేసిన అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ ఒప్పందాలను ఇజ్రాయిల్ ఏకపక్షంగా ఉల్లంఘించింది. తన సైనిక మదంతో రోజురోజుకు ఇజ్రాయిల్ సరిహద్దులు దాటి పాలస్తీనా భూభాగాలను ఆక్రమించుకుంటూ పాలస్తీనాప్రజలను రెండు వైపులా ఒకమూలకు నెట్టివేసింది.హమాస్ యువకులు ఉగ్రవాదులు అని ముద్ర వేసింది. హమాస్ ప్రజలు నిజానికి ఉగ్రవాదులు కారు. వారు పాలస్తీనా దేశభక్తులు. పాలస్తీనా భూభాగ హక్కులు, మానవ హక్కులు పరిరక్షణకు ప్రదర్శనకారులు పెద్దఎత్తున పిలుపునిచ్చారు. పాలస్తీనా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడా నికి తొలిప్రాధాన్యత ఇవ్వాలని నినాదాలు మారుమ్రోగాయి. టర్కీరాజధాని ఇస్తాంబుల్‌లో జరిగినర్యాలీలో వేలాది మంది స్త్రీ, పురుషులు, వృద్ధులు సైతం పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి అధ్యక్షుడు 'రిసెన్ తయ్యప్ ఎర్డోగన్' ప్రసంగిస్తూ ఇజ్రాయిల్‌ను దురాక్రమణదారు దేశంగా అభివర్ణించారు. హమాస్ ఇజ్రాయెల్ ప్రజలపై ఆకస్మిక దాడులను ఖండించారు. దానిని ప్రపంచంలో ఏదేశంలో కూడా, ఎవరు కూడా సమర్థించడంలేదు. అయితే తమదేశ విముక్తి కోసం తమ దేశ భూభాగాల విముక్తి స్వాతంత్ర్యంకోసం, పోరాటంచేసే హమాస్ యువకులను స్వాతంత్ర్య పోరాట యోధులుగా గుర్తించాలనీ, వారి చారిత్రక పోరాట చర్యలను ఉగ్రవాదంతో ముడిపెట్టరాదనీ, ఆయన విజ్ఞప్తి చేశారు. హమాస్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించడం సరికాదన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో హెబ్రోన్‌తోపాటు యూరోప్‌లోని కోపెన్‌హాగన్, రోమ్ స్టాక్ హోమ్,ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దఎత్తున ర్యాలీలు జరిగాయి. ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. పారిస్‌లో అక్కడి ప్రభుత్వం ప్రదర్శనలపై నిషేధం విధించినప్పటికీ వేలాది మంది ప్రజలు క్యాండిల్ ర్యాలీలతో రోడ్డుపై కొచ్చి గాజాలో యుద్ధ విరమణపై మొత్తంగా పాలస్తీన విమోచనకు తమ మద్దతును తెలుపుతూ, నిరసన ప్రదర్శనలుచేశారు.అయితే మనదేశంలో పెద్దగా స్పందన లేదు ప్రధాని మోడీ హమాస్ దాడిని ఖండించి ఇజ్రాయిల్‌కు తన పూర్తిమద్దతు ప్రకటించారు. మనదేశం ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటున్నా అలీనదేశాలకు లీడర్‌షిప్ వహించిన దేశంగా పేరుపొందినా,శాంతికాముక దేశంగా ప్రసిద్ధిగాంచినా, నెహ్రూకాలం నుండి వాజ్‌పాయ్ వరకు పాలస్తీనా విమోచనకు,వారి స్వాతంత్ర్య పోరాటానికి మనదేశం మద్దతు పలికింది. ఇజ్రాయెల్ సైనిక దురాక్రమణ చర్యలను మొదటి నుండి మన దేశం ఖండించింది. ఇప్పుడు మనదేశం ఇజ్రాయెల్, అమెరికా, యూరప్ దేశాలతో మనదేశం వర్తక వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా తన విదేశాంగ విధానాన్ని సంపూర్ణంగా మార్చివేసిందా? మనదేశ పూర్వ ఆశయాలకు,లక్ష్యాలకు, ఆదర్శాలకు తిలోదకాలు ఇచ్చిందా? అమెరికా, యూరప్ దేశాల నాటోకూటమి పంచన చేరిందా? మనదేశ పౌరులకు ప్రపంచ దేశాలకు ఇంకా స్పష్టత రాలేదు. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితి సాధారణసభ ఓ తీర్మానాన్ని ఆమోదించింది.ఈ తీర్మానానికి అనుకూలంగా 120దేశాలు ఓటువేశాయి. కేవలం వ్యతిరేకంగా 14 దేశాలు మాత్రమే ఓటు వేశాయి.మన భారతదేశంతో సహా 45 దేశాలు మాత్రంఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. ఐక్యరాజ్యసమితిలో భారత వైఖరిని ప్రతిపక్ష పార్టీలు మానవతావాదులందరూ ముక్తకంఠంతో ఖండించారు.●

# రాజకీయ అవినీతిని అరికట్టలేమా?

కోట దామోదర్

తరాలు మారినా పేదోడి తలరాత మారడం లేదన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ప్రభుత్వ వైఫల్యమా లేదా ప్రజల వైఫల్యమా అనేది అతికొద్ది మందికి తెలిసిన విషయం.నీతి,నిజాయితీ, న్యాయం పట్ల నిబద్ధత ఉన్న వారిని ఎన్నుకోకుండా, డబ్బులు ఇచ్చిన వారినే ఎన్నుకోవడమే దీనంతటికి కారణం. దీన్ని బట్టి మనం గమనించవలసిన విషయమేమిటంటే ప్రజలు అభివృద్ధి కోరుతున్నారా! అవినీతి కోరుతున్నారనేది అర్థం కానీ ప్రశ్నగా మారింది. ప్రజలు అభివృద్ధి కోరుకున్నట్లయితే అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలి. అవినీతి కోరుకున్నట్లయితే అవినీతిపరుడైన నాయకున్ని ఎన్నుకోవాలి. ఈ రోజుల్లో అన్ని పార్టీలు డబ్బులు పంచడం మామూలే. అయితే ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అనేది ఆలోచించవలసిన ప్రశ్న. డబ్బులు ఎక్కువ ఇచ్చే వాడికా లేదా డబ్బులు తక్కువ ఇచ్చేవాడికా లేదా అభివృద్ధి చేయగలిగే సత్తా ఉన్న నాయకుడికి వేయాలనేది ప్రజల నిర్ణయం. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లుగా ఓటు వేసే సమయంలోనే సరైన నిర్ణయంతీసుకోవాలి. సరైన నాయకున్ని ఎన్నుకోవాలంటే ప్రజల్లో ఓటుహక్కు ప్రాధాన్యత అవగాహన తప్పనిసరి. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలు సంతోషంగా ఓటు వినియోగించడానికి ముందడుగు వేసేవారు. ఇచ్చిన హామీలు నెరవేరుతాయని నిరుపేదలకు చేయూత అందుతుందని, ఎన్నికల సమయంలోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనే కలలు కంటారు. అప్పట్లో నాయకులు ఇచ్చే హామీలు నమ్మదగినవిగా ఉండేవి. అందులో కొంతైనా హామీలు నెరవేరేవి. కానీ నేడు రాజకీయ నాయకులిచ్చే హామీలు అమలు అవుతాయనేది పై నున్న దేవుడికే తెలియాలి. హామీలిచ్చిన నాయకుడికి తెలియాలి. అంత నమ్మశక్యంగా ఉంటాయనేది ప్రతి ఓటరుకు తెలిసిందే. ఒక పార్టీ తాము గెలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువ చేస్తామని, ఇంకో పార్టీ మేలు అధికారంలోకి వస్తే అంతకంటే తక్కువకు ఇస్తామని హామీలిస్తున్నారు. అది సాధ్యమయ్యే పనేనా అనేది ఓటరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో జనాలు అయోమయం అవడమేతప్ప అవసరానికి ఒక పథకం కూడా పేదోడికి అందదు. నిత్యావసర వస్తువుల ధరలు మండుతూనే ఉంటాయి. ధరలు పెరగడానికి కారణాలు వెతుకుతూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ప్రయోజనం ఉండదు. అది నాయకుల కనికట్టు మంత్రం. ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఉపయోగపడే ఉపన్యాసం ఒకటి ఉండదు. ఇది జగమెరిగిన సత్యం. ఓట్లు దగ్గర పడ్డాక జనాలలోవ్యతిరేకత రాకుండా ఉండడం కోసం నిత్య అవసర వస్తువుల ధరలు తగ్గించి ఎన్నికలు అయినాక అంతకంత పెంచడం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. అంతేకాకుండా ఓట్లకు ప్రతిగ్రామంలో మద్యం ఏరులైపారుతుంది. తాగనివాడికి కూడా తాగడం నేర్పుతారు. ఫ్రీగానే వస్తుంది కదా అలా మద్యానికి అలవాటు చేసి ఓట్లయినాక మద్యం రేట్లు పెంచుతారు. తాగుడుకు బానిసైన వారు అప్పుచేసి అయినా తాగుతారు. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తారు. ఇది నాయకులకు తెలుసు. మందు ఫ్రీగా పోస్తే మళ్లీ ప్రభుత్వానికి తిరిగి డబ్బులు వస్తాయని, ఓట్లేసే జనాలు ఎర్రిపప్పలు అనుకుంటారేమోగాని జనాలు తిరగబడితే అదేలా ఉంటుందో సంగతి నాయకులు ఎరుగరు. ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, ఉచిత రేషన్ లాంటి పథకాలు ప్రజలకు అవసరం.అంతేగాని పెన్షన్ పథకాలు పెట్టి సోమరిపోతులను చేస్తున్నారు.ఏ పని చేయక అనారోగ్యానికి గురవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తుండగా నాయకులు నటన అత్యంత అద్భుతంగా ఉంటాయి. నిజ జీవితంలో సినిమా నటుడు కూడా నటించనిది నాయకులు నటించి నటనలో జీవిస్తారు.ప్రజలు అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకుంటే నిరుపేదలకు న్యాయం జరుగుతుందనేది ముమ్మాటికీ నిజం.నిజాయతీ గల నాయకుడిని ఎన్నుకోవడం ఎలా అనేది ప్రజలకు పెద్దసవాలే. నిజాయితీ నాయకుడిని గుర్తించడం ఎలా? ఇలాఎన్నో ప్రశ్నలు ఓటరు మదిలో ఉన్నాయి. ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ప్రజాధనం వృధా చేయడం వల్ల రానున్న రోజుల్లో పేదలు తినడానికి తిండి లేని పరిస్థితి చూడాల్సివస్తోంది. ఎన్నికల్లో డబ్బు ప్రభావం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉండాలి. సోషల్‌మీడియా ప్రచారాలు కూడా చాలా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేలా ఎన్నికల సమయానికి ఒక నెల ముందే మద్యాన్ని నిషేధించాలి. మనీలాండరింగ్‌ను అరికట్టేందుకు ఎన్నికల సంఘం వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించాలి. ప్రజాప్రతినిధుల నేరచరిత్ర ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చడమే కాకుండా ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. అప్పుడే ఓటరుసరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశముంది.అంతే కాకుండా అభ్యర్థి గెలిచిన తర్వాత అవినీతికి పాల్పడినట్లయితే ఆ సమయంలో ఓటరు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులు బాటు కల్పించాలి.ప్రస్తుతం కొన్నిదేశాల్లో రీకాల్ సిస్టమ్ అమలులో ఉంది.ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ఇలాంటి చట్టాల కోసం యువత కృషి చేయాలి. 90 శాతం నాయకులు అవినీతిపరులు అయితే 10శాతం మంది నిజాయితీగల నాయకులు అనిచెప్పవచ్చు. ఈరోజుల్లో ఒకసారిఎమ్మెల్యే అయితేనే తరాలకు సరిపడా సంపాదన వెనకేసుకుంటున్నారు. సమాజంలో మార్పు రావాలంటే సమస్యపై పోరాడే నాయకులు రావాలి. అప్పుడే పేదలకు సరైన సంక్షేమ పథకాలు అందుతాయి. ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి. ●

# ప్రజావాక్కు

## ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ,ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన ఆర్జిత సెలవులను నగదు, జిపిఎఫ్, ప్రయాణ భత్యాలు, వైద్యఖర్చుల బిల్లులు, గ్రాట్యుటీ, 11వ పీఆర్సీ, డిఏ తదితర బకాయిలను విడుదల చేయాలి. బిలుల్లన్నీ పెండింగ్లో ఉండడంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఉద్యోగులు తమ పిల్లల చదువు కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం, గృహ నిర్మాణం కోసం,ఆస్పత్రుల ఖర్చుల కోసం తాము దాచుకున్న భవిష్య నిధిలోన్లు సకాలంలో రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అవసరాల కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. జిపిఎఫ్, పిఎఫ్ బిల్లులు రాకపోవడంతో పిల్లల పెళ్లిళ్లు వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగుల బకాయిలన్నీ సెప్టెంబరులో చెల్లిస్తామని చెప్పినా అమలుకాలేదు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## ఎన్నిల బాండ్లు

ఎన్నికల బాండ్ల విధానంలో తప్పొప్పులపై ఐదుగురు సుప్రీం న్యాయమూర్తుల బెంచ్ వాదనలు వింటోంది. ఐదేళ్ల క్రితం మొదలైన ఈ విధానం అనతికాలంలోనే ఎన్నికల ఫండింగ్‌లో కీలకంగా మారింది. పార్టీలకు వచ్చే నిధుల్లో అరవై శాతం ఇదే మార్గాన వస్తుండడం విశేషం. అనుకున్నట్టుగానే వచ్చే నిధుల్లో 56 శాతం అంటే మిగతా పార్టీకు వచ్చే నిధులకన్నా ఎక్కువ శాతంఅధికార పార్టీకే దక్కుతున్నాయి.ఈ విధానంలో ఎవరైనా సంస్థలు,వ్యక్తులు తమపేర్లు వెల్లడించకుండా స్టేట్ బ్యాంకులో డబ్బు చెల్లించి బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీకి డొనేట్ చేయవచ్చు. ఆపార్టీ వాటిని డబ్బుగా మార్చి ఎన్నికలకైనా, ఇతర సంబంధిత అవసరాలకైనా వాడుకోవచ్చు. ఇంతకు ముందు అలా డబ్బు రూపంలో అయితే డొనేట్ చేయడానికి ఆ సంస్థ లాభాల్లో 7.5 శాతం మించకుండా ఉండాలన్న నియమం ఉండేది. ఈ విధానంలో అలాంటిదేమీ లేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కూలీల కొరత

ఎన్నికల ప్రచార ప్రభావం వ్యవసాయ పనులపై పడింది. రాజకీయ పార్టీలు గ్రామాలలో ప్రచారం ఉదయం, సాయంత్రం నిర్వహించితే వ్యవసాయ కూలీల సమయం వృధా కాదు. వ్యవసాయపనులకు కూడా ఎలాంటి ఇబ్బందిఉండదు. మధ్యాహ్నం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం వలన వ్యవసాయ పనులకు కొరత ఏర్పడుతుంది. కూలీలు దొరకడం లేదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## భగ్గుమంటున్న ఉల్లిధరలు

ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి ధర అమాంతం పెరుగుతూ ఉంది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పెరిగిన ఉల్లి ధరలకు జనం గగ్గోలు పెడుతున్నారు. ఉల్లిపంట దిగుబడి లేకపోవడంపక్కరాష్ట్రాల నుండి రాకపోవడంవల్ల ఇక్కడ వ్యాపారస్తులు అమాంతం ధరలు పెంచేశారు. మొన్నటి దాకా కిలోకి 40 రూపాయల ధర ఉన్న ఉల్లి నేడు అమాంతం 80 రూపాయలవరకు పెరిగింది. రాబోయే రోజుల్లో 150రూపాయల వరకుకూడాపెరుగుతుందనిఅంటున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఉల్లిధరలు తగ్గించే విధంగా ప్రయత్నాలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మార్గదర్శకాలు అమలు చేయాలి

నేరాలు చేసి కారగారాల్లో కొన్ని సంవత్సరాల తరబడి శిక్షను అనుభవిస్తూ ఆర్థిక ఇబ్బందులతో జరిమానా చెల్లించలేక, బెయిల్‌కు పూచీకత్తు సమర్పించుకోలేక జైళ్లలో మగ్గిపోతున్నవారు కొన్ని వేలమంది ఉన్నారు.ఇలాంటి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి నిధులను కూడా సిద్ధం చేసి విడుదల చేయడానికి కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాల్లోని జైళ్లల్లో ఉంటున్న ఖైదీల వివరాలు తెలియచేయాలనీ అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. దీని కోసంఅన్ని జిల్లాస్థాయిల్లో సాధికార కమిటీలను త్వరగా ఏర్పాటుచేసి అర్హులైన ఖైదీలను గుర్తించి వారి వివరాలను సిద్ధం చేసి పంపించమని కోరింది. కావునా కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలను దేశంలోని అన్నిరాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారుల వీలైనంత తొందరగా జాబితాను రూపొందించి ఇందుకు సంబంధించినమార్గదర్శకాలను పాటించి ఖైదీలవిడుదలకు సహకరించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసికఒత్తిడిని తగ్గించివారిలో ఏకాగ్రత, చొరవ, ఆత్మవిశ్వాసం,పోటీతత్వం పెంపొందించడానికిపాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీదేశంలో ప్రస్తుతమున్న విద్యా వ్యవస్థల్లోఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరగవుతూ వస్తున్నాయి.మనదేశంలో 62శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలులేవు. అలాగే 52 శాతానికి పైగా ప్రైవేట్ స్కూళ్లలోను ఇదే దుస్థితి నెలకొంది. ఆటపాటలతో కూడిన చదువులు ప్రగతికి మెట్లుగా బాసిస్తాయి. కావునా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలాలను ఏర్పాటు చేసి అవసరమైన క్రీడా పరికరాలను అందచేయాలి. అప్పుడు విద్యార్థులందరూ చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తారు.

-చింతల ప్రశాంత్, జనగామ జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దాడులు ఆపితే హమాస్ రెచ్చిపోవచ్చు!

## అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ వ్యాఖ్య



**అమ్మాన్, నవంబరు 5:** గాజాలో ఇజ్రాయెల్ దాడులపై అరబ్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తే హమాస్ మరింత శక్తిని కూడగట్టుకుని దాడులకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడుల్లో సామాన్య పౌరుల మరణాలు పెరిగిపోతున్నాయని అరబ్ దేశాలు తెలిపాయి. వెంటనే ఇరువైపులా దాడులను విరమించుకోవాలని పిలుపునిచ్చాయి. అమెరికా విదేశాంగ మంత్రి అంటోని బ్లింకెన్‌తో భేటీ సందర్భంగా శనివారం వారు తమ ఆందోళనలను ఆయన ముందుంచారు. అయితే, కాల్పుల విరమణ వల్ల హమాస్‌కు పైచేయి లభిస్తుందని బ్లింకెన్ వివరించారు. వారు తిరిగి శక్తిని కూడగట్టుకుని మరింత తీవ్రమైన దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దౌత్యవేత్తలతో పాటు పాలస్తీనా అథారిటీ అధికారితో బ్లింకెన్ చర్చలు జరిపారు.

ఆత్మరక్షణ కోసమే గాజాలో దాడులు చేస్తున్నట్లుగా చెబుతున్న ఇజ్రాయెల్ వాదనను అంగీకరించలేమని ఈజిప్టు ప్రతినిధి అన్నారు. గాజాలోని పాలస్తీనా వాసులకు సామూహిక శిక్ష విధిస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. దీన్ని చట్టబద్ధ ఆత్మరక్షణగా పేర్కొనలేమని తెలిపారు. అయితే, బ్లింకెన్ మాత్రం తన వాదనను బలంగా వినిపించారు. గత నెల 7న హమాస్ జరిపిన హేయమైన దాడికి ఆత్మరక్షణగా ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలు వారి హక్కు అని పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణ వల్ల వారి హక్కుకు భంగం కలిగించడమే అవుతుందని అరబ్ దేశాల దౌత్యవేత్తల సమక్షంలో బ్లింకెన్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ఆత్మరక్షణ హక్కుపై తమ మద్దతులో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. అయితే, మానవతా సాయం దృష్ట్యా ఇజ్రాయెల్ సైనిక చర్యలను తాత్కాలికంగా నిలిపివేయాలనే ప్రతిపాదనపై మాత్రం తాము సానుకూలంగా ఉన్నామన్నారు. తద్వారా గాజాలోకి పౌరులకు అవసరమైన సామగ్రి చేరేందుకు, విదేశీయులు ఈజిప్టుకి వచ్చేందుకు అవకాశం లభిస్తుందని ఆకాక్షించారు.

ఇజ్రాయెల్ మాత్రం దాడుల తాత్కాలిక నిలిపివేతకు కూడా సుముఖంగా లేనట్లు స్పష్టమవుతోంది. ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఈ విషయాన్ని శుక్రవారం స్పష్టం చేశారు. బందీలుగా చేసుకున్న తమ పౌరులను హమాస్ విడిచిపెట్టే వరకు దాడులను ఆపేది లేదని తేల్చి చెప్పారు. గాజాలో సామాన్యుల మరణాల పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఓ వర్గం నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో దాడుల తాత్కాలిక నిలిపివేత వల్ల దీన్ని కొంతవరకు చల్లార్చే అవకాశం ఉందని అమెరికా భావిస్తున్నట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. అదే సమయంలో హమాస్ శక్తిని కూడగట్టుకునే ప్రమాదమూ ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నాయని స్పష్టం చేశారు.



# నేపాల్‌లో మరోసారి భూకంపం

## అయోధ్యలోనూ కంపించిన భూమి

**కఠ్మాండు, నవంబరు 5:** హిమాలయ దేశం నేపాల్‌లో వరుస భూకంపాలతో వణికిపోతున్నది. ఆదివారం తెల్లవారు ఝామున మరోసారి భూప్రకంపనలు వచ్చాయి. ఉదయం 4.38 గంటలకు రాజధాని కఠ్మాండులో భూమి కంపించింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. కఠ్మాండుకు 169 కిలోమీటర్ల దూరంలో భూకంపకేంద్రం ఉందనిపేర్కొంది. అంతకు ముందు భారత్‌లోని అయోధ్యలో కూడా భూమి కంపించింది. ఆదివారం వేకువజామున 1.07 గంటలకు భూకంపం వచ్చింది. దీని తీవ్రత 3.6గా నమోదయిందని ఎన్‌సిఎస్ తెలిపింది.



### ఆదాచేసిన సొమ్ముతో

# గరీబ్ కల్యాణ్ అన్నయోజన

## - ప్రధాని మోడీ

**భోపాల్, నవంబరు 5:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇద్దరు తమకుమారులకు ప్రాధాన్యం కల్పించేందుకు పార్టీలో ఆధిపత్యం కోసం ఒకరితో ఒకరు పోటీపడుతున్నారని ప్రధాని మోడీ విమర్శించారు. స్కామ్‌లు చేయకుండా ఆదా చేసిన నగదుతోనే గరీబ్ కల్యాణ్ అన్న యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సుమారు ఆరు దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాకే గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటయిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లోని సివ్‌ని జిల్లాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో లక్షల కోట్ల రూపాయల స్కామ్‌లు జరిగాయి. కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక అలాంటివి జరగలేదు. అలా ఆదా చేసిన నగదుతోనే భారత్‌లోని 80 కోట్ల మంది పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత రేషన్ అందిస్తున్నాం. నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. కరోనా సమయంలో అన్ని మూతపడితే పేదవారు తమ పిల్లలకు ఆహారం ఎలా పెడతారని ఆలోచించా. వారి కోసం ఉచిత రేషన్ అందించాలని నిర్ణయించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ప్రారంభించాం. దీని ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు ఆహారం అందివ్వగలుగుతున్నారు. దీన్ని మరో ఐదేళ్లపాటు కొనసాగిస్తాం అని ప్రధాని తెలిపారు.

# గాజాపై అణుబాంబు ప్రయోగించం

## మంత్రి వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



**ఇజ్రాయెల్, నవంబరు 5:** గాజాపై కొనసాగుతున్న యుద్ధంలో అణుబాంబును వదలడం తమ వద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని ఇజ్రాయెల్ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. గాజాపై ప్రతిదాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అయినప్పటికీ హమాస్ ఉగ్రవాదులను అంతంచేసే వరకు తమ పోరు కొనసాగుతుందని ఇజ్రాయెల్ స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ మంత్రి తాజా చేసిన వ్యాఖ్యలు మరింత కలవరపెట్టాయి. గాజాపై కొనసాగుతోన్న యుద్ధంలో అణుబాంబును ప్రయోగించడం కూడా తమవద్ద ఉన్న అవకాశాల్లో ఒకటని పేర్కొనడం చర్చనీయాంశమైంది. అయితే, దీనిపై ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తక్షణమే స్పందిస్తూ.. మంత్రి చెప్పిన మాటలు వాస్తవదూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నామన్నారు.

'గాజాపై జరుగుతోన్న యుద్ధంలో అణ్వాయుధాన్ని వినియోగించడం కూడా మా వద్ద ఉన్న ఒక ఆప్షన్. అక్కడ సామాన్యులు ఎవరూ లేరు. గాజాకు మానవతా సాయం అందించడం ఓ వైఫల్యమే అవుతుంది' అని స్థానిక రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇజ్రాయెల్ మంత్రి అమిచాయ్ ఎలియాహు పేర్కొన్నారు. అయితే మంత్రి వ్యాఖ్యలపై ప్రధాని నెతన్యాహు తక్షణమే స్పందించారు. ఎలియాహు వ్యాఖ్యలు వాస్తవ దూరమన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇజ్రాయెల్, ఐడిఎఫ్‌లు నడుచుకుంటున్నాయన్నారు. విజయం సాధించే వరకు గాజాపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రిని ప్రభుత్వ సమావేశాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

**2,500 స్థావరాలపై దాడి**

గాజాపై దాడులు ఉధృతం చేసిన ఇజ్రాయెల్ సేనలు అనేక హమాస్ అనుమానాస్పద భవనాలను నేల మట్టంచేస్తోంది. ఈక్రమంలో భూతల దాడులు మొదలుపెట్టనప్పటి నుంచి ఇప్పటివరకు 2,500 స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం వెల్లడించింది. హమాస్ ఉగ్రవాదులను తుదముట్టించే వరకు ఈ ముఖాముఖి పోరును కొనసాగిస్తామని, ఉగ్రవాదస్థావరాలు, వారి మౌలిక సదుపాయాలను నాశనం చేస్తామని స్పష్టం చేసింది.

# గాజాలో కాల్పుల విరమణ చేపట్టాలి

## కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఇజ్రాయెల్, హమాస్ వార్ నేపథ్యంలో గాజాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. గాజాలోని అల్ షిఫా ఆసుపత్రి బయట అంబులెన్స్‌పై ఇజ్రాయెల్ సేనల దాడిని ప్రస్తావిస్తూ ఈ ఘటన భయానకమని, సిగ్గుచేటని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. 5,000 మంది చిన్నారులు సహా 10,000 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది తమ కుటుంబాలతో సంబంధాలు కోల్పోయారని, ఆసుపత్రులు, అంబులెన్స్‌లపైనా బాంబుల వర్షం కురిపించారని ట్విటర్ వేదికగా ఆమె రాసుకొచ్చారు. శరణార్థ శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు సాగిస్తున్నారని, పాలస్తీనా మారణ హోమానికి స్వేచ్ఛా ప్రపంచానికి ప్రతినిధులమని చెప్పుకునే నేతలు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ పాటించేలా అంతర్జాతీయ సమాజం పూనుకోవాలని ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. కాగా గాజా సిటీలోని అల్ షిఫా ఆసుపత్రి వెలుపల అంబులెన్స్‌పై దాడికి తామే బాధ్యత వహిస్తామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, పలువురికి గాయాలయ్యాయి. హమాస్ ఈ అంబులెన్స్‌ను ఉపయోగించడం వలనే తాము దాన్ని టార్గెట్ చేశామని ఐడిఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది.

# క్రిమియాలోని షిప్‌యార్డ్‌పై ఉక్రెయిన్ దాడి

## అత్యాధునిక నౌక ధ్వంసం



**మాస్కో, నవంబరు 5:** ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధంలో రష్యాకు మరో భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. మాస్కో కొన్ని నెలల క్రితమే నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అత్యాధునిక యుద్ధనౌకపై ఉక్రెయిన్ క్షిపణి దాడి చేసింది. రష్యా ఆధీనంలోని క్రిమియాలోని కెర్చ్ పోర్ట్ సిటీపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఒక్కసారిగా 15 క్షిపణులను ప్రయోగించింది. వీటిల్లో 13 క్షిపణులను రష్యా కూల్చేయగా మిగిలినవి లక్ష్యాలను ఛేదించాయి. దీంతో రష్యాకు చెందిన ఓ అత్యాధునిక నౌక ధ్వంసమైనట్లు సమాచారం. ఈ నౌకలో కిల్బిర్ క్షిపణులు ఉన్నట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకొలా ఒలెస్చుక్ వెల్లడించారు. దాదాపు 20 నెలలుగా చేస్తున్న యుద్ధంలో రష్యా వందల క్షిపణులను ఉక్రెయిన్‌పైప్రయోగించింది. 'మరో నౌక మాస్కోవా బాట పట్టింది' అని మైకొలా ఒలెస్చుక్ వ్యాఖ్యానించారు. గతేడాది ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాలు చేసిన క్షిపణి దాడిలో మాస్కోవా అనే భారీ యుద్ధనౌక మునిగిపోయిన విషయం తెలిసిందే.

తాజా దాడిలో రష్యా క్రూజ్ మిసైల్ కార్నియర్ అస్కోల్డ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొన్ని ఉక్రెయిన్ టెలిగ్రామ్ చానల్స్ వెల్లడించాయి. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. ఈ యేడాది సెప్టెంబరులో ఉక్రెయిన్‌కు చెందిన కొన్ని లక్ష్యాలపై అస్కోల్డ్ దాడులు చేసింది. ఈ నౌకపై కిల్బిర్ మిసైల్ సిస్టమ్, పింట్‌సర్ మీడియం రేంజి మిసైల్ వ్యవస్థ, యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ శతఘ్ని వ్యవస్థలను అమర్చారు.




# హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో వీడని ఉత్కంఠ

## దుండగుడితో చర్చలకు యత్నం

**బెర్లిన్, నవంబరు 5:** జర్మనీలోని హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉత్కంఠ పరిస్థితి కొనసాగుతోంది. ఓ దుండగుడు ఆదివారం తెల్లవారుఝామున 2 గంటల సమయంలో కారు సాయంతో విమానాశ్రయంలోకి దూసుకెళ్లాడు. భద్రతా సిబ్బందిని దాటుకుని ఎయిర్‌పోర్టులోకి చొరబడి తుపాకీతో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఆపై ఇంధనం నింపిన సీసాలకు నిప్పంటించి గాల్లోకి విసిరాడు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత దుండగుడు కారును ఓ విమానం కింద పార్క్ చేశాడు. ఈ ఘటన జరిగిన సుమారు 12 గంటలు గడుస్తున్నా అతడితో చర్చలు జరిపేందుకు ఇంకా హాంబర్గ్ పోలీసులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాశ్రయంలోకి ప్రవేశించడం పోలీసులకు సాధ్యం కాలేదు. కుటుంబ వివాదం కారణంగానే దుండగుడు ఇలా ప్రవర్తించినట్లు తెలిసింది. తన కుమార్తెను అపహరించుకుపోయాడంటూ అతడి భార్య పోలీసులకు ఫోన్ చేసి చెప్పింది. ఆమె బాలికతో కలిసి స్టేజ్‌లో ఉండగా బెక్స్టెహుడ్ నుంచి వచ్చిన నిందితుడు చిన్నారిని బలవంతంగా లాక్కునిపోయాడని జర్మన్ వార్తాసంస్థ పేర్కొంది. దీంతో హాంబర్గ్ ఎయిర్‌పోర్టులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నిందితుడి వద్ద 4 ఏళ్ల వయసున్న కుమార్తె కూడా ఉండటంతో పోలీసు అధికారులు దూకుడు ప్రదర్శించలేకపోతున్నారు.

చర్చలద్వారా అతడి చెరలో ఉన్న బాలికను విడిపించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం మానసిక నిపుణుల సాయం కూడా తీసుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం, ఇతర విమానాలను అధికారులు అక్కడి నుంచి తరలించారు. టెర్మినల్ నుంచి ప్రయాణికులను పూర్తిగా ఖాళీ చేయించారు. ఈ పరిణామంతో సుమారు 3 వేల మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. 60 విమానాల రాకపోకలను ముందు జాగ్రత్తగా రద్దు చేశారు.

### కర్ణాటకలో ప్రభుత్వ అధికారి

# దారుణ హత్య

**బెంగళూరు, నవంబరు 5:** కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ ప్రభుత్వ అధికారిణిని ఆమె ఇంట్లోనే హత్య చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రతిమ అనే 37 యేళ్ల మహిళ బెంగళూరులో మైన్స్ అండ్ ఎర్త్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇక ప్రతిమ బెంగళూరులోని సుబ్రమ్మణ్య పూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఉన్న దొడ్డకలసంద్ర లోని గోకుల అపార్ట్‌మెంట్‌లో ఒక్కరే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలోనే రోజు లాగే ఆఫీసుకు వెళ్లిన ప్రతిమ శనివారం రాత్రి8గంటలకు ఇంటికివచ్చింది. ప్రతిమను కారులో ఆఫీస్ నుంచి ఇంటికి తీసుకువచ్చిన డ్రైవర్ ఇంటి వద్ద దింపేసి వెళ్లి పోయాడు. ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లిన ప్రతిమ ఇక బయటికి రాలేదు. అయితే అర్ధరాత్రి వేల గుర్తుతెలియని వ్యక్తులు ప్రతిమ ఇంట్లోకి ప్రవేశించి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఉదయం అయినా ఆమె ఇంట్లో నుంచి బయటికి రాలేదు. ఈ క్రమంలోనే ప్రతిమ సోదరుడు ఆమెకు ఫోన్ చేశాడు అయితే ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రతిమ ఫోన్ ఎత్తకపోవడంతో అతడు ప్రతిమ ఇంటికి వెళ్లాడు. అప్పుడే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇంటికి వెళ్లి ప్రతిమ సోదరుడు చూడగా ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. దీంతో ఆమె చనిపోయినట్లు గుర్తించారు. ప్రతిమ దారుణ హత్యకు గురి కావడంతో ఆమె సోదరుడు విషయాన్ని పోలీసులకు చేర వేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. అయితే సంఘటనా స్థలంలో వారికిఎలాంటి ఆధారాలు దొరక లేదు. దీంతో ప్రతిమకు బాగా తెలిసినవారే హత్యను చేసిఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# తీవ్రస్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## మెదడుపై దుష్ప్రభావాలుంటాయంటున్న వైద్యులు



**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశ రాజధాని నగరం ఢిల్లీలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలిలో నాణ్యత తగ్గిపోవడంతో అక్కడి ప్రాథమిక పాఠశాలలకు ఈ నెల 10 వరకు సెలవులు పొడిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వాయు కాలుష్యం వల్ల దుష్ప్రభావాలపై వైద్యులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. గాలి కాలుష్య ప్రభావం కేవలం ఊపిరితిత్తులపైనే కాకుండా శరీరంలోని ఇతర ముఖ్య అవయవాలపైనా చూపుతుందని చెబుతున్నారు. వయస్సులో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి గుండె, మెదడు ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నగరవాసుల్లో తలనొప్పి, ఆందోళన, చిరాకు, గందరగోళం తదితర కేసులు అకస్మాత్తుగా పెరిగాయని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణుల్లో ఈ సమస్యలు పెరుగుతున్నట్లు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి పల్మనరీ మెడిసిన్ విభాగాధిపతి తెలిపారు. గాలిలో నైట్రోజన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ స్థాయిలు పెరగడంతో అవి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు.

నార్త్ కరోలినాలో పాఠశాలకు వెళ్లే చిన్నారుల్లో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం గాలిలో నాణ్యత సూచీ పిల్లల గణిత సామర్థ్యాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని తేలినట్లు ఆయన వెల్లడించారు. అందువల్ల ఈ విషపూరిత గాలికి దూరంగా ఉండటమే ఏకైక మార్గమని సూచించారు. మరీ ముఖ్యంగా ఇలాంటి పరిస్థితుల నుంచి చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆస్తమా, శ్వాస, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఇళ్లలోనే ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఢిల్లీ వాయు కాలుష్య పరిస్థితిపై ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా స్పందించారు. వాయు కాలుష్యం బ్రెయిన్ స్ట్రోక్, డెమెన్షియా వంటి మానసిక సంబంధమైన ముప్పును పెంచుతుందని పలు అధ్యయనాలు పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. మనుషుల్లో ముఖ్యమైన అవయవాల పనితీరును దెబ్బతీసే ఈ ప్రమాదకర కాలుష్య స్థాయిలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకోవాలన్నారు. ప్రతి శీతాకాలంలో వాయు నాణ్యత క్షీణిస్తోందని, దీనిపై పెద్ద ఎత్తు న చర్చలు జరుగుతున్నా నిర్దిష్టమైన చర్యలు ఉండటంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 50 శాతం కన్నా ఎక్కువ రోజుల్లో గాలి నాణ్యత ఆమోదయోగ్యం కాని రేంజ్‌లో కొనసాగుతోందని గణాంకాలు పేర్కొంటున్నాయన్నారు. తద్వారా ప్రజలు హానికరమైన వాయువుల ప్రభావానికి గురవుతారని ఆందోళన వ్యక్తంచేశారు.

ఇది శీతాకాలంలో మరింత తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడం కష్టంగా మారడం, గొంతులో ఇన్ఫెక్షన్, ఛాతీ బిగువుగా మయారడం, ఆందోళన, గందరగోళం, చిరాకు పెరగడం వంటి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వాయు కాలుష్యం చాలా పెద్ద సంక్షోభమని, దీన్ని తక్షణమే తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

### నిజ్జర్ హత్య దర్యాప్తును

# తారుమారు చేస్తున్నారు

## భారత రాయబారి ఆరోపణ!



**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసును ఉద్దేశపూర్వకంగానే ఓ కెనడా సీనియర్ అధికారి దెబ్బతీశాడని అక్కడి భారత హైకమిషనర్ సంజీవ్ వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన ది గ్లోబ్ అండ్ మెయిన్ అనే పత్రికతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉందన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలను బలపరిచే ఆధారాలుంటే సమర్పించాలని వర్మ డిమాండ్ చేశారు.

ఈ కేసు దర్యాప్తులో వారికి భారత్ సహకరించడానికి అవసరమైన ఆధారాలను మాత్రం ఇప్పటి వరకు సమర్పించలేదన్నారు. ఆధారాలు ఎక్కడున్నాయి? దర్యాప్తులో ఏమి తేలింది. నేను ఒక అడుగు ముందుకేసి చెబుతున్నాను. కేసు దర్యాప్తుమొత్తాన్ని తారుమారుచేశారు. ఈ హత్యలో భారత్ ఆ దేశ ఏజెంట్లు ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు జారీ అయ్యాయి అని వర్మ వివరించారు. తనకు, సహచర దౌత్యవేత్తలకు కెనడాలో పొంచి ఉన్న ముప్పును కూడా ఆయన వివరించారు. నా భద్రత విషయంలో ఆందోళనగా ఉన్నాను అని వ్యాఖ్యానించారు. నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి భారత దౌత్యవేత్తల సంభాషణలను ఎలాసేకరించారో చూపమనండి. స్వరాన్ని అనుకరించి మాట్లాడిన మాటలు కాదని నిరూపించండి అని వర్మ డిమాండ్ చేశారు.

## 9న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి ఎన్నికలు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థి ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందు లో భాగంగా తెలంగాణలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్( హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం) విద్యార్థి ఎన్నికలు ఈ నెల 9న నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ), అఃల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) విద్యార్థి సంఘాలు వేర్వేరు ఫ్యానల్స్‌గా ఎన్నికల్లో పోటీ పడనున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఈ రెండు సంఘాల ఫ్యానల్స్ ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ఈ నెల 9న ఎన్నికలు నిర్వహించి.. మరుసటి రోజు(నవంబర్ 10న) కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు. ఎస్ఎఫ్ఐ నుంచి ప్రెసిడెంట్‌గా పీహెచ్‌డీ విద్యార్థి అయిన ఎండీ అతీఖ్ అహ్మద్ పోటీ చేస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది. జనరల్ సెక్రటరీగా దీపక్‌కుమార్‌ఆర్య పోటీచేయను న్నాడు. వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, ఐసీసీ జీఎస్–క్యాష్ స్థానాలకు కూడా పోటీ చేయనున్నట్టు ఎస్ఎఫ్ఐ ప్రకటించింది.

# మాదిగల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

### భవిష్యత్తులో మరింత సముచితస్థానం: మంత్రి హరీశ్‌రావు
### బిఆర్ఎస్‌కే ఎంఆర్‌పిఎస్ మాదిగల మద్దతు
### మాదిగల యుద్ధభేరిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 5, ప్రభాతవార్త:** మాదిగల అభ్యున్నతికి నిరంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎంఆర్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమైన డిమాండ్ల సాధనకై మాదగల యుద్ధభేరి పేరుతో ఛలో ఇందిరాపార్కు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హరీష్‌రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో బడుగు బలహీన వర్గాల వారు రాణించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సముచిత స్థానం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు కల్పిస్తారని హామీ ఇచ్చారు. దళితులు సైతం పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, విదేశాలలో ఉన్నత విద్యలు అభ్యసించాలని, వైన్ షాపులలో పనులు చేయటం కాకుండా వైన్ షాపులకే యజమానులుగా దళితులు ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు చర్యలు తీసుకుంటు న్నారని వివరించారు. మాదిగలకు అండగా బీఆర్ఎస్ ఎప్పటికీ ఉంటుందని, మాదిగల డిమాండ్లు ఏవైతే ఉన్నాయో అవన్నీ బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చిన వెంటనే అమలుచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఆం `పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి హరీశ్‌రావుపై నమ్మకంతో, ఈఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఎంఆర్‌పీఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని, బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు మాదిగలంతా ఐక్యంగా బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, నాయకులు మల్లేష్ మాదిగ, బంగారి శ్రీనివాస్, ప్రవీణ్ మాదిగ, రమేష్, వి.ఎన్.లక్ష్మి, కొల్లూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడిపై కేసు నమోదు

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 6, ప్రభాతవార్త :** పాతబస్తీలో ఓ భవన నిర్మాణ యజమానిని బెదిరించిన సంఘటనలో చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ ఇంతియాజ్ ఖాన్‌పై చార్మినార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. కాజీపుర ప్రాంతంలో చౌదరి నూతన భవ నాన్ని కొంత కాలం క్రితం నిర్మించారు. భవనం నిర్మిస్తున్న సమయంలో చార్మినార్ ఎమ్మెల్యే కుమారుడైన డాక్టర్ ఇంతి యాజ్ ఖాన్, గులాం ఖాదిర్ జిలాని అలియాస్ మన్నన్‌లు కలిసి భవనం యజమా చౌదరీని పన్నెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని ప్రచారం జరిగింది. చార్మినార్ పోలీసులు ఇద్దరిపై సుమోటో కింద కేసు నమోదు చేసి శనివారం రాత్రి డాక్టర్. ఇంతియాజ్ ఖాన్,మన్నన్‌లకు నోటీసులు ఇచ్చారు. చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసినే సిఎంగా ప్రకటించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్
### బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసిల రాజకీయ మేధోమదన సమావేశం



బిసిల రాజకీయ మేధోమదన సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి, కులకచర్ల శ్రీనివాస్, గణేష్‌చారి, విక్రమ్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 5 ప్రభాతవార్త :** తెలంగాణలో 60శాతమున్న బిసిలకు ఈ నెలలో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల టిక్కెట్ల కేటాయింపులలో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు అన్యాయం చేశాయని, బిసిలకు బిఆర్ఎస్ 23, కాంగ్రెస్ 20, బిజెపి 33 టిక్కెట్లు మాత్రమే కేటాయించాయని, బిజెపి బిసిని సిఎం చేస్తానని ప్రకటించడం హర్షదాయకం, ధన్యవాదాలు తెలుపుతున్నాయని అయితే అంతటితోనే చేయ దులుపుకోకుండా బిసి కులగణన ప్రకటించాలని కోరుతూ మిగతా పార్టీలు కూడా బిసిలను సిఎంగా చేస్తామని ప్రకటించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఐఎఎస్ విశ్రాంత అధికారి చిరంజీవి, రాష్ట్రంలోని అన్నిజిల్లాల నుండి 20 బిసి సంఘాల అధ్యక్షులు, వివిధ కులసంఘాల నేతలు, మేదావులతో లక్డీకాపూల్‌లో ఏర్పాటు చేసిన బిసిల రాజకీయ మేధోమదన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ నెల 7న జరిగే బిసి సభలో ప్రధానమంత్రి పదవి చేపట్టిన తర్వాత ప్రధానమంత్రి మోదీ మొట్టమొదటిసారిగా పాల్గొంటున్నందున ఆ సభలో ప్రధాని బిసి సింఎ పేరుతోపాటు బిసి కులగణన, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా, బిసి రిజర్వేషన్ల పెంపు తదితర బిసిల డిమాండ్లపై ప్రకటన చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ తాము అధికారంలోకి వస్తే బిసి కులగణన చేస్తామని, మహిళా బిల్లులో బిసిలకు సబ్‌కోటా కల్పిస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు.

చిరంజీవి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలలో కుల, కుటుంబ తత్వం తప్ప సామాజిక న్యాయం ఉండదని, అందుకే ప్రాంతీయపార్టీలను నమ్ముకొని మోసపోవద్దని, అసలు బిసిలే ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకొని ముందుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవికృష్ణ, కుందారం గణేష్‌చారి, విక్రమ్‌గౌడ్, శ్యాకుర్మ, కులకచర్ల శ్రీనివాస్, జాజుల లింగంగౌడ్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కెసిఆర్ కుటుంబానికి కుంకుమ బరిణె

### కాళేశ్వరం ఎలా కొట్టుకుపోయిందో
### బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలా కొట్టుకుపోతుంది
### టిజెఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రొ. కోదండారామ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండారామ్

**హుస్నాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి కెసిఆర్ కుటుంబానికి కుంకుమ బరిణె అయిందని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండారామ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర విమోచన కమిటీ మాజీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యాశాఖ మండలి మాజీ చైర్మెన్ పాపిరెడ్డిలతో కలసి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను ధరణి ఇరిగేషన్‌పై ఖర్చు పెట్టిన ప్పటికి ఎక్కడేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయిందన్నారు. రాష్ట్రంలో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టు ప్రాజెక్టు కాదని కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అయిందన్నారు. నిర్మిం చిన మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సందిళ్ల పూర్తిగా పనికిరాకుండా పోయాయని ప్రాజెక్టులో పైపైనే 25 వేల కోట్లు గల్లంత య్యాయన్నారు. ఇక హుస్నాబాద్‌లో నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్వాసితుల భూములను తక్కువ ధరలకు లాక్కుని పూర్తిపరిహారం పునరావాసం కోసం ప్రశ్నిస్తే పోలీస్ పహారా పెట్టి నిర్వాసితులపై లాఠీచార్జి చేయడంతోపాటు వారిపై అక్రమ కేసులు నమోదుచేసి జైలుకు పంపారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకం `గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల న్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేసిన ముఖ్యమంత్రిని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతకు రాష్ట్రంలో కావాల్సిన పనులు, డిమాండ్లను తెలపగా ఆయన సంపూర్ణ మద్దతు తెలిపిన కారణంగానే కాంగ్రెస్‌కు జెఏసి తరపున మద్దతు పలికామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కొట్టుకుపోయిందో వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం సైతం అలాగే కొట్టుకుపోబో తుంద న్నారు.అంతకముందు రాష్ట్ర విమోచన కమిటీ మాజీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను హు స్నాబాద్ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి నాయ కునిగా పని చేశానంటే అది ఎవరి దయవల్ల కాద ని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చరి త్ర ఉన్నందునే తనకు పదవి వచ్చిందన్నారు. ఈ ప్రాంత నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల తరహాలో హుస్నాబాద్‌ను ఎందు కు అభివృద్ధి చేయలేకపోయారో సమాధా నం చెప్పే దమ్ముందా అని సవాలు విసిరారు. ధరణి లో వెంటనే మార్పులు చేయాల్స న అవసరం ఉందన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి సర్వదా ప్రభుత్వ అండదండలు

### గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే
### గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్




నర్సాపూర్‌లో నిర్వహించిన బంజారా గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**నర్సాపూర్, నవంబరు 5, ప్రభాతవార్త:** గిరిజనులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో కృషి ఉందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో గిరిజన తండాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని అదే విధంగా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్య వతిరాథోడ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన నాయకుల అధ్వర్యంలో నిర్వహించిన బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మానికి గిరిజన సంక్షేమ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేం దర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఏనాడు కూడ గిరిజనుల అభివృద్ధి పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం వచ్చినప్పటి నుండి గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి సర్పంచ్‌లను చేసిందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి 24 గంటల కరెంటు, గిరిజన గురుకుల కళాశాలల ఏర్పాటు, తం డాల్లో సిసి రోడ్లు, హైదరాబాద్‌లో బంజారా సేవా భవన్ ఏర్పాటు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలతోపాటు గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందించిన ఘనత కెసిఆర్ దే నన్నారు. ఈ ఎన్నికల్లో మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటైతే 5 వేలకు పించన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మికింద 3 వేల రూపాయిలు మహిళా జీవన భృతి, 400 రూపాయిలకే గ్యాస్ సిలిండర్, వంటి పథకాలు ప్రవేశ పెట్టనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టాలంటే నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని గిరిజనులందరు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించా లన్నారు. అనంతరం నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనతండాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు.కాగా ప్రసుత్త ఎన్నికల్లో తాను నర్సాపూర్ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నానని గిరిజనులందరు తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్‌వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాల యాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జడ్పిటిసీ బాబ్యానాయక్,బిఆర్ఎస్ రాష్ట్రతన యువనాయకులు లకావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసీ సంధ్యారాణి చత్రునాయక్, రాజేందర్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త,పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్,ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, హబీబ్‌ఖాన్, షేక్ హుస్సెన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, సారా రామాగౌడ్, మాజీ ఎంపిపి లలిత నర్సింగ్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఉమ్లానాయక్, బిక్కునాయక్, సత్యం గౌడ్, కుమ్మరి నాగేశ్, పంబల్ల భిక్షపతి, కృపాచారి, తొంట వెంకటేశ్, రాజేశ్, శశిధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డితో పాటు ఆయా మండలాల సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చించే దమ్ము లేకే సెంటిమెంట్‌తో ఆడుకుంటున్న మంత్రి కెటిఆర్

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం లేక, సెంటిమెంట్‌తో మంత్రి కెటిఆర్ ఆడుకుంటు న్నారని వైఎస్సా ర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మీ తండ్రికొడుకులను మించిన ద్రోహులు ఎవరూ ఉండదన్నారు. నమ్మి రెండు దఫాలు అదికారమిస్తే రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్న వెన్నుపోటు దారులు మీరు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి, కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్న బందిపోట్లు మీరు అన్నారు. రాష్ట్రాన్ని రూ.4లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి దివాలా తీయించిన దొంగుల మీరు అన్నారు. కోటి ఎకరాల మాగానికి సాగునీరని పనికి రాని ప్రాజెక్టు కట్టి లక్ష కోట్లు కాజేసిన దోపిడిదారులు మీరు అన్నారు.

ఇంటికో ఉద్యోగం అని చెప్పి 10ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేని మీరు నిరుద్యోగుల పాలిట వ్యతిరేకక శక్తులు అన్నారు. మూడు ఎకరాల భూమి, ఇంటికి 10లక్షలు అని చెప్పి దళితులను దగా చేసి దళిత ద్రోహులు మీరు అన్నారు. నిధులు, నీళ్ల, నియమకాల కోసం ప్రజలంతా ఏకమైన సాగించిన ఉద్యమం సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మీ ఖజానాకే, నీళ్ల మీ ఫాం హౌజ్‌కే అన్నారు. నియామకాలు మీ ఇంట్లోకే అన్నారు. ఇంకా సెంటిమెంట్ రాజకీయాలు చచేసి గద్దె నెక్కాలనుకోవడం మీ అవివేకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామాన్ని ఖూనీ చేసి, నియంత పాలన చేస్తున్న తాలిబన్లను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రమణ, ఇబ్రహీం, డేవిడ్, సంజీవరావు తదితరులు

## పార్టీని నమ్ముకుంటే నట్టేట ముంచిన షర్మిల

### వైఎస్సార్‌టిపి అధినేత్రిపై జిల్లా కోఆర్డినేటర్ల ధ్వజం

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె అని నమ్మి వైఎస్ షర్మిల స్థాపించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ కోసం అహర్నిషలు శ్రమించామని పార్టీ అభివృద్ధికి ఆస్తులు సైతం అమ్ముకున్న తమను నట్టేట ముంచిందని ఆపార్టీ వివిధ జిల్లాల కోఆర్డీనేటర్లు పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 30మందికిపైగా జిల్లా కోఆర్డీనేటర్లు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కోఆర్డీనేటర్లు ఎర్రవరపు రమణ, ఇబ్రహీం, డేవిడ్, సంజీవ రావు, లింగారెడ్డి తదతరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో అద్భుత పాలన అందించిన వైఎస్ఆర్ కూతరు అన్న నమ్మకంతో ఆమె స్థాపించన పార్టీలో చేరి ఆమెవెంట నడిచామన్నారు. పార్టీనీ గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్ళేందుకు అందరం ఎంతో కృషి చేశామని తెలిపారు. షర్మిళ పాదయాత్ర సమయంలో అప్పులు చేసిమరి జనసమీకరించి పాదయాత్ర విజయవంతం చేశామని .. ఈనేపథ్యంలో ఇటీవల ఏఒక్క నాయకుడికి కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా తెలం గాణ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయడం లేదని అధినేత్రి ప్రకటిం చడం తీవ్ర విస్మయానికి గురిచేసిందన్నారు. దీనికితోడు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించడంపై పార్టీకార్యకర్తలు తీవ్ర అగ్రహంగా ఉన్నారని చెప్పారు. తాము పార్టీలోనే ఉంటూ తమకు జరిగిన అన్యాయంపై న్యాయ పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్యంపై సిఎం కెసిఆర్ ఉదాసీనత

### డాక్టర్ పోస్టుల నియామకాలు చేపట్టడంలో విఫలం: టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి
### గర్భిణులకు పోషకాహారం లభించడంలేదు
### ఎఐసిసి మీడియా పరిశీలకుడు అజయ్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో పదేళ్లుగా ప్రభుత్వ వైద్యం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చాలా ఉదాసీనంగా వ్యవహరిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షులు మల్లురవి ఆరోపించారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వైద్యశాఖలో 12735 ఖాళీలు ఉన్నాయని నియామకాలు చేపట్టడంలో దారుణంగా కెసిఆర్ విఫలమైనారని ఆయన ఆరోపించారు. డాక్టర్ పోస్టులు 2659 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1,183 ఖాళీలు ఉన్నాయని చెప్పారు. బోధన సిబ్బందిలేక వైద్యవిద్యలో నాణ్యతా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నర్సింగ్ ఆసుపత్రిలో 3823 డాక్టర్ పోస్టులు 1100 నర్సింగ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి పదేళ్ళలో మాటల గారడి మినహా ఏమీ చేయలేదని అన్నారు.గతంతో పోల్చితే వైద్యం కోసం బడ్జెట్ కూడా రెండు శాతం తక్కువ కెటాయింపులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో లక్షమందికి పది పడకలు మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని గణాంకాలతో వివరించారు. 28శాతం మంది ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదని ఆవేదన చెందారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి జిల్లాలో సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి పెడుతామని గతంలో కెసిఆర్ చెప్పారు కానీ 2014లో, 2018 ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. తెలంగాణలో ప్రశ్నించలేని నిర్బందం కొనసాగుతున్నదని ఆయన ఆరోపించారు.70శాతం పిల్లలకు వైద్యం దొరకడంలేదు. ప్రైవేటు వైద్యం తెలంగాణలో ఎక్కువ ఎఐసిసి మీడియా పరిశీలకులు అజయ్‌కుమార్, అంశు, టిపిసిసి కార్యదర్శిచరణ్ మాట్లాడుతూ హెల్త్ మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ 14 స్థానంలో వుంది. గర్బిణీ మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు దీనితో మాతృశిశు మరణాల రేటు అధికంగా తెలంగాణలో ఉంది.పోషక విలువలు కలిగిన ఆహారం గర్భిణిలకు ఇక్కడ దొరకడంలేదని ఆవేదన చెందారు. సారు కారు మళ్లీ రారు.. మేము కారు తెచ్చిపెడితే పోలీసులు కారును లేకుండా చేశారు. అనంతరం కెసిఆర్ అవినీతిపై, ఆయన అక్రమ ఆస్తుల సంపదపై విడియో ప్రదర్శించారు,

# 60 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు బి-ఫారం అందజేత

## 97 మందికి బి-ఫారంలు సిద్ధం, అందులో ముగ్గురికి నిలిపివేత

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అఃల భారత కాంగ్రెస్ 60మంది అభ్యర్థులకు బి ఫారంలు ఆదివారం అందజేశారు. కాంగ్రెస్ రెండు విడుతలుగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిపే వంద మంది అభ్యర్థులను ఎంపిక చేసి ప్రకటించింది. ఇంకా 19 స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించాల్సి వుంది. ఎంపిక చేసిన వంద మందికిగాను కేవలం 97 మంది అభ్యర్థులకు బిఫారంలు తయారించారు. మిగితా మూడు నియోజకవర్గాల్లో బిఫారంలు ఇవ్వడానికి అఃలభారత కాంగ్రెస్ పునరాలోచనలో పడ్డట్టు విశ్వసనీయంగా తెలిసింది. బోధ్, చేవెళ్ళ,వనపర్తి అభ్యర్థులకు బి ఫారంలు రూపొందించ నిలిపివేసింది. ఇక్కడ అసంతృప్తులు అధికంగా వుండటం ఒక కారణమైంది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి సిఫార్సుల అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక జరిగింది. అయితే అభ్యర్థులపై అనేక ఫిర్యాదులు రావడంతో వారికి ఇచ్చే బిఫారంలు నిలిపి వేశారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి రేవంత్ రెడ్డికి బిఫారంను కాంగ్రెస్ అధిష్ఠానం విడుదల చేసింది. గాంధీ భవనల్ జరిగిన బి ఫారంల పంపిణీకి స్వయంగా అభ్యర్థులు వచ్చి తీసుకోగా కొంత మంది వారి కుటుంబ సభ్యులతో తెప్పించుకున్నారు. నిర్మల్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీహరిరావు బిఫారం ఆయన కుమార్తె, జగిత్యాల అభ్యర్థి జీవన్‌రెడద్ది బి ఫారం ఆయన కుమారుడు స్వీకరించారు. రామగుండం అభ్యర్థి మక్కాన్ సింగ్ బిఫారం ఆయన కుమారుడు తీసుకున్నారు. సికిందరాబాద్ నుంచి పోటీ చేస్తున్న గద్దర్ కూతురు వెన్నలకు ఏఐసిసి రోహిత్‌చౌదరి, విశ్వనాథ్ ఉపాధ్యక్షులు నిరంజన్ తదితరులు అందించారు. చాంద్రాయణ గుట్ట అభ్యర్థి బోయి నగేష్ కు బిఫారం ఇస్తూ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచిరావి శ్రీనివాస్‌కు ఇచ్చారు. అజారోద్దిన్ మొగిలి సునీతారావు బిఫారం అందుకున్న ప్రముఖుల్లో వున్నారు.

# డోప్ పరీక్షలో పట్టుబడిన ఒలింపిక్ విజేత జమైకా స్టార్ అథ్లెట్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** డోప్ పరీక్షలో ఒలింపిక్ విజేత, జమైకా స్టార్ అథ్లెట్ రోనాల్డ్ లెవీ పట్టుబడ్డాడు. యాంటీ డోపింగ్ కమిషన్ నిర్వహించిన డోప్ టెస్టులో దొరికిపోయాడు.

ఈ విషయానిన రోనాల్డ్ స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించాడు. 'నా కెరీర్‌లో ప్రతి డోప్ టెస్టు మాదిరిగానే ఈసారి కూడా నెగెటివ్ వస్తుందని ఊహించా. కానీ నేను నిషిధిత డ్రగ్ వాడినట్లు జమైకా యాంటీ డోపింగ్ కమిషన్ నుండి తాజాగా ఒక లేఖ వచ్చింది. దీంతో నేను ఆశ్చర్యపోయాను. అందుకుని నేను బి శాంపిల్ టెస్టుకు సిద్ధమయ్యాను. ఆ ఫలితాలు రావాల్సి ఉంద్ధి అని రోనాల్డ్ రాసుకొచ్చాడు.

# సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేస్తూ ఆ శాఖ కార్యదర్శి నవీన్ నికోలాస్ నిర్ణయించారు. రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎక్లర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబరు 31వ తేదీన గురుకుల పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. దీనికి సంబంధించి విద్యార్థిని ఆత్మహత్యకు ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణమని భావించి ఆ మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేడు, రేపు ఎడ్‌సెట్ స్పెషల్ కౌన్సెలింగ్

## 8, 9 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన ఎడ్‌సెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించిన స్పెషల్ కౌన్సెలింగ్‌ను నేడు(సోమవారం), రేపు(మంగళవారం) నిర్వహించనున్నారు. 6, 7 తేదిల్లో అభ్యర్థులు తమ పేర్లను అప్‌లోడ్ చేసుకోవాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 9 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ నెల 10న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఈ నెల 14న సీట్ల కేటాయింపు చేస్తారు. ఈ నెల 15 నుంచి 17 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపులో 6223 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్‌లో మొదటి విడత సీట్ల కేటాయింపు తరువాత 9,593 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో 6223 మందికి సీట్లను కేటాయించారు. మొదటి విడతలో 13,405 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. 14,267 సీట్లు అందుబాటులో ఉన్నాయి.. అందులో 9417 సీట్లు కేటాయించారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారిలో 4674 మంది కాలేజీల్లో రిపోర్టింగ్ చేసినట్టు అధికారులు తెలిపారు.

# ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో మరొకరి అరెస్టు

## న్యూజిలాండ్ నుంచి వచ్చిన ప్రశాంత్ అరెస్టు, రిమాండ్

## 100కి చేరిన అరెస్టుల సంఖ్య

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టీఎస్‌పీఎస్‌సి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తాజాగా మరొకరిని సీసీఎస్, సిట్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు.దీంతో ఇప్పటి వరకు అరెస్టు చేసిన వారి సంఖ్య 100 కి చేరింది.ఇంకెన్ని అరెస్టులు ఉంటాయో అనే విషయం ఆసక్తికరంగా మారింది. న్యూజిలాండ్ నుంచి వచ్చిన సానప్రశాంత్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అతనికి గ్రూప్ 1 పేపర్ లీకేజీతో సంబంధం ఉందని తేలటంతో పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిపై ఐపీసీ సెక్షన్ 381, 409,411 120(బి), 201 తో పాటు ఆదాయపు పన్ను చట్టం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సానప్రశాంత్ టీఎస్‌పీఎస్‌సీలో నెట్ వర్క్ అడ్మిన్‌గా పని చేసిన రాజశేఖరరెడ్డికి స్వయాన బావమరిది కావడం విశేషం. ఇక్కడి వారితో పాటు న్యూజిలాండ్‌లో ఉన్న బామ్మర్దికి కూడా పరీక్షా పేపర్లను రాజశేఖరరెడ్డి పంపించారు. అంతేగాక ప్రశాంత్ పరీక్ష కూడా రాశారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ వచ్చిన ప్రశాంత్‌ను శంషాబాద్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రశాంత్‌కు సిట్ లుక్ అవుట్ ( ఎల్‌వోసీ ) నోటీసులు జారీ చేయడంతో ఆయన హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అరెస్టు చేశారు.

సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసులో ప్రవీణ్ ,రాజశేఖరరెడ్డిలను ప్రధాన నిందితులుగా పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తొలుత ప్రశ్నపత్రాలు ఎలా లీకయ్యాయని టీఎస్‌పీఎస్‌సీ తలపట్టుకుంది. తీగలాగితే డొంకకదిలినట్టుగా ఇంటి దొంగలే లీకేజీకి బాధ్యులుగా తేలడంతో ప్రభుత్వం కంగుతింది. కమిషన్ అప్రతిష్ట మూటగట్టుకుంది. గ్రూప్ 1పేపర్‌తో పాటు ఏఈఈ, డీఈఈ తదితర ప్రశ్నపత్రాలు కూడా లీకయ్యాయి.

# ఏటీఎం వాహనాల్లో ఎన్నికల క్యాష్

## వ్యూహాత్మకంగా తరలింపు

## తనిఖీలను తప్పించుకునే ఎత్తుగడ

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ నగదు తరలింపు రాజకీయ పార్టీలకు పెద్ద సమస్యగా తయారైంది. రాష్ట్ర వ్యాప్తంగా వాహనాలను తనిఖీ చేయడంతో పాటు కట్టుదిట్టమైన నిఘాతో వివిధ శాఖల అధికారులు ఎక్కడికక్కడ చెక్‌పోస్ట్‌లు పెట్టి నగదు తదితర వాటి అక్రమ రవాణాపై జల్లెడ పడుతున్నారు. దీంతో కోట్లాది రూపాయల నగదు, బంగారం, మద్యం వంటివి భారీ మొత్తంలో పట్టుబడుతున్నాయి. దీంతో వివిధ రకరకాల పద్దతుల్లో నగదును సరఫరా చేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి.

ఇందులో భాగంగా ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, తనిఖీలు లేకుండా నేరుగా పెద్ద ఎత్తున నగదును తరలించేందుకు ఏటీఎం క్యాష్ వాహనాలను కొందరు వినియోగిస్తున్నట్లు తెలిసింది. సాధారణంగా ఏటీఎంలో క్యాష్ ఉంచే వాహనాలకు పటిష్ట భద్రత ఉంటుంటుందనే ఉద్దేశ్యంతో కొన్ని చోట్ల అధికారులు పెద్దగా తనిఖీ చేయడం లేదు. వాటిని చూసీ చూడనట్లు వాటిని వదలివేస్తున్నారు.

ఈ నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ఎన్నికల్లో వినియోగించేందుకు అవసరమైన నగదును తరలించేందుకు ఏటీఎం క్యాష్ వాహనాలపై దృష్టిసారించారు. సాధారణంగా ఏటీఎంలలో ఉంచేందుకు పెద్ద మొత్తంలో నగదును రవాణా చేయడాని అధునాత భద్రతా చర్యలతో కూడిన వాహనాలను ఉపయోగిస్తుంటారు. అయితే తాజాగా జరిపిన తనిఖీల్లో ఏటీఎంల్లో నగదు నిర్వహణ వాహనాలను అధికారులు పట్టుకున్నారు. రాష్ట్రంలోని భువనగిరిలోని అలైర్ హైవే చెక్‌పోస్టు వద్ద హన్మకొండ నుండి హైదరాబాద్‌కు తరలిస్తున్న ఏటీఎం క్యాష్ వ్యాన్‌లో అక్రమంగా తీసుకెళ్లుతున్న నగదును పట్టుకున్నారు. ఈ వ్యాన్‌లో రెండు బాక్స్‌ల్లో తరలిస్తున్న 1.2 కోట్ల రూపాయలను అధికారులు స్వాధీనం చేసుకోవడం విశేషం. అందులో పట్టుబడ్డ ఒక వ్యక్తి నుండి ఎన్నికల కమిషన్ నుండి క్యూఆర్ కోడ్ అనుమతి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఆ వ్యాన్‌లో అక్రమంగా నగదు తరలిస్తుండటం చర్చనీయంశమైంది. క్యూఆర్ కోడ్‌లోని వాహనం నంబర్ భిన్నంగా ఉంది.

మొత్తానికి వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా డెలివరీ తేదీ అక్టోబరు 30వ తేదీ ఉండగా, ఈ వాహనంలో అక్టోబరు 31వ తేదీ రాత్రి నగదు రవాణా చేస్తున్నట్లు కనుగొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం రెండు భారీ స్టీల్ బాక్స్‌ల నుండి 1.2 కోట్ల రూపాయలను ఎన్నికల సంఘం నియమించిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ (డిజిసి)కి అప్పగించారు. అదేవిధంగా మాదాపూర్‌లోని స్పెషల్ ఆపరేషన్స్ టీమ్‌లు (ఎస్ఓటి), చందానగర్ పోలీసులతో కలిసి వాహనాల తనిఖీలో ఒక వ్యక్తి నుండి 99 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యక్తి ఏటీఎం సెంటర్లకు క్యాష్ లోడర్‌గా పనిచేస్తున్నట్లు కనుగొన్నారు. ఏటీఎంలో క్యాష్ చెస్ట్ రీఫిల్ చేయడానికి ఈ మొత్తాన్ని తీసుకెళుతున్నట్లు పేర్కొన్నాడు. అయితే అందుకు అవసరమైన పత్రాలు లేకపోవడంతో అతనిపై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న నగదును ఆదాయపు పన్ను అధికారులకు అందచేశారు. ఏటీఎంల్లో నగదు నింపేందుకు తీసుకెళ్లే వాహనాలకు ఎన్నికల కమిషన్ నుండి అవసరమైన పత్రాలు ఉండి, నగదు, క్యూఆర్ కోడ్, తేదీ తదితర అన్ని వివరాలన్నీ వ్యత్యాలు లేకుండా సరిపోయినప్పుడు మాత్రమే ఏటీఎం క్యాష్ వాహనాలను వదులుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# బిసిసిఐ అధ్యక్షుడికి పోలీసుల నోటీసులు

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** కోత్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన భారత్-దక్షిణాఫ్రికా వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌కు సంబంధించి టికెట్ విక్రయాల విషయంలో బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీకి కోల్‌కతా పోలీసులు నోటీసులు జారీ చేశారు. భారత్ మ్యాచ్ కావడంతో టికెట్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. అయితే మ్యాచ్ టిక్కెట్లను బ్లాక్ మార్కెటింగ్ చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రోజర్ బిన్నీకి కోల్‌కతా పోలీసులు నోటీసులు జారీ చేయడం సంచలనం అయింది. ఈ టోర్నీకి సంబంధించిన టికెట్ల విక్రయాల వివరాలను సమర్పించాలని నోసులో పేర్కొన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేయడంపై వచ్చిన ఫిర్యాదులుపై దర్యాప్తు చేస్తున్న మైదాన్ పోలీసులకు ఈ వివరాల పత్రాలను అందించాలని స్పష్టం చేశారు. కాగా ఇప్పటి వరకూ బ్లాక్ మార్కెటింగ్‌కు సంబంధించి 7 కేసులు నమోదయ్యాయి. 19 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 108 టికెట్లను స్వాధీనం చేసుకున్నారు.



ఆదివారం కూకట్‌పల్లిలో జరిగిన ఎరుకల ఆత్మగౌరవ సభలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు

# ఎరుకల సంక్షేమానికి రూ. 60 కోట్లతో సాధికారత పథకం

● మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (మూసాపేట), నవంబరు 5, ప్రభాతవార్త:** కూకట్‌పల్లిలో ఎరుకల ఆత్మగౌరవ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు, మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఎరుకల సంక్షేమం కోసం 60కోట్లతో ఎంపవర్మెంట్ స్కీమ్ ఏర్పాటు చేశామన్నారు.

ఎరుకల జాతిని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఎరుకల జాతిని గౌరవించింది కెసిఆర్ అని, ఎరుకల సంక్షేమ పథకాల కోసం మాట్లాడే గొంతు ఉండాలి చట్టసభల్లోకి తీసుకెళతామన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవులు, నిజాంపేట్‌లో ఎకరం భూమితోపాటు భవనం కడుతామన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఏం చేశారు? తెలంగాణ శత్రువులు అంతా పొత్తులు పెట్టుకొంటున్నారు.

హైదరాబాద్ ప్రశాంతంగా ఉంది. రజనీకాంత్ హైదరాబాద్‌ను మెచ్చు కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న గజినీలకు అర్థం అవడం లేదన్నారు. మాధవరం కృష్ణారావు ప్రజల మధ్య ఉండే మనిషి అతన్ని ఆశీర్వదించాలని అన్నారు.

# బిసిలు తలచుకుంటే తెలంగాణలో ఏదైనా సాధ్యమే

## బిజెపి-బిఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధాలు లేవు

## కెసిఆర్, గజ్వేల్-కామారెడ్డిల్లో ఓడిపోవడం ఖాయం

## మీట్‌ది ప్రెస్‌లో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర చీఫ్ కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** బిసిముఖ్యమంత్రి అజెండాతో ఎన్నికలకు వెళ్తున్నాం.తెలంగాణకు బిసి నేతను ముఖ్యమంత్రి చేయడమే బిజెపి ప్రధాన లక్ష్యం రాష్ట్ర జనాభాలో 50శాతానికిపైగా ఉన్న బిసిలు తలచుకుంటే తెలంగాణలో ఏదైనా సాధ్యమవుతుంది. కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి అధిష్టానం ఇప్పటికే బిసినే మాముఖ్యమంత్రి అభ్యర్థి అని స్పష్టం చేసిందని ఈక్రమంలో బిసిలంతా బిజెపికి మద్దతు పలకాలని కోరారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మారుస్తామన్న ఆయన పార్టీ ఆదేశాలమేరకు తాను ఎన్నికల్లోన్ల పోటీ చేయడం లేదని పేర్కొన్నారు.

బిసిల ఆత్మగౌరవాన్ని దెబ్బతినేలా రాహుల్‌గాంధీ, కెటిఆర్‌లు మాట్లాడారని వారికి బిసిలు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో బిజెపి -బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధాలు లేవని కాంగ్రెస్ అమ్ముకునే పార్టీ అయితే బిఆర్ఎస్ కొనుక్కునే పార్టీ అని ఎద్దేవా చేశారు. ఈఎన్నికల్లో సిఎం కెసిఆర్ గజ్వేల్, కామారెడ్డిలలో ఓడిపోవడం ఖాయమని ప్రజాగ్రహం ఎలా ఉందో ఈఎన్నికలతో తెలుస్తుదన్నారు.

తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలో వస్తే రాష్ట్రంలో మార్పు రాదని కేవలం బిజెపితోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఏపీ రోడ్ల గురించి మాట్లాడుతున్నారని కేంద్రం నిధులు ఇవ్వకుంటే తెలంగాణలో రోడ్లు ఎక్కడవని ప్రశ్నించారు. జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధికి తెలంగాణకు కేంద్రం భారీగా నిధులిచ్చి రాష్టాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలు పూర్తి అవగాహనతోనే ముందుకెళ్తున్నాయని కెసిఆర్ తన రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్‌తోనే



ప్రారంభించాడన్నారు. అందుకే 2024లో కాంగ్రెస్‌తో కలిసి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావిస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు.ముఖ్యంగా తెలంగాణలో పాలన గాడి తప్పిందని ఒక కుటుంబం చేతిలో ప్రజాస్వామ్యం బందీఅయిపోయి ప్రజా ఆందోళనలను అణచివేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేయలేదని చెబుతున్నారని ..కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏం చేసిందో నేను చెబుతా ..తెలంగాణకు కేంద్ర ఏం చేయలేదో చెప్పే దమ్ము ,ధైర్యం కెసిఆర్‌కు ఉందనా ప్రెస్‌క్లబ్ అయినా పర్వాలేదు. అమరవీరుల స్థూపం దగ్గరయిన బహిరంగ చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టును చేస్తే కడుపు తరుక్కుపోతుందని.. మేడిగడ్డ బ్యారేజీలో ఉన్న 10 టిఎంసిల నీటిని ఖాళీ చేశారన్నారు.

### రెండు పార్టీలు దొందు దొందే ..

దేశంలో అన్ని సమస్యలకూ మూలరకారణం కాంగ్రెస్‌పార్టీనే .గ్యారెంటీలతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ..ప్రజల వ్యతిరేకతను మూటకట్టుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి కాంగ్రెస్ డబ్బులు వసూలు చేస్తుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటివరకు 88మంది అభ్యర్థులను ప్రకటించాం. మిగతా సీట్లలో అభ్యర్థులను రెండురోజులోన్ల ప్రకటిస్తాం. కాంగ్రెస్ -బిఆర్ఎస్ దొందు దొందే..కెసిఆర్‌కు నేను ఎందుకు ఫేవర్‌గాఉంటాను. నేను ఎవరికీ లొంగను. ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయూల్సిన అవసరం మాకు లేదు..ఆమె అరెస్ట్‌ను అడ్డుకోవాలల్సిన అవసరం అంతకన్నా లేదు. దర్యాప్తుసంస్థలు వాటిపని అవి చేసుకుంటూ పోతాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# అబద్ధాలే మీ ఆయుధాలు

## బిఆర్ఎస్‌పై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** అబద్ధాలే మీ ఆయుధాలు వంచనలే మీ సిద్ధాంతాలు వంచనలే మీ సిద్ధాంతాలు నాటకాలే మీకు తెలిసిన విద్యలు అంటూ టిపిసిసి రేవంత్‌రెడ్డి "ఎక్స్" వేదికపై ట్వీట్ చేశారు. మీరు ఇచ్చి తప్పిన హామిలకు లెక్కలేదు మీకింకా పాలించే హక్కులేదు బిఆర్ఎస్ నుద్దేశించి చేసి ట్వీట్‌లో ఆయన ఇలా పేర్కొన్నారు. ఈ గడ్డ మరువదు మీరు పెట్టిన గోస మీపై లేనే లేదు భరోసా ముక్కునేలకు రాసినా పొర్లిపొర్లిదండాలు పెట్టినా పారవు మీ పాచికలు తప్పవు మీకు శంకరగిరి మాన్యాలు అంటు రేవంత్ ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన నారాయణ పేట జడ్పీచైర్‌పర్సన్ నందీశ్వర్

**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో నారాయణపేట జడ్పీచైర్‌పర్సన్ వనజ అంజనేయులుగౌడ కాంగ్రెస్‌లో ఆదివారం చేరారు. మక్తల్ నియోజకవర్గం సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు శివరామరెడ్డి, నర్సింహులు, మునిస్వామి బిజెపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రహీంపటేల్ ఉపసర్పంచ్‌లు కృష్ణయ్య, వైస్ ఎంపిపి తిప్పన్న నర్సింహారెడ్డి, రాఘవరెడ్డిలకు రేవంత్ కండువా కప్పినారు. మరోవైపు బిజెపి జడ్చర్ల నాయకులు నందీశ్వర్ టిపిసిసి అధ్యక్షుడి కోరిక మేరకు మల్లురవి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయన సొంత గూటికి వచ్చినట్లు ఉందని సంతోషం తెలిపారు.

# ఊపిరి ఉన్నంత వరకు బిజెపిలోనే ఉంటా

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, తన ఊపిరి ఉన్నంత వరకు బిజెపితోనే కొనసాగుతానని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పేర్కొన్నారు. తాను పార్టీ మారు తున్నట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పార్టీ మారడం లేదన్నారు. తన నియో జక వర్గంలో బిజెపి అభ్యర్థి కోసం తాను ప్రచారంలో పాల్గొం టున్నా నని, ఈవిషయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ఇంకోసారి తనపై తప్పుడున ప్రచారంచేస్తే న్యాయపరమైన విచారణకు సిద్దంగా ఉండాలంటూ హెచ్చరించారు.

# 14 మంది అభ్యర్థులను ప్రకటించిన సిపిఎం

## కమ్యూనిస్టులే ప్రజల పక్షాన పోరాడుతారు: తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని.. వారిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు విఫలం కావడంతో తాము 17 స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పిన తమ్మినేని.. అందుకు సంబంధించిన 14 మంది అభ్యర్థులను ఆదివారం ప్రకటించారు. తాను పాలేరు నుంచి బరిలో ఉన్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, టి సాగర్, మల్లు లక్ష్మి, ఎంబీ అబ్బాస్‌తో కలిసి తమ్మినేని మీడియాతో మాట్లాడారు. సీపీఎం మూడు ప్రధానమైన నినాదాలతో ఎన్నికలకు వెళుతుందని తమ్మినేని తెలిపారు. సీపీఎం అభ్యర్థులను అసెంబ్లీలోకి పంపించాలని ప్రజలను కోరుతామన్నారు. తమకు అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఇస్తే కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలకు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం చట్టసభల్లో పోరాడుతామని తెలిపారు. వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు ఉంటే.. వారు పోటీ చేసే స్థానంలో తాము పోటీ చేయబోమని.. అక్కడ సీపీఐకి తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని తమ్మినేని స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలో బీజేపీని గెలవకుండా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. బీజేపీ గెలిచే అవకాశం ఉన్న నియోజకవర్గాల్లో వారిని ఓడించడం కోసం అక్కడ బీజేపీని ఓడించగలిగే వారు ఎవరుంటారో వారికే తమ ఓటు వేస్తామని.. బీజేపీని ఒక్క సీటులో కూడా గెలవకుండా చూడటమే ప్రథమ కర్తవ్యమని తమ్మినేని స్పష్టం చేశారు. తాము స్వతంత్రంగా పోటీ చేయనున్న 17 స్థానాల్లో మొదటి విడతలో 14 మంది పేర్లను ఫైనల్ చేసినట్టు చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో మిగిలిన 3 స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. 17 స్థానాలే కాకుండా మరో మూడు స్థానాలు నల్గొండ, కోదాడ, హుజూర్‌నగర్‌లో కూడా పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

### తమ్మినేనికి జానారెడ్డి ఫోన్

సీపీఎం అభ్యర్థులను ప్రకటించే కంటే ముందు కూడా కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి తమ్మినేని వీరభద్రంకు ఫోన్ చేసి అభ్యర్థుల ప్రకటనను విరమించుకోవాలని సూచించినట్టు తెలిసింది. అయితే ఇప్పటికే తాము పోటీ చేయాలనుకున్న 17 స్థానాల్లోని 14 స్థానాలకు అభ్యర్థులను ఫైనల్ చేశామని.. ఈ పరిస్థితుల్లో అభ్యర్థుల లిస్టు ప్రకటన ఆపే అవకాశం లేదని జానారెడ్డికి తమ్మినేని స్పష్టం చేసినట్టు తెలిసింది. భద్రాచలం- కారం పుల్లయ్య, అశ్వారావుపేట- పిట్టల అర్జున్, పాలేరు-తమ్మినేని వీరభద్రం, మధిర- పాలడుగు భాస్కర్, వైరా- భూక్యా వీరభద్రం, ఖమ్మం- ఎర్ర శ్రీకాంత్, సత్తుపల్లి- మాచర్ల భారతి, మిర్యాలగూడ- జూలకంటి రంగారెడ్డి, నకిరేకల్- భజ్జ చిన్న వెంకులు, భువనగిరి- కొండమడుగు నర్సింహ్మ, జనగాం- మోకు కనకారెడ్డి, ఇబ్రహీంపట్నం- పగడాల యాదయ్య, పఠాన్‌చెర్వు- జె మల్లికార్జున్, ముషీరాబాద్- ఎం దశరథ్ పోటీ చేస్తారని తెలిపారు.

### 8 పేజీలతో మేనిఫెస్టో..

సీపీఐఎం, వామపక్షాలను గెలిపించాలని, బీజేపీ దాని మిత్రులకు తిరస్కరించాలని.. లౌకిక, ప్రజాస్వామ్య సామాజిక పోరాట శక్తులని బలపరచాలని పేర్కొంటూ 8 పేజీల మేనిఫెస్టోను సీపీఎం విడుదల చేసింది. ప్రజాసమస్యలు, వ్యవసాయరంగం, వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ, నిర్వాసితులు, పారిశ్రామిక రంగం, కార్మిక సంక్షేమం ఉద్యోగ భద్రత, సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉపాధి, అందరికీ విద్య, వైద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ, అధికార వికేంద్రీకరణ, సామాజిక అంశాలు, దళితుల ఆత్మగౌరవం- అభివృద్ధి కొరకు హామీ, కులాంతర, మతాంతర వివాహాలు, గిరిజనులు, మహిళా సాధికారిత, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు, గీత కార్మికులు, మత్స్యకార్మికులు, ఇనుము, కలప, బంగారం, ఇత్తడి, శిల్పి వృత్తిదారులు, గొర్రెల కాపరులు, రజక, క్షౌర, వికలాంగులు, చేనేతరంగం, సాంఘిక భద్రత, ట్రాన్స్ జెండర్లు, విద్యుత్తు, ఆర్‌టీసీ, నిరుద్యోగులకు భృతి, పౌరహక్కుల రక్షణ- ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక విలువలు, జర్నలిస్టులు, అవినీతి నిర్మూలన, పర్యావరణం, ఐటీ రంగం, క్రీడలు తదితర రంగాలపై మేనిఫెస్టోలో చేర్చారు. నిరుద్యోగులకు నెలకు రూ. 5000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రతి జర్నలిస్టుకు 300 గజాల ఇంటిస్థలం ఉచితంగా కేటాయించి.. ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల ఆర్థికసాయం ఇవ్వాలని మేనిఫెస్టోలో చేర్చారు.

# నెక్ట్స్ ప్రాజెక్టుకోసం కసరత్తు...



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా ఆయన తనకెరీర్‌లో 23వ చిత్రానికి రెడీ అవుతున్నారు.. ఈచిత్రాన్ని చందూ మొండేటి తెరకెక్కించనున్నారు.. షూటింగ్ స్టార్ట్ చేయక ముందే చాలా గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుందని తెలిసింది.. ఈచిత్రం కోసం నాగచైతన్య సరికొత్త మేకోవర్‌లోకి మారనున్నారని తెలిసింది.. అందులో భాగంగా తాను తనఫిట్నెస్ కోసం జిమ్‌లోగట్టిగా కష్టపడుతున్న వీడియో ఇపుడు వైరల్ అవుతోంది.. తన రోల్‌కి తగ్గట్టుగా ఫిజిక్‌లోకన్పించటం కోసం ఆయన జిమ్‌లోఅనేకరకాల వర్కౌట్లు చేస్తూ కన్పించారు. ఈ ప్రాజెక్టులో మాత్రం తన నుంచి ఓ సాలిడ్ వెర్షన్‌ను అభిమానులు చూడనున్నారని తెలుస్తోంది. ఈచిత్రాన్ని భారీస్థాయిలో గీతా ఆర్ట్స్ నిర్మిస్తుండగా,షూటింగ్‌ను స్టార్ట్‌చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

# దీపావళికి 'జిగర్ తండ డబుల్ ఎక్స్'


రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధాన పాత్రల్లోనటించిన చిత్రం జిగర్‌తండా డబుల్ ఎక్స్... దీపావళి సందర్భంగా ఈ మూవీ నవంబర్ 10న విడుదల కానుంది.. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో స్టోన్ బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని కార్తికేయన్ నిర్మించారు.. చిత్రాన్ని తమిళ, తెలుగు, హిందీ తెలుగు భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. ఈసినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. విక్టరీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఈచిత్రం ట్రైలర్ అదిరిపోయిందని, కార్తీక్ సుబ్బరాజ్ టేకింగ్ చాలా బాగుందని అన్నారు.. మూవీ తప్పకుండా బ్లాక్‌బస్టర్



అవుతుందనే గట్టి నమ్మకం ఉందన్నారు. ఎస్‌జె సూర్య వంటి నటులు ఇందులోనటించారని తెలిపారు. నా కెరీర్‌లో బెస్ట్ సాంగ్ అయిన 'పెళ్లి కళ వచ్చేసిందే బాలా..' ను లారెన్స్ మాస్టరే కంపోజ్ చేశారని, తనుకొరియోగ్రాఫర్ నుంచి బెస్ట్ యాక్టర్ రేంజ్‌కు చేరుకున్నారని అన్నారు. రాఘవ లారెన్స్ మాట్లాడుతూ,ఇందులో నవీన్ చంద్రగారు అద్భుతంగా నటించారని అన్నారు. నిర్మాత కార్తికేయన్ సంతానం భారీ బడ్జెట్‌తో సినిమా చేశారని తెలిపారు.. ఎస్‌జె సూర్య గారు నట రాక్షసుడు అన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు హిట్ చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జె సూర్య, నిర్మాత కార్తికేయన్ సంతానం, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్, సంతోష్ నారాయణన్, డైరెక్టర్ శైలేష్ కొలను, నవీన్ చంద్ర తదితరులు ప్రసంగించారు.

# ఆ సీన్ చేశాక..నడవలేకపోయా..

యువ హీరో రామ్ పోతినేని , శ్రీలీల జంటగా.. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం స్కంద.. మంచి అంచనాలతో థియేటర్లలోవిడుదలైంది.. ఇటీవల ఓటిటిలో ఆడియెన్స్ ముందుకు వచ్చిన స్కంద మంచి స్పందన అందుకుంటోంది.. ఈ మూవీలోని కీలక ఫైట్ సీన్ ఎడిటింగ్‌లో భాగంగా కొన్ని సెకండ్స్ సీన్‌లో హీరో బదులు దర్శకుడు బోయపాటి శ్రీను చూడవచ్చు.. ఈ సీన్స్‌ను నెటిజన్స్ తెగ ట్రోల్ చేస్తుండగా, తాజాగా దీనిపై హీరో రామ్ స్పందించారు. తన సోషల్ మీఇయా అకౌంట్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. ఆ ఫైటింగ్ సీన్ కోసం తాను పడ్డ



## ట్రోలింగ్‌పై రామ్ స్పందన

కష్టాన్ని వివరించారు ఆయన.. తన పాదాలకు రక్తం కారుతున్న ఫొటోను షేర్ చేశారు. ఏప్రిల్‌లో, వేసవి కాలంలో ఆ సీన్ షూట్ చేశామని, ఆ ఫైట్ సీక్వెన్స్ పూర్తయిన అనంతరం తాను సరిగ్గా నడవలేకపోయానని తెలిపారు. నిజానికి నేను ఒక సీన్ చేశాక, నడవలేకపోయానని, కానీ అనంతరం లేని ఓపిక తెచ్చుకుని నడవబోయానని, కానీ, పాదాల నుంచి రక్తం వచ్చిందని తెలిపారు.. దీంతో ఆ సీన్ ఎలా రావాలన్న దానిపై దర్శకుడు బోయపాటి చేసి చూపించారని పేర్కొన్నారు.. ప్రేక్షకులకు భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయని, వారి అభిప్రాయాలను ఎపుడూ గౌరవిస్తానని తెలిపారు. అయితే ఫ్యాన్స్,ఆడియెన్స్ కోసం తాను ఎపుడూ రక్తం, చెమట చిందించేలా కష్టపడతానని రామ్ పోస్ట్‌లోపేర్కొన్నారు. రామ్ చేసిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# ఆడియెన్స్‌కు థాంక్స్: 'నరకాసుర' టీం

రక్షిత్ అట్లూరి, అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం నరకాసుర.. సుముఖ క్రియేషన్స్ , ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్‌లోడాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి అన్నివర్గాల నుంచి స్పందన వస్తోంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సోమవారం



నుంచి థియేటర్లలో ఒక టిక్కెట్‌పై ఇద్దరు ప్రేక్షకులు చూసే అవకాశం కల్పిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. హీరో రక్షిత్ మాట్లాడుతూ, ఆడియెన్స్ నుంచి స్పందన బాగుందన్నారు.. ప్రశంసలు దక్కుతున్నాయని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, ఈచిత్రంతో మా బ్యానర్‌కు మంచి పేరు వచ్చిందన్నారు.. మంచి ప్రశంసలు లభించటం ఆనందంగా ఉందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సెబాస్టియన్, హీరోయిన్ అపర్ణ జనార్ధన్, సంగీర్తన విపిన్ తదితరులు మాట్లాడారు.



# అదిరిపోయేలా... మాస్ ఎంట్రీ !

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం.. త్రివి క్రమ్ దర్శకత్వంలో రూపొందుతోంది.. ఇప్పటికే రిలీజ్ అయిన మహష్ మాస్ లుక్, గ్లింప్స్ కు, ఆద్యంతం ఆకట్టుకున్నాయి.. మహేష్‌ని పక్కా మాస్‌గా లాంచ్ చేస్తునట్టు సమాచారం.. త్రివి క్రమ్ మార్క్ హీరో ఎలివేషన్ ఆకట్టుకుంటుందని అంటున్నారు.. దీంతో ఈ చిత్రంపై అంచనాలు భారీస్థాయిలో పెరిగాయి.. తాజాగా ఫస్ట్‌సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. ఇది ఆద్యంతం ఆకట్టుకుంది.. బ్యాగ్రౌండ్ థమన్ మాస్ బీట్లు ఫ్యాన్స్‌లోపూనకాలు తెప్పిస్తున్నాయి.. 'ఎదురొచ్చే గాలి.. ఎగరేస్తున్న చొక్కాపై గుండీ.. ఎగబడి ముందరకే వెళ్లిపోతాది నేనెక్కిన బండి..అంటూ సాగేపాటతో ప్రోమో స్టార్ట్ అవుతుంది.. గుంటూరు కారానికిమసాలా బిర్యానీ ఘాటు తోడైతే.. ఎలా ఉంటుందో.. మహేష్‌ని వీలైనంతగా మాస్ కోణంలో హైలెట్ చేశారు.. ఇది మహేష్ మాస్‌ఎంట్రీ సాంగ్‌గా ఉంది.. కొన్ని సెకన్ల బీట్లుతో మాస్‌ఆడియెన్స్‌లో పూనకాలు తెప్పించారు.. ఫుల్ సాంగ్ ఘాటు చూపించ బోతున్నారు.




హీరో కార్తీ తన 25వ చిత్రం జపాన్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. మురుగన్ దర్శకత్వం వహించారు. ఈ పాన్‌ఇండియా థ్రిల్లర్‌నుడ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించారు.. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది.. అన్న పూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది.. దీపావళి కానుకగా ఈనెల 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత ఎస్ఆర్ ప్రభు మీడియాతో మాట్లాడారు.

## చాలా కాలం గుర్తుండిపోతుంది:




**జపాన్ చిత్రాన్ని నిర్మించటానికి మీకు స్ఫూర్తినిచ్చిన అంశం ఏంటి?**

రచయిత, దర్శకుడు రాజుమురుగన్ ఆలోచనలు చాలా విలక్షణంగా ఉటాయి.. కార్తీగారు రాజు మురుగన్‌తో ఓ సినిమా చేయాలని అనుకున్నారు. రాజుమురుగన్ సమాజాన్ని చూసే విధానం, ఏదైనా విషయాన్ని చెప్పే విధానం చాలా యూనిక్‌గా ఉంటుంది.. నవ్విస్తూనే ఆలోచింపజేస్తారు.. రాజు చెప్పిన జపాన్ కథ కార్తీగారికి చాలా నచ్చిం ది.. క్యారెక్టర్ బేస్ సినిమా.. జపాన్ పాత్ర ప్రేక్షకుల మనసులో చాలా కాలం నిలిచిపోతుంది.

**ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన రావటం ఎలా అన్పించింది?**

మా సినీ ప్రయాణం చాలా వైవిధ్యంగా సాగుతోంది.. ఒకదానికొకటి భిన్నమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రేక్షకుల ఆదరణను పొందటం చాలా ఆనందాన్ని ఇస్తుంది.. మా సినిమా పట్ల మేం చాలా సంతృప్తిగా ఉన్నాం.. కార్తీగారు కూడ డిఫరెంట్ సినిమాలు చేయటానికి ఆసక్తి చూపిస్తారు.. ప్రతిసారి ఏదో కొత్తది చేయటానికి ప్రయత్నిస్తారు. జపాన్ చిత్రంపై ప్రేక్షకుల్లో మొదటి నుంచి ఒక క్యూరియాసిటీ ఉంది. గెటప్, వాయిస్, ఇవన్నీ ఆకర్షించాయి...

**జపాన్ పాత్రలో కార్తీగా ఎంతలా మెస్మరైజ్ చేస్తారు?**

ఇది క్యారెక్టర్ డ్రివెన్ మూవీ. ఇలాంటి చిత్రాలు చాలా కాలం నిలుస్తాయి.. కార్తీగారు అద్భుతంగా చేశారు.. జపాన్ పాత్ర చాలా ఫేమస్ అవుతుంది.. కార్తీగారి ఎవ్వర్రా మీరంతా. డైలాగన ఎంత వైరల్ అయ్యిందో జపాన్ కంటెంట్ కూడ చాలా వైరల్ అవుతుంది.

**అను ఇమ్మాన్యుయేల్ పాత్ర ఎలా ఉంటుంది?**

జపాన్ జీవితంలో అను క్యారెక్టర్ చాలా స్పెషల్.. జపాన్ లానే ఆమె పాత్ర కూడ ఉహాతీతంగా ఉంటుంది.. ఆ పాత్ర ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుంది.

**జివి ప్రకాష్ సంగీత గురించి చెప్పండి?**

జివి ప్రకాష్‌గారు ఈచిత్రానికి మ్యూజిక్ చేసిన విధానం చాలా ప్రత్యేకం... బేసిగ్గా ఒక సినిమాకు మ్యూజిక్, దర్శకుడు, హీరో లేదా సంగీత దర్శకుడి స్టైల్‌లో కన్పిస్తుంది.. ఇందులో మాత్రం జపాన్ పాత్రకు తగ్గట్టు మ్యూజిక్ చేయటం జరిగింది.. థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు ఇది చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది.. పాటలు కూడ చాలా డిఫరెంట్‌గా ఉంటాయి.

**అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి పనిచేయటం ?**

నాగార్జునగారు జపాన్ ట్రైలర్, టీజర్ చూసి ఇలాంటి డిఫరెంట్‌కథలు, పాత్రలు ప్రతి సినిమాకు ఎలా చేయగలుగుతున్నారని కార్తీగారిని అభినందించారు. అన్నపూర్ణ స్టూడియోస్ గత ఏడాది కార్తీగారి సర్దార్ సినిమాను విడుదల చేసింది.. సినిమా విషయంలో సుప్రియగారు, మా ఆలోచనలు ఒకేలా ఉంటాయి.. రీచ్ సాధించటానికి అన్నపూర్ణ మంచి ఫ్లాట్‌ఫామ్.

**మీ నుంచి రాబోతున్న కొత్త సినిమా గురించి చెప్పండి?**

కీర్తి సురేష్‌గారితో కన్నివెడి చేస్తున్నాం... అలాగే రష్మిక మందన్న గారితో రెయిన్‌బో చిత్రం కూడా జరుగుతోంది.. ఈ రెండూ దేనికవే ప్రత్యేకమైన చిత్రాలు.

# విక్రమ్ 'ధృవ నక్షత్రం' సాంగ్

వర్సటైల్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ ధృవనక్షత్రం...రితూవర్మ హీరోయిన్‌గా నటిస్తోంది ఈసినిమాకు గౌతమ్‌వాసుదేవ్ మీనన్ ఓంద్రగ ఎంటర్‌టైన్‌మెంట్, ఒరుపూరిలియోరు ఫిల్మ్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈసినిమా తొలిభాగం ధృవనక్షత్రం.. చాప్టర్ 1 యుద్ధకాండం.. ఈనెల 24న థియేటర్లలో విడుదల కావటానికి



సిద్ధమైంది.. ఈచిత్రం నుంచి కరిచే కళ్లే... లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు.. హ్యారిస్ జయరాజ్ సంగీతం అందించారు. రాకేందు మౌళి లిరిక్స్ అందించారు.. హీరోయిన్ లవ్ ఫీలింగ్స్ చెబుతూ సాగుతుంది పాట.. బ్యూటిఫుల్ మెలొడీగా ఈ పాటను కంపోజ్ చేశారు.

# 'సప్త సాగరాలు దాటి సైడ్ బి' కోసం సమంత

ఈఏడాది సెప్టెంబర్‌లో విడుదలైన 'సప్త సాగరాలు దాటి సైబ్ ఎ' విశేష ఆదరణ పొందింది. దీంతో సప్తసాగరాలు దాటి సైడ్ బి' కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజి విశ్వ ప్రసాద్ , వివేక్ కూచిభొట్ల తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఈసినిమా నవంబర్ 17న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రం ట్రైలర్‌ను విడుదల చేవారు.. అగ్ర కథానాయిక సమంత ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ట్రైలర్, దానిలోని ఆసక్తికరమైన , ప్రత్యేక లక్షణాల కారణంగా అందరి దృష్టిని ఆకర్షించింది.. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల మేకర్స్ ఎంతో సంతోషంగా ఉన్నారు. నవంబర్ 17 నుంచి థియేటర్లలో ప్రేక్షకులు ఈ అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని ఆస్వాదిస్తారని విశ్వసిస్తున్నారు.



తెలుగులో సైడ్ ఏ ఘన విజయం సాధించినట్టుగానే, సైబ్ బి కూడ తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టటం ఖాయమని యూనిట్ నమ్మకంగా ఉంది.. ప్రతిభావంతుడైన హేమంత్‌రావు దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో రక్షిత్ శెట్ట, రుక్మిణీ వసంత్, చైత్ర జె ఆచార్ ప్రధాన పాత్రల్లో నటించారు.

# ప్రేక్షకులకు కావాల్సినంత ప్రేమ: నాని


నాని సినిమాల్లో సాధారణంగా చార్ట్‌బస్టర్ అల్బమ్స్ ఉంటాయి. అదేవిధంగా శౌర్యున్ దర్శకత్వం వహించిన నాని పాన్‌ఇండియామూవీ హాయ్ నాన్న కూడ డిఫరెంట్ జోనర్‌లో అలరిస్తోంది. ఇప్పటికే మొదటి రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా బిట్స్ పిలాని క్యాంపస్‌లో జరిగిన ఈవెంట్‌లో ఈచిత్రం నుంచి మూడో సాంగ్ అమ్మాడి..ని విడుదల చేశారు.. మృణాల్ ఠాకూర్ తన పెర్ఫామెన్స్‌తో ప్రారంభం అవుతుంది. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాని మాట్లాడారు..



ఆ ఆడిటోరియం నాకు చాలా స్పెషల్ అన్నారు..వరుసగా ఎనిమిది సూపర్‌హిట్లు నాన్‌స్టాప్‌గా కొట్టానని అన్నారు. మళ్లీ ఇపుడు ఇక్కడకు వచ్చినట్టు తెలిపారు. ప్రమోషనల్ కాంపెయిన్‌లో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇందులో మీకు టన్నుల కొద్దీ ప్రేమ దొరుకుతుందని తెలిపారు.. హాయ్ నాన్నలో గొప్ప మ్యూజిక్ ఉందన్నారు. హాయ్ నాన్న సినిమా 7వ తేదీన విడుదల కానుందని తెలిపారు. తప్పకుండా అందరినీ గొప్పగా అలరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు శౌర్యునన, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ మాట్లాడారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీస్థాయిలో నిర్మించారు. ఈ పాన్‌ఇండియా మూవీలో బేబి కియారా ఖన్నా ముఖ్యమైన పాత్రలో నటించింది.. డిసెంబర్ 7న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# వరల్డ్‌వైడ్‌గా.. సాలిడ్ వసూళ్లు!

యంగ్ టాలెంటెడ్ నటుడు చైతన్యరావు, బ్రహ్మానంద తరుణ్‌భాస్కర్ కూడ ఒక ముఖ్య పాత్ర లో అందులో తన స్వీయ దర్శక త్వంలో తెరకెక్కిన చిత్రం కీడా కోలా. మంచి బజ్ నడుమ రిలీజ్ అయ్యింది. ఈ చిత్రం తొలిరోజునే 6 కోట్లకు పైగా గ్రాస్‌ను అందుకుంది.. ఇక రెండు రోజుల్లో ఈ చిత్రం సుమారు 10 కోట్లమేర రాబట్టిందని తెలుస్తోంది.. మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసిన వసూళ్ల ప్రకారం.. ఈచిత్రంరెండురోజుల్లో 9.72 కోట్ల గ్రాస్‌ను అందుకున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీంతో కీడా కోలా తరుణ్‌భాస్కర్ కెరీర్‌లోమరో సాలిడ్ హిట్‌గా నిలిచిందని అంటు న్నారు. ఈ చిత్రంలో జీవన్‌కుమార్‌న, డాక్టర్‌ఫేమ్ రఘు తదితరులు నటించారు. వివేక్ సాగర్ సంగీతం అందించారు. విజి సైన్మా నిర్మాణం వహించింది.. సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఈచిత్రం విడుదలైన సంగతి విదితమే.



# జగిత్యాల నియోజకవర్గంలో త్రిముఖ పోటీ

- కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య మాటల యుద్ధం
- ఇంటింటికీ తిరుగుతున్న ప్రధాన పార్టీ అభ్యర్థులు
- వ్యూహాలకు పదును పెడుతున్న అధినాయకులు
- మద్దతు తెలిపితే భూమితో పాటు సంఘ భవనాలు కట్టిస్తామని హామీలు
- ప్రచారంలో ప్రధాన పార్టీలు ఎత్తుకు పైఎత్తులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రచార హోరులో భాగంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రధాన పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం పెరుగుతుంది.జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా మూడు ప్రదాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులను ఆయా పార్టీల అధినాయకత్వం ఖరారు చేసింది.దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ వైద్యులు మాకునూరి సంజయ్ కుమార్, బిజెపి వైద్యురాలు బోగ శ్రావణిలకు ఆయా పార్టీలు టికెట్లు కేటాయించాయి.దీంతో ఆయా పార్టీల అధినాయకులు వ్యూహాలు రచిస్తూ ప్రచారానికి పదును పెడుతున్నారు.కాగా ఎన్నికల కమీషన్ 2023 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది.ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన అప్పటి నుండే జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ నియోజకవర్గంలో ప్రచారాలు మొదలు పెట్టినారు.కాని చేస్తున్నారు.సాయంత్రం వేళలో జగిత్యాల పట్టణంలోని వార్డులలో ప్రచారాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతిమణి రాదిక, పట్టణంలో ప్రచారం నిర్వహిస్తుండగా, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి, మరదలు మాజి మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి తోపాటు జీవన్ రెడ్డి ముగ్గురు కోడళ్లు పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలో తీవ్రంగా ప్రచారం చేస్తు కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 పథకాలను ప్రజలకు వివరిస్తు కాంగ్రెస్ కు ఓటు వేయాలని




అభ్యర్థిస్తున్నారు. అంతే కాకుండా కొందరు అభ్యర్థలు మహిళ సంఘాలకు భూమి ఇవ్వడంతో పాటు , భవనాన్ని కట్టిస్తామని హమిలు ఇస్తున్నారు. జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్, సారంగాపూర్. భీర్పూర్







బిజెపి అధిష్టానం టికెట్ కేటాయింపులో కొంత ఆలస్యం అయింది.కారణం బిజెపిలో ఆశావాహులు ఐదుగురు ఉండడంతో ముదుగంటి రవిందర్ రెడ్డి, వైద్యులు ఎడమల శైలేందర్ రెడ్డి, వైద్యురాలు బోగ శ్రావణి, లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన పన్నాల తిరుపతి రెడ్డి,రాయికల్ మండలానికి చెందిన పదాల తిరుపతిలు టికెట్కై తీవ్రంగా ప్రయత్నించారు. బిజెపి అధిష్టానం బిసి వర్గానికి అందులో మహిళకు ఇవ్వాలని నిర్ణయించడంతో వైద్యురాలు బోగ శ్రావణికి జగిత్యాల బిజెపి టికెట్ను కెటాయించారు.దీంతో బిజెపి టికెట్ కేటాయింపు ఆలస్యం కావడంతో ప్రచారం కొంత ఆలస్యంగా ప్రారంభం అయింది.జగిత్యాల నియోజకవర్గంలో 2,26635, మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 1,17,315, పురుషులు 1,09,300 మంది తో పాటు 20 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల మున్సిపాల్టిలో 48 వార్డులు ఉండగా, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్ మండలంలో పాటు, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ మండలాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి తాపర్తి జీవన్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్ కుమార్, బిజెపి అభ్యర్థి వైద్యురాలు బోగ శ్రావణిలు ఉదయం, మద్యాహ్నాం సాయంత్రం ప్రచారాలు వె ఐదలు పెట్టారు. ఉదయం వేళలో మండలంలోని గ్రామాలు తిరుగుతూ రైతులను , మహిళలను కలుస్తు ఆయా పార్టీల ప్రవేశ పెట్టిన మెనిపెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తు ప్రచారాలు మండలాల్లోని గ్రామాలల్లో తీవ్రంగా ప్రచారాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పట్టణ అర్బన్, రూరల్ మండలాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు. అంతే కాకుండా పట్టణంలో గ్రామాలలో పోటి పడి జాయినింగ్ చేసుకోగా, జయిన్ అయిన వారు సాయంత్రం లోపే మరో పార్టీలోకి వెల్లి జయిన్ అవుతున్నారు. నాయకుల ఒత్తిడితో యువకులు ఎ పార్టీలో జయిన్ కావలో అర్థం కాకా సతమత మవుతున్నారు. ప్రతి ఒక్కరు సైనికుని వలే పని చేస్తు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు వాటి అమలు,ప్రజలకు తెలుపాలన్నారు.ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులలో అలజడి మొదలై ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. పోటా పోటీలుగా వారి వారి మెనిపెస్టోల హామీలు వివరిస్తు ముందుకు సాగుతున్నారు.అంతే కాకుండా కొందరు ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేయడానికి సిద్ధగా ఉన్నట్లు సమాచారం.అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నిబందనలు కట్టు దిట్టం చేయడంతో అభ్యర్థులు ప్రచారాలలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కాగా రోజు రోజుకు ప్రచారాల వేడి ఎక్కువగానే పెరుగుతుండడంతో అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తు మహిళలను, కులసంఘాలను, యువతను, నిరుద్యోగులను ఇలా ప్రతి ఒక్కరినీ కలుసుకుంటు ఓట్లు అభ్యర్థిస్తు ఎత్తుకు పై ఎత్తులు వేస్తు ప్రచారాలు నిర్వహిస్తున్నారు.


# అందోలులో ఎవరి ధీమా వారిదే!

## పోటీ త్రిముఖం

జోగిపేట-ప్రభాతవార్త:

**ఉమ్మడి రాష్ట్రం మొదలుకొని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా అందోలు నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ గెలుపొందిన పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి రావటం అనాదిగా కొనసాగుతుంది.**

అయితే మరో ప్రాముఖ్యత కూడా ఉన్నప్పటికీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక దానికి బ్రేక్పడిందనే చెప్పొచ్చు. ఇక్కడినుంచి గెలుపొందిన శాసనసభ్యుడికి రాష్ట్రం మంత్రివర్గంలో చోటుకూడా దక్కుతుంది. అయితే తెలంగాణ ఏర్పడ్డాక ఈ సెంటిమెంటుకు బ్రేకుపడింది. ఇకపోతే అందోలు నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ప్రత్యేకతను సంతరించుకుంది. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయినప్పటికీ అందోలుకు అధిక ప్రాధాన్యం ఉంది. కాగా, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొందనే చెప్పొవచ్చు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ముందుగానే ఖరారుకాగా బిజెపి నుంచి బాబూమోహన్ను మూడో జాబితాలో ప్రకటించారు. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. అందోలు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న దామోదర్ రాజనర్సింహ తాను గతంలో నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి, బిఆర్ఎస్ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులే తనను గెలిపిస్తాయనే భరోసాలో ఉన్నారు. అంతేకాకుండా స్థానికత్వం ముసుగులో గత ఎన్నికల్లో గెలుపొంది, అందోలులో ఇటీవల కాలంలో అవినీతి, భూకబ్జాలు జరిగాయని ఆయన ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలు తనకు, తన పార్టీకి అనుకూలంగా ఉన్నాయన్న ధీమాతో ఉన్నారు. కాగా, బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలే తన విజయానికి దోహదం చేస్తాయని, అంతేకాకుండా మిగతా ఇద్దరికీ భిన్నంగా తాను నియోజకవర్గంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, అదే తనకు అండగా నిలుస్తుందనే అభిప్రాయంలో ధీమాలో ఉన్నారు. ఇక్కడి ప్రజలు వలస పాలకుల పెత్తనాన్ని సహించడానికి సిద్ధంగా లేరనే అభిప్రాయంతో వారున్నారు. ఇదిలా ఉండగా బిజెపి అభ్యర్థి బాబూమోహన్ మాత్రం గతంలో తాను నిస్పక్షపాతంగా చేసిన అభివృద్ధి పనులే తన గెలుపుకు




వెల్లడి చేయడంతో అభ్యర్థులు ఎవరికి వారు తమదే గెలుపు అన్న ధీమాతో ఉన్నారు. ఇప్పటికే బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఆందోల్ నియోజకవర్గం 1952లో ఏర్పడగా 1967లో ఎస్సీ రిజర్వుడ్గా గుర్తించారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ పట్టు సాధిస్తూ వచ్చింది. 1989లో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీకి చెందిన మల్యాల రాజయ్య విజయం సాధించారు.

1989లో దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1998లో జరిగిన ఉప ఎన్నికల్లో సినీనటుడు బాబూమోహన్ విజయం సాధించారు.


చంటి క్రాంతికిరణ్


దామోర్ రాజనర్సింహ


బాబూమోహన్

బాట వేస్తాయనే ధీమాలో ఉన్నారు. తప పట్ల ఓటర్లు సానుభూతితో ఉన్నారని ఆయన పేర్కొంటున్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు అనుకూలంగా ఉన్నారని, ప్రస్తుతం బిజెపీ గాలి వీస్తోందని అంటున్నారు. మొదటి జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆయన కొంత అలకపూనడమే కాకుండా తాను ఈసారి ఎన్నికల్లో పోటీ చేయనని బహిరంగంగా ప్రకటించారు. బిజెపి విడుదల చేసిన మూడవ జాబితాలో ఆయన పేరును ఖరారు చేశారు. ఈసారి పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉంటుందని సర్వేలు

అనంతరం 1999 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. ఇప్పటికి ఈ నియోజకవర్గంలో 15 సార్లు ఎన్నికలు జరిగితే అందులో 8 సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఒకసారి స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించడం విశేషం. ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన దామోదర రాజనర్సింహ కూడా మంత్రిగా సేవలందించారు. మీడియాలో ఉన్న క్రాంతి కిరణ్ 2018లో టిఆర్ఎస్ తరపున విజయం సాధించి ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు ఈ నియోజకవర్గం పోటాపోటీగా ఉండటంతో ఉత్కంఠత నెలకొంది.




# అందరి చూపు కొడంగల్ వైపే

## ఎంపి, కాంగ్రెస్ చీఫ్ రేవంత్, సిట్టింగ్ పట్నం నరేందర్రెడ్డిల మధ్య పోటాపోటీ

కొడంగల్ - ప్రభాతవార్త, రాష్ట్ర రాజకీయాల్లో కొడంగల్ నియోజకర్గం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది.టీపీసీసీ అద్యక్షులు ఎనుముల రేవంత్రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేస్తుండడంతో రాష్ట్ర రాజకీయాల్లో కొడంగల్ నియోజకవర్గం చర్చనీయంగా మారింది. ఇక్కడి రాజకీయాలు ఎప్పటికప్పుడు హాట్హాట్గా మారుతుండడంతో నేతలే కాకుండా ప్రజలు కూడా ఈ నియోజకవర్గ రాజకీయాలను ఎంతో ఆసక్తిగా పరిశీలిస్తున్నారు.ఈ సారి ఎన్నికల్లో ప్రధానంగా ప్రధాన పోటీ బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య నెలకొంది. 2009, 2014 లో రేవెంత్రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి విజయం సాధించారు. అయితే 2018లో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో ఆయన పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడ బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన పట్నం నరేందర్రెడ్డి విజయం సాధించారు.

కేవలం అయిదు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్రెడ్డి మల్కాజ్గిరి నుంచి పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. మల్కాజ్గిరిలో ఆయన విజయం సాధించినా కొడంగల్లోనే ఉంటూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్రెడ్డి ఇక్కడ విజయం సాధించడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కాగా సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పట్నం నరేందర్రెడ్డి మరోసారి ఇక్కడ రేవంత్కు ప్రత్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుంచి రంగంలో ఉన్నారు. ఇద్దరికీ స్థానికంగా పట్టు ఉండటంతో వీరిద్దరి మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. కాగా రేవంత్రెడ్డిని ఓడిండానికి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం కూడా సర్వప్రయత్నాలు చేస్తోంది. 952లో ఏర్పడిన కొడంగల్ నియోజకవర్గంలో గతంలో కొడంగల్,బొంరాస్పేట్,కోస్గీ,దౌల్తాబాద్,మద్దూర్,దామర్గిద్ద మండలాలు ఉండగా నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా దామర్గిద్ద మండలం నారాయణపేట్ నియోజకవర్గంలో చేరిపోవడంతో ప్రస్తుతం ఉమ్మడి నియోజకవర్గంలో కొడంగల్,బొంరాస్పేటం,దౌల్తాబాద్,మద్దూర్ మండలాలు కొనసాగుతున్నాయి.కాగా గతంలో కొడంగల్ నియోజకవర్గంలో ఆర్.గురునాథ్రెడ్డి(గడి) నందారం వెంకటయ్య(గుడి) మద్యనే పోటీ ఉండేది.1994లో టీడీపీ తరపున గెలిచిన నందారం వెంకటయ్య







మృతిచెందడంతో 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్ది గురునాథ్రెడ్డిపై నందారం వెంకటయ్య తనయుడు నందారం సూర్యనారాయణ(టీడీపీ) విజయం సాధించారు.కాగా ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే గురునాథ్రెడ్డి 1978,1983,1989,1999,2004లో 5 పర్యాయాలు కొడంగల్ ఎమ్మెల్యేగా విజయం సాధించగా వయస్సు రీత్యా ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు.టీపీసీసీ అద్యక్షులు ఎనుముల రేవంత్రెడ్డి టీడీపీ తరపున పోటీ చేసి 2009,2014లో రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

గత 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన పట్నం నరేందర్రెడ్డి ప్రస్తుత టీపీసీసీ అద్యక్షులు రేవంత్రెడ్డిపై విజయం సాధించగా ఈ సారి ఎన్నికల్లోను పీసీసీ అద్యక్షులు రేవంత్రెడ్డి,బీఆర్ఎస్ తరపున పట్నం నరేందర్రెడ్డిలు పోటీ పడుతున్నారు.

**కొడంగల్ నియోజకవర్గంలో విజేతలు వీరేః**

| సంవత్సర | విజేత | పార్టీ |
|---|---|---|
| 1952 | అనంత్రెడ్డి | కాంగ్రేస్ |
| 1957 | అచ్యుతారెడ్డి | కాంగ్రేస |
| 1962 | రుక్మారెడ్డి | కాంగ్రేస్ |
| 1967 | అచ్యుతారెడ్డి | కాంగ్రేస్ |
| 1972 | నందారం వెంకటయ్య | స్వతంత్ర |
| 1978 | ఆర్.గురునాథ్రెడ్డి | స్వతంత్ర |
| 1985 | నందారం వెంకటయ్య | టీడీపీ |
| 1989 | ఆర్.గురునాథ్రెడ్డి | కాంగ్రేస్ |
| 1994 | నందారం వెంకటయ్య | టీడీపీ |
| 1996 | నందారం సూర్యనారాయణ | టీడీపీ (ఉపఎన్నిక) |
| 1999 | ఆర్.గురునాథ్రెడ్డి | కాంగ్రేస్ |
| 2004 | ఆర్.గురునాథ్రెడ్డి | కాంగ్రేస్ |
| 2009 | రేవంత్రెడ్డి | టీడీపీ |
| 2014 | రేవంత్రెడ్డి | టీడీపీ |
| 2018 | పట్నం నరేందర్రెడ్డి | బీఆర్ఎస్ |

# కాంగ్రేస్ కంచుకోటపై గెలుపెవరిదో?


కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆగం చంద్రశేఖర్


బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్రావు


బిజెపి అభ్యర్థి రామ్చందర్ రాజనర్సింహ

**జహీరాబాద్- ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎస్సీ అసెంబ్లి నియోజకవర్గంలో ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికలకు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో అందరి దృష్టి గెలుపు గుర్రాల కొరకు ఎదురు చూస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్రావు, కాంగ్రెస్ నుంచి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ ఆగం చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ నుంచి రామచందర్ రాజనర్సింహాలు ఎన్నికల బరిలో ఉన్నారు. బిఎస్పి నుంచి గతంలో బిజెపి నుంచి పోటీ చేసిన జంగం గోపి బరిలో ఉంటున్నారు. కాంగ్రెస్కు కంచుకోటగా ఉన్న జహీరాబాద్ 1952 నుంచి 1989వరకు స్వర్గీయ బాగారెడ్డి 7 మార్లు శాసన సభ్యులుగా సేవలు అందించి చరిత్ర సృష్టించారు. 1989లో పీచేరాగడి నరసింహారెడ్డి కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేశారు. 1999, 2004లో రెండు మార్లు మాజీ మంత్రి గీతీఆరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా రెండు మార్లు మాత్రమే తెలుగుదేశం, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజలకు సేవలు అందించారు. 1994లో తెలుగుదేశం తరఫున చెంగల్ బాగన్న, 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్రావులు కాంగ్రేసేతర పార్టీలు పాలించాయి. ఈ మారు జరిగే ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలిచే అవకాశాలు అధికాంగా కానవస్తున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్రావు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ఎన్నికల ప్రచారంలో చెబుకుంటుండగా కాంగ్రెసన అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ తాను 5 మార్లు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు మంత్రిగా చేసిన అనుభవం ఉందని, బిఆర్ఎస్ అవినీతి పాలనను చెబుతూ ప్రచారం చేస్తున్నారు. 6 గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ను గట్టేక్కిస్తాయని నమ్మకంగా ఉన్నారు. అభ్యర్థి రామ్చందర్ రాజనర్సింహాకు గురువారం టికెట్ ఖరారు కావడంతో అభ్యర్థి నియోజకవర్గానికి కొత్త అయినా ప్రధాన మంత్రి నరేంద్ర మోది, అమిత్ షాల అండదండలతో విజయం సాధిస్తానని ధీమాగా ఉన్నారు.ఇక బిఎస్పి అభ్యర్థి జంగం గోపి నెల రోజుల నుంచి తన ప్రచారాన్ని అద్భుతంగా నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో జహీరాబాద్, కోహిర్, నాల్కల్, సంగం మండలాలు ఉన్నాయి.

**ఇప్పటి వరకు ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన అభ్యర్థులు**

| | |
|---|---|
| 1952 | గుండీరావు (కాంగ్రెస్) |
| 1957 | ఎం.బాగారెడ్డి (కాంగ్రెస్) |
| 1962 | ఎం.బాగారెడ్డి (కాంగ్రెస్) |
| 1967 | ఎం.బాగారెడ్డి (కాంగ్రెస్) |
| 1972 | ఎం.బాగారెడ్డి (కాంగ్రెస్) |
| 1978 | ఎం.బాగారెడ్డి (కాంగ్రెస్) |
| 1989 | పటోళ్ల నర్సింహారెడ్డి (కాంగ్రెస్) |
| 1994 | సి.బాగన్న(తెలుగుదేశం) |
| 1999 | మహ్మద్ ఫరీదుద్దీన్ (కాంగ్రెస్) |
| 2004 | మహ్మద్ ఫరీదుద్దీన్ (కాంగ్రెస్) |
| 2009 | గీతారెడ్డి (కాంగ్రెస్) |
| 2014 | గీతారెడ్డి (కాంగ్రెస్) |
| 2018 | టి.మానిక్రావు (టిఆర్ఎస్) |

ఆట



# వన్డేలో భారత్ ఘనవిజయం

## 83 పరుగులకే చేతులెత్తేసిన సౌతాఫ్రికా

## 243 పరుగుల తేడాతో సఫారీలను మట్టి కరిపించిన భారత్

## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ కోహ్లీ



**హైదరాబాద్, నవంబరు 5, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ అభిమానులతో పాటు, యావత్ ప్రపంచ క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న వన్డే మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భరత్ ఘన విజయం సాధించింది. వరుసగా ఎనిమిదో విజయాన్ని నమోదు చేస్తూ భారత్ రికార్డులను బ్రేక్ చేసింది. ఈ టోర్నీలో 400 పరుగులను అవలీలగా కొడుతున్న సౌతాఫ్రికా 327 పరుగుల ఛేదనలో కనీసం మూడంకెల స్కోరు కూడా చేయకుండా 83 పరుగులకే చేతులెత్తేసింది. ఫలితంగా భారత్ 243 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి సఫారీలను మట్టి కరిపించింది. భారత్ స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా 5 వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా, షమీ, కుల్దీప్ యాదవ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. క్వింటాన్ డికాక్, బవుమా, వాండెర్ డసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, చివర్లో మార్కో జాన్సెన్ వంటి పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన సౌతాఫ్రికా భారత్‌కు ఏ దశలోనూ కూడా పోటీనివ్వలేకపోయింది. 327 పరుగుల ఛేదనలో రెండో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయిన దక్షిణాఫ్రికా తర్వాత కోలుకోలేదు. డికాక్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా, తర్వాత బాధ్యతను రవీంద్ర జడేజా తీసుకున్నాడు. వికెట్ స్లోగా స్పందించడాన్ని గమనించిన కెప్టెన్ రోహిత్ జడ్డూను 9వ ఓవర్లోనే బరిలోకి దించాడు. తాను వేసిన మూడో బంతికే జడ్డూ బవుమాను బౌల్డ్ చేసి సఫారీలకు గట్టి హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత షమీ మార్క్‌రమ్ (9)ను ఔట్ చేయగా, అత్యత ప్రమాదకర క్లాసెన్‌ను జడ్డూ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

ఈడెన్ గార్డెన్స్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు మెరుపు ఆరంభం దక్కింది. ఈ మ్యాచ్‌లో భారత్ బౌలర్లు సఫారీలను వణికించారు. దీంతో 67 దక్షిణాఫ్రికా 7వికెట్లను కోల్పోయింది. భారత్-సౌతాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 327పరుగుల ఛేదనలో సఫారీలు ఆదిలోనే కాడి ఎత్తేశారు. భారీ చేదనలో సౌతాఫ్రికా 20 ఓవర్లలోపే 7 వికెట్లు కోల్పోయింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా బర్త్‌డే బాయ్ విరాట్ కోహ్లి ఎంపికయ్యారు. పరుగులకే పరుగుల యంత్రం, రికార్డుల రారాజు విరాట్ కోహ్లి తన35వ పుట్టిన రోజునే సెంచరీల రికార్డును సమం చేశాడు. కోహ్లికి వన్డేలలో ఇది 49వ సెంచరీ కాగా మొత్తంగా 79వది. కోహ్లి సెంచరీ అయిన 121 బంతుల్లో 101 నాటౌట్, 10 ఫోర్లుకు తోడు శ్రేయస్ అయ్యర్ 87 బంతుల్లో 77, 7 ఫోర్లు, 2 సిక్సర్లు, రోహిత్ శర్మ 24 బంతుల్లో 40, 6 ఫోర్లు, 2 సిక్సర్ల మెరుపులతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. రోహిత్-శుభ్‌మన్ గిల్ (23)లు తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలనే 62 పరుగులు జత చేశారు. బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడిన రోహిత్‌ను రబాడా తాను వేసిన తొలి ఓవర్లోనే ఔట్ చేసి భారత్‌కు తొలి షాకిచ్చాడు. కోహ్లితో కలిసి కొద్దిసేపు ఆడిన గిల్‌ను కేశవ్ మహారాజ్ బౌల్డ్ చేశాడు. కాగా 10.3 ఓవర్లలో 93 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కోహ్లి-అయ్యర్‌లు ఆదుకున్నారు. ఈ ఇద్దరూ కుదురుకునేదాకా కాస్త నెమ్మదిగా ఆడినా క్రీజులో సెట్ అయ్యాక సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. కోహ్లి అర్థ సెంచరీ 67 బంతుల్లో పూర్తి కాగా, శ్రేయస్ 64 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అర్థ సెంచరీ తర్వాత జోరు పెంచిన అయ్యర్ భారీ షాట్లు కొట్టాడు. దీంతో భారత్ స్కోరు పరుగులెత్తింది. మూడో వికెట్‌కు 158 బంతులోలన 134 పరుగులు జోడించాడు. అయ్యర్ నిష్క్రమించాక వచ్చిన కెఎల్ రాహుల్ (7) మరోసారి విఫలమయ్యాడు. ఆరో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 14 బంతుల్లో ఐదు బౌండరీల సాయంతో 22 పరుగులు చేశాడు. కానీ షంసీ వేసిన 46వ ఓవర్లో ఆఖరి బంతికి రివర్స్ స్వీప్ ఆడబోయి వికెట్ కీపర్ డికాక్ అద్భుత క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. మరోపక్క చార్మినార్ ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజ్ దక్షిణాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలు పెట్టగా జడేజా, షమీలు సౌతాఫ్రికాకు వరుస షాకులిచ్చి సఫారీలను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. ఆ జట్టులో డికాక్, బవుమా, మార్క్‌రమ్, క్లాసెన్, డసెన్, మిల్లర్‌లు పెవిలియన్‌కు చేరారు. వరల్డ్ కప్‌లో ఇదివరకే నాలుగు సెంచరీలు బాది భీకరమైన ఫామ్‌లో ఉన్న సఫారీ ఓపెనర్ క్వింటన్ డికాక్ (5)ను తాను వేసిన తొలి ఓవర్లో మూడో బంతికే బౌల్డ్ చేసిన సిరాజ్ సౌతాఫ్రికాకు తొలి షాకిచ్చాడు. 19 బంతుల్లో 11 పరుగులు చేసిన సౌతాఫ్రికా సారథి టెంబా బవుమా (11)ను రవీంద్ర జడేజా బౌల్డ్ చేశాడు. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనే 14 వికెట్లు తీసి అత్యంత ప్రమాదకరంగా బౌలింగ్ వేస్తున్న షమీ సౌతాఫ్రికా కష్టాలను మరింత రెట్టింపు చేశాడు. అతడు వేసిన 10వ ఓవర్లో 5వ బంతికి మార్క్‌రమ్ (9) వికెట్ కీపర్ కెఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 11 బంతులాడి స్వల్ప పరుగులు మాత్రమే చేసిన హెన్రిచ్ క్లాసెన్‌ను రవీంద్ర జడేజా 13వ ఓవర్లో 5వ బంతికి వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో సఫారీలు నాలుగో వికెట్ కోల్పోయారు. ఇక షమీ వేసిన 14వ ఓవర్లో తొలి బంతికే వాండెర్ డసెన్ (13) కూడా ఎల్బీగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికా బోలెడన్ని ఆశలు పెట్టుకున్న డేవిడ్ మిల్లర్ (11) కూడా తన సహచరుల బాటే పట్టాడు. మిల్లర్‌ను 17వ ఓవర్లో జడ్డూ క్లీన్ బౌల్డ్ చేశాడు. సఫారీ పతనాన్ని మరింత వేగం చేస్తూ జడ్డూ 19వ ఓవర్లో నాలుగో బంతికి కేశవ్ మహారాజ్‌ను బౌల్డ్ చేశాడు. 19 ఓవర్లు ముగిసేటప్పటికీ సఫారీలు ఏడు వికెట్టు కోల్పోయి 67 పరుగులు చేశారు.

### చరిత్ర సృష్టించిన కోహ్లీ

**హైదరాబాద్, నవం బరు 5, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వన్డే ల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లి చరిత్ర సృష్టించాడు. వన్డే ప్రపంచకప్-2023లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి తన 49వ సెంచరీని అందుకున్నాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును కింగ్ కోహ్లి సమం చేశాడు. కోహ్లి తన బర్త్‌డే రోజు ఈ అరుదైన ఘనత సాధించడం విశేషం. 119 బంతుల్లో 10 ఫోర్లతో కోహ్లి తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. కాగా ఇది విరాట్‌కు 78 అంతర్జాతీయ సెంచరీ కావడం గమనార్హం. ఇక ఈ మ్యాచ్‌లో ఓవరాల్‌గా 121 బంతులు ఎదుర్కొన్న కోహ్లి 10 ఫోర్లతో 101 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# కృత్రిమ మేధ నైపుణ్యాల పెంపు అత్యావశ్యకం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కృత్రిమ మేధ, ఆటోమేషన్‌పై దేశంలో 1.62 కోట్ల మందికి నైపుణ్యాల పెంపు, పునఃశిక్షణ అవసరం ఉందని ఓ అధ్యయనంలో తేలింది. ఈ రెండు విభాగాల్లో 47 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు రానున్నట్లు ఒక నివేదిక తెలిపింది. ఉపాధి ముఖచిత్రాన్ని ఏఐ మార్చేయనుందని, డిజిటల్



నైపుణ్యాల పెంపుతో పాటు టెక్నాలజీలో లక్షలాది ఉపాధి అవకాశాలను తీసుకురానుందని ఈ అధ్యయన నివేదిక వెల్లడించింది. అప్లికేషన్ డెవలపర్లు అదనంగా 75వేల మంది అవసరమని పేర్కొంది. డేటా అనలిస్టులు 70వేల మంది, ప్లాట్‌ఫామ్ ఓనర్లు 65వేల మంది, ప్రొడక్ట్ ఓనర్లు 65వేల మంది. ఇంప్లిమెంటేషన్ ఇంజినీర్లు 55వేల మంది 2027 నాటికి అవసరం ఉంటుందని వెల్లడించింది. టెక్నాలజీ కారణంగా తయారీలో ఎక్కువ మార్పులు చోటు చేసుకుంటాయని, 23శాతం మంది ఉద్యోగులకు నైపుణ్యాలు పెంచుకోవాల్సి వస్తుందని పేర్కొంది. ఆ తర్వాత వ్యవసాయం, ఫారెస్ట్రీ, ఫిషింగ్‌లో 22శాతం, హోల్‌సేల్, రిటైల్ వాణిజ్యంలో 11.6 శాతం, రవాణా, స్టోరేజ్‌లో 8శాతం, నిర్మాణ రంగంలో 7.8శాతం మంది కార్మికులు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని వివరించింది. కీలకమైన వ్యాపార అవసరాలు, భవిష్యత్ అవసరాలకు ఉద్యోగులను సిద్ధం చేసేందుకు వీలుగా నాస్కామ్‌కు చెందిన ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్‌తో ఆగస్టులో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. 'దేశవ్యాప్తంగా ప్రతి పరిశ్రమతో పనిచేస్తున్నాం. ఏఐని అర్థవంతమైన వ్యాపార మార్పుల కోసం ఎలా ఉపయోగించుకోవచ్చన్నది తెలియచేస్తున్నాం. ఈ మార్పుల వల్ల ఉత్పాదకత పెంపుతో పాటు నాణ్యమైన, సురక్షితమైన ఉపాధి అవకాశాలను అందించేలా చూస్తున్నాం' అని అన్నారు. పండుగలకు ముందు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఆగస్టు, సెప్టెంబర్‌లో కొత్త 1.2 లక్షల ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనలు వెలు వడ్డాయి. ఈ వివరాలను కూడా నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, రిటైల్, ఆతిథ్య రంగాలు ఎక్కువ మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించింది. పండుగల సీజన్ నేపథ్యంలో బజాజ్, యాక్సిస్ బ్యాంకు, పేటిఎం, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ కంపెనీలు ఎక్కువ నియామకాలకు ముందుకు వచ్చినట్లు తెలిపింది. మంచి ప్రతిభ కలిగిన వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహకరాలను ఆఫర్ చేయడంతోపాటు, సేల్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో ఉద్యోగుల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్ వరకు తన ప్లాట్ ఫామ్‌లో యాజమాన్యాల సంప్రదింపులు పెరిగాయని, 78 వేల కొత్తసంస్థలు చేరినట్లు వెల్లడించింది. 2022 ఇదే కాలంలో 42వేల కొత్త సంస్థల చేరికతో పోలిస్తే గణనీయమైన వృద్ధి కనిపించింది. క్రితం యేడాది ఇదే కాలంలో 1,70,000 ఉద్యోగాలకు ప్రకటనలు విడుదల అయితే, అవి ఈ యేడాది 2,13,000కు పెరిగినట్లు తెలిపింది.

# ఉద్యోగుల భద్రత దేశాల్లో భారత్‌కు రెండో ర్యాంకు

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఉద్యోగులను బాగా చూసుకోవడంలో జపాన్ చివరి స్థానంలో నిలిచింది. ఇండియా రెండో స్థానం దక్కించుకుంది. భౌతిక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే చేశారు. మెకిన్సే హెల్త్ ఇనిస్టిట్యూట్ ఈ సర్వే నిర్వహించింది. ఒక అధ్యయనం ప్రకారం 30 దేశాల్లో 30వేల కంటే ఎక్కువ మందిని సర్వే చేసింది. సర్వేలో జపాన్ 25 శాతంతో చివరి స్థానంలో ఉంది. టర్కీ అత్యధికంగా 78శాతంతో టాప్ నిలిచింది. భారత్ 76 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. చైనా 75 శాతంతో మూడో స్థానం దక్కించుకుంది. జపనీస్ వ్యాపారాలు జీవితకాల ఉపాధి, ఉద్యోగ భద్రతను అందించడంలో ఖ్యాతిని పొందినప్పటికీ, ఉద్యోగులను సంతోషంగా ఉంచడంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సర్వేలలో జపాన్ నిలకడగా తక్కువ రేటింగ్‌లను కలిగిఉంది. ఎంఎస్అండ్ఎడిఇన్సూరెన్స్ గ్రూప్ హోల్డింగ్స్ ఇంక్ యొక్క బోర్డ్ మెంబర్‌గా కూడా ఉన్న కోప్ మాట్లాడుతూ 'మీరే తక్కువ రేట్ చేయడానికి ఈ డాక్యుమెంట్ ధోరణిఉంది' అని అన్నారు. జపాన్‌లో పని ప్రదేశంలో సంతృప్తి లేకపోవడం గణనీయమైన ఒత్తిడి తో కూడిన సమస్యలు ఉన్నాయి అని చెప్పారు. అదే సమయంలో పెరుగుతున్న జపాన్ కార్మికులు స్వల్పకాలిక ఒప్పందాలపై ఉన్నారు. ఇది అనిశ్చితికి ఆజ్యం పోస్తోంది. మెకిన్సే సర్వే ప్రకారం, సానుకూల పని అనుభవాలను కలిగి ఉన్న ఉద్యోగులు మెరుగైన సంపూర్ణ ఆరోగ్యాన్ని నివేదించారు. పనిలో మరింత వినూత్నంగా ఉంటారు. అధిక ఉద్యోగ పనితీరును ప్రదర్శిస్తారు. 'చాలా మంది పెద్దలకు, మేల్కొనే రోజువారీ జీవితంలో ఎక్కువ భాగం పనిలో గడుపుతారు అని నివేదిక పేర్కొంది. 'ఇది యజమానులకు వారి ఉద్యోగుల శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అవకాశాన్ని అందిస్తుంది' భారత్ రెండో స్థానంలో ఉండడం ఇక్కడ మనం చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ ఇప్పుడిప్పుడే ప్రపంచ దేశాలలో అగ్ర దేశాలకు పోటీగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఇండియా ఆర్థికంగా భారీగా ఎదిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు.



# ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగ వలసలు ఎక్కువే!

**ముంబై, నవంబరు 5:** దేశంలోని కొన్ని ప్రైవేట్ రంగ బ్యాంకుల వద్ద అట్రిషన్ ఎక్కువగా కనిపిస్తోందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. సెంట్రల్ బ్యాంకు ఈ సమస్యను 'నిశితంగా' గమనిస్తోందని తెలిపారు. బిజినెస్ స్టాండర్డ్ ఇక్కడ నిర్వహించిన వార్షిక బిఎఫ్ఎస్ఐ ఇన్‌సైట్ సదస్సులో శక్తికాంతదాస్ మాట్లాడుతూ, నియంత్రణ పర్యవేక్షణ విధానాల్లో భాగంగా ఆర్‌బిఐ ఈ సమస్యను పరిశీలిస్తోందని చెప్పారు. కొన్ని దిగ్గజ బ్యాంకుల్లో 30 శాతం కంటే ఎక్కువ అట్రిషన్ రేటు ఉందన్న వార్తల నేపథ్యంలో శక్తికాంతదాస్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ తరహా సమస్యల పరిష్కారానికి ప్రతి బ్యాంకు కోర్ టీమ్‌ను రూపొందించాలని అన్నారు. 'ఉద్యోగ మార్పిడిపై యువత దృక్పథం మారింది. ఈ అంశంపై భిన్నంగా ఆలోచిస్తున్నారు' అని ఈ సందర్భంగా అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితిలోనూ భారత్ ఎకానమీ పటిష్ట బాటన పయనిస్తున్నట్లు వెల్లడించారు.



## వాణిజ్యం

# బంగారం కొంటే వడ్డీ లాభం

**ముంబై, నవంబరు 5:** భారతదేశంలో బంగారం అంటే ప్రజలకు అమితమైన ఇష్టం. అందుకే చిన్న మొత్తాల్ల అయినా జీవితకాలం వారు గోల్డ్ కొంటూనే ఉంటారు. ఎక్కువ బంగారం కలిగి ఉండటాన్ని గౌరవప్రథంగా కూడా భావిస్తుంటారు. ఈ క్రమంలో వచ్చే వారం ధన్‌తేరస్ పండుగ వస్తోంది. పసిడి ప్రియులు ఈ సమయంలో కనీసం ఒక్క గ్రామైనా బంగారం కొనాలని భావిస్తుంటారు. అందుకే ఎక్కువ మంది ప్రజలు ఈ రోజున భౌతిక బంగారాన్ని కొనుగోలు చేస్తారు. గత కొన్నాళ్లుగా డిజిటల్ బంగారం డిమాండ్ కూడా పెరుగుతోంది. మీరు బంగారంపైడిజిటల్‌పై పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వం నుంచి వడ్డీని కూడా పొందవచ్చు. దీని కోసం బంగారాన్ని ఎక్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్ లేదా సావరిన్ గోల్డ్ బాండ్ మొదలైన వాటి రూపంలో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం మనం సావరిన్ గోల్డ్‌బాండ్ గురించి తెలుసుకుందాం. వీటిలో పెట్టుబడి భద్రతతో పాటు వడ్డీ ఆదాయం కూడా పొందుతారు. దీనిని కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సామాన్యులకు అవకాశం కల్పిస్తోంది. స్కీమ్ కింద మీరు ఒకగ్రాము నుంచి 4 కిలోల వరకు బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. దీని కోసం రేటును రిజర్వ్ బ్యాంకు నిర్ణయిస్తుంది. అలాగే మార్కెట్ రేటు కంటే కొంతడిస్కౌంట్ కూడా అందించబడుతుంది. ఈ బంగారాన్ని బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి గుర్తింపు పొందిన స్టాక్‌ఎక్ఛేంజీల నుంచి కొనుగోలు చేయవచ్చు. ఈబాండ్లు ఎనిమిదేళ్లకాలానికి జారీచేయబడతాయి. అయితే పెట్టుబడిదారులు 5వ, 6వ,



7వ సంవత్సరాల్లో నిష్క్రమణ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. పెట్టుబడిపై ప్రభుత్వం 2.50శాతం వార్షిక వడ్డీని నిర్ణయించింది. వడ్డీ అర్థవార్షిక వ్యవధిలో చెల్లించబడుతుంది.

# రూపే క్రెడిట్ కార్డుతో ప్రయోజనాలెన్నో..

**న్యూఢిల్లీ, నవంబరు 5:** ఒకప్పుడు క్రెడిట్ కార్డు నెట్‌వర్కుల్లో మాస్టర్, వీసాలదే హవా. దేశీయంగా అభివృద్ధి చేసిన రూపే చాలాకాలం క్రితమే వచ్చినప్పటికీ, ఆదరణ అంతంత మాత్రమే. కొన్ని నెలలుగా మాత్రం రూపే క్రెడిట్ కార్డులకు అమాంతం డిమాండ్‌పెరిగింది. యుపిఐ చెల్లింపులకు రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకునేందుకు ఆర్‌బిఐ అనుమతివ్వడమే ఇందుకు కారణం. ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులూ ఈ కార్డులను జారీచేస్తున్నాయి. సాధారణంగా బ్యాంకు అకౌంట్ల నుంచి మాత్రమే యుపిఐ పేమెంట్స్ చేయడానికి వీలుంటుంది. క్రెడిట్‌కార్డులను అనుసంధానం చేయడానికి వీల్లేదు. అదే మీ దగ్గర రూపే క్రెడిట్ కార్డులు ఉంటే యుపిఐ పేమెంట్స్ కోసం వినియోగించుకోవచ్చు. గూగుల్ పే, ఫోన్ పే, పేటిఎం వంటి యుపిఐ యాప్‌లోనైనా మీ క్రెడిట్ కార్డును అనుసంధానం చేసుకోవచ్చు. ఆపై ఎక్కడైనా స్కాన్ చేసి నేరుగా చెల్లింపులు చేయొచ్చు. వ్యక్తులకు పంపించడానికి, వ్యాలెట్ లోడింగ్‌కు మాత్రం అవకాశం లేదు. ఇంతకీ క్రెడిట్‌కార్డును యుపిఐకి లింక్ చేయడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలున్నాయో చూద్దాం. యుపిఐతో రూపే క్రెడిట్ కార్డులను లింక్‌చేయడం వల్ల పేమెంట్స్ సులభతరం అవుతాయి. ఒక చోట క్రెడిట్ కార్డు మరోచోట యుపిఐ యాప్ వినియోగించాల్సిన అవసరం ఉండదు. మీ చేతిలో ఫోన్ ఉంటే చాలు చెల్లింపులు చేయొచ్చు. ప్రతిసారీ కార్డును వెంట పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదు. సాధారణంగా క్రెడిట్ కార్డు చెల్లింపులపై రివార్డు పాయింట్లు వస్తాయి. ఖాతా ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై ఎలాంటి రివార్డులు ఉండవు. అదే రూపే క్రెడిట్ కార్డు ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులపై రివార్డు పాయింట్లనూ పొందవచ్చు. పాయింట్ ఆఫ్ సేల్ కార్డు స్వైప్ మెషిన్లు లేని చిన్న దుకాణాల్లోనూ యుపిఐ ద్వారా రూపే క్రెడిట్ కార్డులను వినియోగించుకోవచ్చు. కొన్ని చోట్ల క్రెడిట్ కార్డులపై ఎండిఆర్ ఛార్జీలు విధిస్తుంటారు. ఇది 2శాతం వరకు ఉంటుంది. రూపే క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపుల్లో ఇలాంటి సమస్య ఉత్పన్నం కాదు. మీ ఖర్చులను



ట్రాక్ చేయడానికీ రూపే క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుంది. మీ నెలవారీ ఖర్చుల కోసం ఒక పరిమితి పెట్టుబడి అంతవరకే చెల్లింపులకు వినియోగించుకోవచ్చు. అదే అటుబ్యాంకు ఖాతాలు, ఇటు క్రెడిట్ కార్డును వినియోగించడం వల్ల ట్రాక్ చేయడం సాధ్యపడదు. అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకు ఖాతాలో సొమ్ములు లేకప్పుడు రూపే క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయి. బిల్లు చెల్లింపులకు కాస్త గడువు ఉంటుంది కాబట్టి ఆ మేర వినియోగదారుడికి వెసులుబాటు లభిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.